సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 8.00

సంపుటి: 15
సంచిక: 281

ఆదివారం 25-6-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సాక్షి ఫ్యామిలీ II

బెంగళూరు

ఆదివారం ॥ 25-6-2023

జాన్వీ కపూర్ సమర్పించు... గోచుజాంగ్



జాన్వీ కపూర్ ఫేవరెట్ ఫుడ్... గోచుజాంగ్. ఈ కొరియన్ ఫుడ్ గురించి ఒక యూట్యూబ్ వీడియోలో చవులూరించేలా మాట్లాడింది. లాక్‌డౌన్ టైమ్‌లో బోలెడు కుకింగ్ వీడియోలు, ట్రావెల్ వీడియోలు చూసింది జాన్వీ. క్విక్ నూడుల్స్ 'గోచుజాంగ్' తనను బాగా ఆకట్టుకుంది. అట్టే శ్రమ పడకుండా క్విక్‌గా ఈ నూడుల్స్‌ను తయారు చేయవచ్చు. రకరకాల ప్రోటీన్లు జత చేసి గోచుజాంగ్‌కు తనదైన హెల్తీ ట్విస్ట్ ఇచ్చింది జాన్వీ. ఈ వంటకం పుట్టుపూర్వోత్తరాలతో పాటు, ఎలా చేయాలి? ఏం వాడాలి... మొదలైన వివరాలు తెలుసుకోవడానికి జాన్వీ అభిమానులతో పాటు భోజన అభిమానులు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు.

వైరల్

రాజాధి రాజ... రాజ గంభీర... విరాట్ మహారాజా



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) టూల్స్ పాపులర్ అయిన తరువాత ఆర్టిస్ట్‌లకు కంటినిండా పనిదొరికింది.

తమ క్రియేటివిటీకి ఏఐ ఆర్ట్‌ను జత చేస్తూ ఎన్నో ఆశ్చర్యాలను ఆవిష్కరిస్తున్నారు.

తాజాగా డిజిటల్ క్రియేటర్ షాహిద్ సృష్టించిన విరాట్ కోహ్లీ 'దశావతారం' ఏఐ ఇమేజ్‌లు వైరల్ అవుతున్నాయి.

కామెంట్ సెక్షన్‌లో బోలెడు 'హార్ట్' ఇమోజీలు కనిపిస్తున్నాయి.

ఆస్ట్రోనాట్, ఫుట్‌బాల్ ప్లేయర్, డాక్టర్, మ్యూజిషియన్, సోల్జర్, ఫైటర్ పైలట్, పోలీస్, మహారాజా... ఇలా రకరకాల గెటప్‌లలో విరాట్ కనిపిస్తాడు.

'ఇంతకీ విరాట్ ఏ గెటప్‌లో బాగున్నాడు?' అనే విషయానికి వస్తే....

నెటిజనులలో అత్యధికులు 'మహారాజా' గెటప్‌కు ఓటు వేశారు.

అందులో అలా... ఇప్పుడు ఇలా

సముద్రగర్భంలో టైటానిక్ శిథిలాలను చూడడానికి 'టైటాన్' అనే జలాంతర్గామిలో వెళ్లిన అయిదుగురు సాహసికుల ప్రయాణం విషాదాంతం అయిన నేపథ్యంలో యానిమేటెడ్ సిట్కాం 'ది సింప్సన్' లోని చిత్రాలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. దీనికి కారణం...

2006లో వచ్చిన 'ది సింప్సన్' సీజన్ 17లోని పదో ఎపిసోడ్‌లో హీరో హోమర్ సింప్సన్ తన తండ్రి మాసన్‌తో కలిసి జలాంతర్గామిలో సముద్రగర్భంలోకి వెళతాడు. ఒకచోట నిధులతో కూడిన శిథిలమైన నావ కనిపిస్తుంది. ఆ తరువాత వీరి జలాంతర్గామి పగడపు దిబ్బల మధ్యలో చిక్కుకు పోతుంది. మరోవైపు జలాంతర్గామిలో 'లో ఆక్సిజన్' సైన్ ఫ్లాష్ అవుతుంటుంది. ఈ





ప్రమాదం నుంచి అదృష్టవశాత్తు తండ్రీకొడుకులు బయటపడతారు.

'ది సింప్సన్స్'లోని తండ్రీకొడుకులు మాసన్, హోమర్ సింప్సన్‌లను, టైటాన్‌లో ప్రయాణించిన తండ్రీకొడుకులు షెహ్‌జాదా దావూద్, సులేమాన్ దావూద్‌లతో పోల్చి నెటిజనులు పోస్ట్‌లు పెడుతున్నారు.

'ది సింప్సన్' రచయిత మైక్ రీస్ టైటానిక్ శిథిలాలను చూడడానికి గత సంవత్సరం భార్యతో కలిసి సముద్ర గర్భంలోకి వెళ్లివచ్చాడు. వారు ప్రయాణించిన జలాంతర్గామిలో కొద్ది సమయం పాటు కమ్యూనికేషన్ సమస్యలు వచ్చినా ఆ తరువాత సర్దుకుంది.

పెళ్లికూతురు గారి రోలర్ స్కేట్స్ డ్యాన్స్

'పెళ్లి కూతురు డ్యాన్స్' అనేది మనకు కొత్తేమీ కాదు. అయితే అస్సాంకు చెందిన అమ్రిన్ ఖురానా ఒక అడుగు ముందుకు వేసి రోలర్ స్కేట్స్ ధరించి చేసిన డ్యాన్స్ వీడియో వైరల్ అయింది. 'బార్ బార్ దేఖో' సినిమా లోని 'ఆస్మాన్' పాటకు ఆమె చేసిన డ్యాన్స్‌కు నెటిజనులు ఫిదా అయ్యారు. 'ఆల్ ఎబౌట్ డ్యాన్స్' అనే డ్యాన్స్ స్కూల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో తక్కువ టైమ్‌లోనే 1.7 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'మైండ్ బ్లోయింగ్' 'ఎనర్జీ ప్యాక్‌డ్ డ్యాన్స్' 'బ్రైడ్ ఆన్ వీల్స్'... ఇలాంటి కామెంట్స్ మాట ఎలా ఉన్నా 'పెళ్లి సమయంలో ఇలాంటి ప్రయోగాలు చేసి ప్రమాదాలు కొని తెచ్చుకోవడం ఎందుకు!' అని మందలించిన వారు కూడా ఉన్నారు.



పాపం పసివాడు

స్కూల్‌కు వెళ్లాల్సిన పిల్లలు ఎర్రటి ఎండలో రోడ్డు పక్కన, ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర బెలూన్లు అమ్ముకోవడం కోసం పడే కష్టం చూస్తుంటే మనసు చివుక్కుమంటుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో....



ఒక పిల్లాడు కీచైన్‌లు అమ్మడం కోసం ఫుట్‌పాత్‌పై కూర్చున్నాడు. కాలికి అయిన గాయానికి ప్లాస్టిక్ పేపర్ చుట్టుకున్నాడు. సాక్షి అనే యూజర్ పోస్ట్ చేసిన ఈ వీడియో 7.4 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

'అయ్యయ్యో' అని సానుభూతి చూపుతున్న వాళ్లతో పాటు...

'పిల్లాడి తల్లిదండ్రుల తప్పా? వ్యవస్థ తప్పా?' అని ప్రశ్నించేవాళ్లు....

'ఆ పిల్లాడికి నా వంతుగా సహాయం చేస్తాను' అని ముందుకు వస్తున్నవారు ఎందరో ఉన్నారు.

మన జాతీయగీతం మిల్బెన్ నోట



వాషింగ్టన్ డీసీలోని రోనాల్డ్ రీగన్ బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన మన ప్రధాని మోదీ అమెరికా పర్యటన ముగింపు కార్యక్రమంలో ఆఫ్రికన్-అమెరికన్ సింగర్, నటి మేరీ మిల్బెన్ ఆలపించిన మన జాతీయగీతం 'జనగణమన' వీడియో వైరల్‌గా మారింది.

'అద్భుతం' అంటున్నారు నెటిజనులు.

'భారతీయులు నన్ను తమ కుటుంబసభ్యుల్లో ఒకరిగా ప్రేమిస్తారు' అంటున్న మిల్బెన్ మన ప్రధానికి పాదాభివందనం చేసింది.

మన జాతీయగీతం మాత్రమే కాదు 'ఓమ్ జై జగదీష్ హరే' భక్తిగీతాన్ని కూడా అద్భుతంగా ఆలపిస్తుంది మిల్బెన్.





హెల్త్

రక్తనాళాలు బ్లాక్ కాకుండానే హార్ట్ అటాక్! మినోకా!

గుండెకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్తనాళాలు మూసుకుపోయాయనీ, అందుకే హార్ట్ అటాక్ వచ్చిందనే మాట తరచూ వినేదే. కానీ కొన్ని హార్ట్ అటాక్స్... ప్రధాన ధమనులు మూసుకుపోనప్పటికీ, అంటే అవి నార్మల్‌గా ఉన్నప్పటికీ వస్తుంటాయి. అలాంటి హార్ట్ అటాక్స్‌నే మినోకా (మయో కార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్ విత్ నాన్ అబ్‌స్ట్రక్టివ్ కరొనరీ ఆర్టరీస్) అంటారు. ఈమధ్య వస్తున్న గుండెపోట్లలో మినోకా తరహావి పెరుగుతున్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో 'మినోకా' హార్ట్ అటాక్స్ గురించి అవగాహన కల్పించేదే ఈ కథనం.

వయసు పెరుగుతున్న కొద్దీ గుండెకు రక్తాన్ని అందించే ప్రధాన రక్తనాళాల (ధమనుల)లో కొవ్వులు (ప్లాక్స్) పేరుకుపోవడం సహజం. ఈ ప్లాక్స్ క్రమంగా పెరుగుతూ బ్లాక్స్‌లా గుండెపోటుకు దారితీస్తాయి. అయితే సుమారు 6 నుంచి 10 శాతం మంది గుండెపోటు వచ్చిన వారి యాంజియోగ్రామ్‌లో బ్లాక్స్ ఏవీ కనిపించకపోవడం కార్డియాలజిస్టులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. మరి వాళ్లకు గుండెపోటు ఎందుకు వస్తోందనే విషయాన్ని మరింత లోతుగా పరిశీలించినప్పుడు అబ్బురం కలిగించే విషయాలు తెలిశాయి. గుండె రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ ప్లాక్స్ లేనప్పటికీ కొన్నిసార్లు గుండె కండరం దెబ్బతినవచ్చు. ఇలా గుండెకండరం దెబ్బ తినడం వల్ల, రక్తనాళాల బ్లాక్స్‌తో సంబంధం లేకుండా వచ్చే గుండెపోటునే 'మినోకా' అంటారు.

ఎవరిలో ఎక్కువ?

పురుషులతో పోలిస్తే మినోకా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తోంది. అలాగే కాస్త వయసు తక్కువ వాళ్లలోనూ మినోకా వచ్చే అవకాశం ఎక్కువ. పొగతాగే అలవాటు ఉన్నవారిలోనూ మినోకా వచ్చే అవకాశాలెక్కువ.

లక్షణాలు : సాధారణ గుండెపోటు లక్షణాలే ఇందులోనూ కనిపిస్తాయి. అంటే శ్వాస అందకపోవడం, ఆయాసపడటం, ఛాతీపై నొప్పి, ఎడమ భుజం, వీపులో ఎడమవైపు నొప్పి, ఎడమ దవడలోనూ నొప్పి కనిపించడం, చెమటలు పట్టడం వంటివి.

మినోకాకు కారణాలు...

మినోకాకు అనేక అంశాలు దోహదపడుతుంటాయి. వాటిల్లో ప్రధానమైనవి...

1. గుండె రక్తనాళాలు తాత్కాలికంగా కుంచించుకుపోవడం: ఈ కండిషన్‌ను 'కరోనరి స్పాసమ్' అని పిలుస్తారు. సిరల గోడల్లో కండరం ఉండదు. కానీ ధమనుల గోడలు కండరంతో నిర్మితమై ఉంటాయి. ధమని కండరం సంకోచించి అలాగే ఉండిపోతే గుండె కండరం దెబ్బ తింటుంది. మహిళల్లో కరోనరీ స్పాసమ్ ఎక్కువ. అందుకే ఈ గుండెపోటుకు అవకాశాలూ ఎక్కువే.

2. ప్లాకులలో పగుళ్ల (ఎరోషన్స్)తో: వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల్లో ప్లాకులేర్పడుతూ ఉంటాయి. ఈ ప్లాకులపై ఎరోషన్స్) వల్ల కూడా కొన్నిసార్లు గుండెపోటు రావచ్చు.

3. మైక్రోవాస్కులర్ డిస్‌ఫంక్షన్: గుండె తాలూకు మూడు ప్రధాన రక్తనాళాలు... పోను పోను మరింత చిన్న రక్తనాళాలుగా మారి గుండె కండరానికి రక్తాన్ని సరఫరా చేస్తాయి. వీటిల్లో అడ్డంకులతో వచ్చిన గుండెపోటునూ 'మినోకా'గానే పరిగణిస్తారు. ఇలా సూక్ష్మ రక్తనాళాల్లో వచ్చే జబ్బునే మైక్రోవాస్కులర్ డిస్ ఫంక్షన్ అంటారు.

4. కరోనరీ ఎంబాలిజం: దేహంలో వేరేచోట ఏర్పడిన రక్తం గడ్డలు గుండె రక్తనాళాల్లో అడ్డంకిగా మారి గుండెపోటుని కలిగించవచ్చు. దీన్ని కరోనరీ ఎంబాలిజం అంటారు.

5. రక్తనాళాల్లో ఎలాంటి తేడాలూ లేకుండా గుండె కండరం దెబ్బ తినటం: కొన్నిసార్లు గుండె రక్తనాళాల్లో ఏమాత్రం తేడాలు లేకపోయినా మినోకా రావచ్చు.

అవసరమైన వైద్య పరీక్షలు...

గుండెపోటు లక్షణాలు కనిపించగానే తొలుత ఈసీజీ, ఎకో, ఆ తర్వాత ట్రోపానిన్ అనే పరీక్షలు చేస్తారు. లక్షణాలతో పాటు ఈ పరీక్షల ఫలితాలను బట్టి గుండెపోటును నిర్ధారణ చేస్తారు. నిజానికి గుండెపోటు నిర్ధారణకు యాంజియోగ్రామ్ అవసరం ఉండదు. కానీ ఏ తరహా చికిత్స అవలంబించాలనే అంశానికి యాంజియోగ్రామ్ సహాయపడుతుంది. మినోకా ఉన్న వారిలో గుండెపోటు వచ్చినట్లు అన్ని ఆధారాలూ ఉంటాయి కానీ, యాంజియోగ్రామ్ చేసినప్పుడు అందులో బ్లాక్స్ కనిపించవు. కాబట్టి వీళ్లలో స్టెంట్ వేసే అవకాశం ఉండదు.

సాధారణ గుండెపోటుకి, మినోకా గుండెపోటుకీ తేడా ఏమిటి?

మినోకా వచ్చిన వారిలో యాంజియోగ్రామ్ చేశాక... డాక్టర్లకు బాధితుల్లో బ్లాక్స్ ఏవీ పెద్దగా కనిపించవు. ఈ విషయాన్ని వాళ్లకు చెప్పినప్పుడు వారు సంతోషిస్తారు. కానీ ముఖ్యమైన విషయం ఏమిటంటే... మినోకా కూడా గుండెపోటే. గుండెపోటులో ఏ దుష్పరిణామాలు ఉంటాయో మినోకాలోనూ అవే ఉంటాయి. అంటే... గుండె పంపింగ్ తగ్గడం, ఆకస్మికంగా మరణం సంభవించడం వంటివి.



మినోకాని గుర్తించాక...?

మినోకాని గుర్తించాక దానికి కారణాలని అన్వేషించడం తప్పనిసరి. ఇందుకు ఇంట్రా-కరోనరీ ఇమేజింగ్ ప్రధాన భూమిక నిర్వర్తిస్తుంది. ఇంట్రాకరోనరీ ఇమేజింగ్ అంటే గుండె రక్తనాళాల్లోనికి చిన్న కెమెరా వంటి సాధనాన్ని పంపి గుండె రక్తనాళం గోడని నిశితంగా పరిశీలించటం. ఇంట్రావాస్కులర్ అల్ట్రాసౌండ్, ఆప్టికల్ కోహరెన్స్ టోమోగ్రఫీ అనే రెండు రకాల పరీక్షల్లో దేని ద్వారానైనా మినోకాకు కారణాన్ని కొంతమేరకు తెలుసుకోవచ్చు. మినోకా వచ్చాక చేయాల్సిన పరీక్షల్లో కార్డియాక్ ఎమ్మారై కూడా ముఖ్యమైనది.

చికిత్స...

మినోకాకు నిర్దిష్టంగా ఒక ప్రత్యేకమైన కారణం లేనందున చికిత్స కూడా నిర్దిష్టంగా ఉండదు. మినోకాకి రకరకాల వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. కారణాన్ని బట్టి చికిత్స ఉంటుంది. కరోనరి స్పాసమ్ వల్ల వచ్చే మినోకాలో క్యాల్షియం ఛానల్ బ్లాకర్స్, నైట్రేట్స్ అనే మందులు వాడటం ముఖ్యం. అన్ని రకాల మినోకాలలోనూ రక్తాన్ని పలుచబార్చే మందులు వాడటం తప్పనిసరి అయినప్పటికీ కరోనరీ ఎంబాలిజం వల్ల వచ్చే మినోకాలో బాగా ఎక్కువ శక్తివంతమైన బ్లడ్ థిన్నర్స్ వాడాల్సి ఉంటుంది. మినోకాలోనూ... సాధారణ గుండెపోటు వచ్చిన వాళ్లలోలాగే గుండె పంపింగ్ బలహీనపడే అవకాశం ఉంటుంది. అప్పుడు గుండెలో బలం నింపడానికి ఔషధాల్ని వాడాలి. వీటిలో బీటా బ్లాకర్లు, ఏస్ ఇన్‌హిబిటార్స్, స్టాటిన్లు వంటివీ ఉంటాయి.

మినోకా నివారణ ఎలా?

మినోకా నివారణకు ప్రత్యేకమైన చర్యలేమీ లేనప్పటికీ మామూలు గుండెజబ్బు నివారణ తీసుకునే జాగ్రత్తలే మినోకానూ నివారిస్తాయి. సమతులాహారం, వ్యాయామం, పొగాకు, మద్యానికి దూరంగా ఉండటం, స్ట్రెస్ తగ్గించుకోవడం, మంచి నిద్ర, బీపీ, షుగర్, కొలెస్ట్రాల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవడం. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకుంటూ ఉంటే... మిగతా గుండె జబ్బులు లాగానే మినోకానూ నివారించేందుకూ, కొంతమేర ముందుగా పసికట్టేందుకు అవకాశం ఉంటుంది.



డాక్టర్
ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

మెడి టిప్

ఆస్టియోపోరోసిస్ కేసులు భారతీయుల్లో చాలా ఎక్కువ. అందునా మహిళల్లో! యాభై ఏళ్లు దాటాక మహిళల్లో దాదాపు 40% నుంచి 50% మందిలో ఇది కనిపించడం చాలా సాధారణం. దీన్ని బట్టే మన దేశంలో దాని తీవ్రత ఎంత తీవ్రమో అర్థం చేసుకోవచ్చు. మెనోపాజ్ దాటాక కనీసం 40% మందిలో ఇది కనిపిస్తుంది. ఆస్టియోపోరోసిస్ వచ్చిన మహిళల్లో మూడింట ఒక వంతు మందికి ఏదో ఒక దశలో తుంటి ఎముక ఫ్రాక్చర్ అయిన కేసులు కనిపిస్తాయి. కొన్ని ఆల్ఫాబెట్స్ సాయంతో ఆస్టియోపోరోసిస్‌ను తేలిగ్గా నివారించుకోవచ్చు.

కొన్ని ఆల్ఫాబెట్స్‌తో ఆస్టియోపోరోసిస్ నివారణ ఇలా!

సీ, డీ, ఈ, ఎఫ్, జీ...లతో నివారణ ఎలాగంటే...?

ఆస్టియోపోరోసిస్ నివారణ కోసం అవసరమైన ప్రాథమిక అంశాలను చాలా సులభంగా గుర్తు పెట్టుకోవచ్చు. ఇంగ్లిష్ అక్షరాలు వరుసగా సీ.డీ.ఈ.ఎఫ్.జీ గుర్తు పెట్టుకుంటే, వాటిని బట్టి ఏంచేయాలో సులువుగా తెలుస్తుంది.

'సి' ఫర్ క్యాల్షియమ్ – దీన్ని ఎక్కువగా తీసుకోవాలి.

'డి' ఫర్ విటమిన్ డి – తగినంత అందేలా చూడాలి.

'ఈ' ఫర్ ఎక్సర్‌సైజ్ – శరీరాన్ని కాస్తంత శ్రమపెట్టి ఎక్సర్‌సైజ్ చేయించాలి.

'ఎఫ్' ఫర్ 'ఫాల్స్'–ఇంగ్లిష్‌లో పడిపోవడం. కాస్తంత వయసు పైబడ్డాక బాత్‌రూమ్‌ల వంటి చోట్ల, ఇతరత్రా కింద పడిపోకుండా జాగ్రత్తగా ఉండాలి.

'జి' ఫర్ గెయిన్ వెయిట్ – ఒకవేళ మరీ అండర్ వెయిట్ ఉంటే ఎత్తుకు తగినట్లుగా బరువు పెరగాలి. బరువు ఎక్కువ ఉంటే తగ్గాలి.



చిన్నారులూ... కిడ్నీలో రాళ్లు...!

పెద్ద వాళ్లతో పోలిస్తే చిన్న పిల్లల మూత్ర పిండాల్లో రాళ్లు రావడం అంతే సాధారణం కాదు గానీ... అరుదు మాత్రం కాదు. గణాంకాల ప్రకారం పదహారేళ్లలోపు వారిలో 5 నుంచి 6 శాతం మంది పిల్లల్లో కిడ్నీలో రాళ్లు వస్తుంటాయి. కిడ్నీల్లో రాళ్లు వచ్చే కండిషన్‌ను 'నెఫ్రోలిథియాసిస్' అంటారు.

కారణాలు: పిల్లల కిడ్నీల్లో రాళ్లు తయారు కావడానికి అనేక కారణాలున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి...

● ఆహారంలో రాళ్లను కల్పించే రసాయన గుణాలు ఉండటంతో పాటు కొంత వరకు వాతావరణం, ఆర్థిక-సామాజిక పరిస్థితులు. (పేదవర్గాల్లో కలుషితాహారం తీసుకునే ఆర్థిక సామాజిక పరిస్థితులు మూత్రపిండాల్లో రాళ్లకు దారితీసే అవకాశాలు ఎక్కువ. వారు తీసుకునే ఆహారాలను బట్టి అవి క్యాల్షియం కార్బొనేట్, ఆక్సలేట్స్, ఫాస్ఫరస్, యూరిక్ యాసిడ్, స్ట్రువైట్ స్టోన్స్, సిస్టీన్ వంటి రాళ్లను ఏర్పరవచ్చు. వాటిని బట్టి ఫలానా ఆహారనియంత్రణ పాటించాలంటూ డాక్టర్లు సూచిస్తుంటారు). ● పిల్లల్లో తరచూ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ వస్తున్న సందర్భాల్లో మూత్రపిండాల్లో రాళ్లకు దారితీయవచ్చు. ● కొందరిలో ఎండోక్రైనల్ సమస్యలు ● కొన్ని జన్యుపరమైన అంశాలు ● కిడ్నీలో రాళ్లు కనిపించిన పిల్లల్లో మెటబాలిక్ డిజార్డర్స్ ఏవైనా ఉన్నాయా అని కూడా డాక్టర్లు అన్వేషిస్తారు.

లక్షణాలు: ● జ్వరం ● తీవ్రమైన కడుపు నొప్పి, తీవ్రమైన నడుము నొప్పి ● మూత్రంలో రక్తం కనిపించడం ● వాంతులు ● కొన్ని సందర్భాల్లో ఎలాంటి లక్షణాలూ కనిపించకపోవచ్చు కూడా.

నిర్ధారణ : ● కొన్ని రొటీన్ మూత్రపరీక్షలు, ● రీనల్ ఫంక్షన్ టెస్ట్, ● రీనల్ స్కాన్ ● కొన్ని మెటబాలిక్ పరీక్షలు చేయించడం అవసరం.

(రీనల్ స్కాన్స్, మెటబాలిక్ పరీక్షల సహాయంతో రాయి తాలూకు రసాయన స్వభావం తెలుసుకుంటారు. దాని పైనే చికిత్స ఆధారపడి ఉంటుంది.



జాగ్రత్తలు / చికిత్స: కిడ్నీల్లో స్టోన్స్ వచ్చేందుకు అవకాశం ఉన్న పిల్లలు నీళ్లు ఎక్కువగా తాగడం; పొటాషియమ్ ఎక్కువగా ఉండే ద్రవాహారాల్ని తీసుకోవడం; కొవ్వులు ఎక్కువగానూ, పిండి పదార్థాలు తక్కువగా ఉంటే ఆహారాలకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తక్కువగా తీసుకోవాలి. పిల్లల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ ఉంటే వెంటనే చికిత్స చేయించాలి. చాక్లెట్ల వంటి వాటిని తగ్గించాలి. ఉప్పు తక్కువగా తీసుకోవాలి. అలాగే ఉప్పు మోతాదు ఎక్కువగా ఉండే చిప్స్, పచ్చళ్ల వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి. పాల ఉత్పాదనలు, మాంసాహారం, చీజ్ వంటి ఆహారాలను తగ్గించాలి.

చికిత్స : ఈ రాయి పరిమాణం చాలా చిన్నదిగా ఉంటే దానంతట అదే మూత్రంతో పాటు పడిపోతుంది. ఒకవేళ రాయి పరిమాణం పెద్దదిగా ఉండి, దేనికైనా అడ్డుపడుతుంటే షార్ట్‌వేవ్ లిథోట్రిప్సీ వంటి ఆధునిక పద్ధతులతో రాయిని పొడిపొడి అయ్యేలా బ్లాస్ట్ చేయడం, అదీ కుదరనప్పుడు చివరగా యూరాలజిస్ట్ ఆధ్వర్యంలో శస్త్రచికిత్స అవసరమవుతుంది.



డాక్టర్
వి. చంద్రమోహన్,
సీనియర్
యూరో సర్జన్


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 | సంచిక: 281

SUNDAY Special | ఆదివారం 25-6-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | VIJAYAWADA | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



సెమీఫైనల్‌లో భారత్

దక్షిణాసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో 2–0 తేడాతో నేపాల్‌పై భారత్ జట్టు విజయం సాధించింది. భారత్ తరఫున ఛెత్రి 61వ నిమిషంలో, మహేశ్‌సింగ్ 70వ నిమిషంలో గోల్స్ సాధించారు.

- వివరాలు 10లో



ఏ స్థానమైనా సిద్ధమే

ఐపీఎల్‌తో అందరికీ పరిచయమైన యశస్వి జైస్వాల్ ఇప్పుడు టీమిండియా జెర్సీ ధరించబోతు న్నాడు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి అత్యంత ధనవంతమైన క్రికెట్ బోర్డు జట్టులో సభ్యుడైన యశస్విపై కథనం.

- వివరాలు 10లో

తీరం.. వైద్య సమీరం

- రూ.47 కోట్లతో ఆస్పత్రుల నిర్మాణాలు
- పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 100 పడకల హాస్పిటల్
- కొత్తగా రెండు పీహెచ్‌సీలు
- 45 విలేజ్ క్లినిక్‌లు
- నాడు–నేడుతో ఆరోగ్య విప్లవం

నరసాపురం: పశ్చిమగోదావరి జిల్లాలోని తీర ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దీనిలో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టింది. అలాగే 19 కిలోమీటర్ల మేర ఉన్న తీర ప్రాంతంలో పేదలకు ఉన్నత వైద్యం అందించేలా ఆస్పత్రుల నిర్మాణాలు, మరమ్మతులు, వసతుల కల్పనకు రూ.47 కోట్లు వెచ్చించింది. ప్రధానంగా నరసాపురంలో 50 పడకలుగా ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను రూ.13 కోట్లతో 100 పడకల ఏరియా ఆస్పత్రిగా అభివృద్ధి చేశారు. అలాగే నరసాపురం నియోజకవర్గంలో కొత్తగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 45 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటుచేశారు. నాడు–నేడులో భాగంగా ప్రభుత్వం సర్కారీ ఆస్పత్రుల రూపురేఖలు మారుస్తోంది. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రత్యేక పర్యవేక్షణలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నరసాపురంలోని రుస్తుంబాదలో 50 పడకలతో ఉన్న సీహెచ్‌సీని 100 పడకల ఏరియా ఆస్పత్రిగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. గత నవంబర్‌లో సీఎం జగన్ ఆస్పత్రిని లాంఛనంగా ప్రారంభించగా.. తాజాగా ఆస్పత్రిలో సేవలు ప్రారంభమయ్యాయి. రూ.13 కోట్ల నిధులతో రెండేళ్లలో ఆస్పత్రి అభివృద్ధి పనులు పూర్తి చేయడం విశేషం. ఆస్పత్రిలో అధునాతన వసతులు ఏర్పాటుచేశారు. స్కానింగ్ యూనిట్, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ నెలకొల్పారు. రిహెబిటేషన్ సెంటర్, కిడ్నీ డయాలసిస్ సెంటర్ వంటి అదనపు సౌకర్యాలు కల్పించనున్నారు. సుమారు 3 లక్షలకు పైగా జనాభాకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు.



గత టీడీపీ హయాంలో ఆస్పత్రిని ఏమాత్రం పట్టించుకోకపోగా కనీసం వైద్యుల పోస్టులు కూడా భర్తీ చేయలేదు. దీంతో వైద్య సేవలు అరకొరగా అందేవి. అప్పట్లో పాత ఆస్పత్రి భవనం వద్ద ఏరియా ఆస్పత్రి అని బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఈ నేపథ్యంలో 2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఆస్పత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించారు.

ఫ్యాక్ట్‌చెక్

చక్కెర కర్మాగారాలకు ఉరేసింది చంద్రబాబే..

- ఆయన హయాంలోనే రాష్ట్రంలో సుగర్ ఫ్యాక్టరీల మూత
- 4 ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించిన వైఎస్సార్.. ఆ తర్వాత ప్రభుత్వాల నిర్వాకంతో మళ్లీ మూత
- రైతులు, ఉద్యోగులకు రూ.వందల కోట్లు బకాయి పెట్టిన బాబు
- కర్మాగారాలు లేక ఇతర పంటల వైపు మళ్లిన చెరకు రైతులు
- లక్ష హెక్టార్ల నుంచి 35 వేల హెక్టార్లకు పడిపోయిన సాగు
- ఫ్యాక్టరీల పునరుద్ధరణకు నడుం కట్టిన వైఎస్ జగన్.. గత ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.167.60 కోట్లు రైతులకు చెల్లింపు
- ఉద్యోగుల బకాయిల్లో ఇప్పటికే రూ.13.58 కోట్లు చెల్లింపు
- జూలైలో మరో రూ.94 కోట్లు చెల్లించేందుకు ఏర్పాట్లు
- ఫ్యాక్టరీల సామర్థ్యానికి సరిపడా చెరకు ఉత్పత్తి లేదు
- చాలినంత ఉత్పత్తి లేకుండా నడిపితే మరింత నష్టాలు
- ఫ్యాక్టరీలను ఆహార శుద్ధి పరిశ్రమలుగా తీర్చిదిద్దాలని నిర్ణయం
- వీటి ద్వారా రైతులకు మరింత మేలు, వేల మందికి ఉపాధి
- ప్రభుత్వమే సొంతంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి లీజుకివ్వాలని ఆలోచన
- వాస్తవాలు తెలుసుకోకుండా 'ఈనాడు' బురద రాతలు

2లో

చిక్కుముడులకు చెక్

దశాబ్దాల తరబడి వేధించిన లక్షలాది భూ సమస్యలకు పరిష్కారం

- విజయవంతంగా కొనసాగుతున్న భూముల రీ సర్వే
- సర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లో 2 లక్షల మ్యుటేషన్లు
- 4.3 లక్షల సబ్ డివిజన్లతో లక్షల మంది రైతులకు మేలు
- 20 వేలకుపైగా వివాదాల పరిష్కారం.. లెక్కలేనన్ని ప్రయోజనాలు
- ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో పరిష్కారాలు.. 22(ఏ) చెర నుంచి పెద్ద సంఖ్యలో భూములకు విముక్తి
- ల్యాండ్ కన్వర్షన్ సమస్యలకూ చెక్
- పొరపాటున కాలువ పోరంబోకుగా నమోదైన భూ రికార్డు మార్పు
- తాజా మ్యుటేషన్‌తో లక్షలాది కుటుంబాల హర్షం
- వారసత్వంగా వచ్చిన దస్తావేజులు లేని భూములకూ పరిష్కారం

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్



రీ సర్వే తర్వాత గుంటూరు జిల్లా కుర్నూతల గ్రామంలో భూ కమతాలు

22(ఏ) చెర నుంచి విముక్తి



గుంటూరు జిల్లా కుర్నూతల గ్రామంలోని జాస్తి వీరయ్య, ఆయన ఇద్దరు సోదరులు, చెల్లెళ్లకు కలిపి సర్వే నంబర్ 159లో 6.60 ఎకరాల భూమి ఉంది. ఆయన సోదరి.. తన కుమార్తె పెళ్లికి కొంత భూమిని పసుపు కుంకుమ కింద రిజిస్ట్రేషన్ చేయాలని ప్రయత్నిస్తే కాలేదు. 2016 నుంచి దానిపై వారు పోరాడుతూనే ఉన్నారు. ఈ పొలం రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఆ కుటుంబంలో గొడవలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రీ సర్వే మొదలైంది. సర్వే నంబర్ 159లోని మొత్తం 25.69 ఎకరాలు 19 మంది రైతుల పేరు మీద ఉంది. అందులో ముగ్గురు రైతులకు చెందిన 3.25 ఎకరాలను 2016లో దేవదాయ శాఖ తన భూమిగా పేర్కొంది. దీంతో ఆ సర్వే నంబర్ మొత్తాన్ని 22 (ఏ)1 (సి)లో నమోదు చేయడంతో మిగిలిన 16 మంది రైతుల భూమి కూడా వివాదంగా మారింది. ఇప్పుడు రీ సర్వేలో సబ్ డివిజన్ ద్వారా 16 మంది రైతులకు, దేవదాయ శాఖగా చెప్పిన భూమికి ప్రత్యేకంగా ఎల్‌పీఎం నంబర్లు రావడంతో సమస్య పరిష్కారమైంది.

- వివరాలు 2లో



రష్యాలోని రోస్తోవ్ వీధిలో వాగ్నర్ యుద్ధ ట్యాంక్ (ఇన్‌సెట్లో) ప్రిగోజిన్

ప్రైవేటు సైన్యం సాయుధ తిరుగుబాటు..

సంక్షోభంలో రష్యా

- కిరాయి సైన్యం 'వాగ్నర్ సంస్థ' గుప్పిట్లో రోస్తోవ్ నగరం
- మాస్కో దిశగా కదులుతున్న సైనికులు
- ప్రిగోజిన్ వెన్నుపోటు పొడిచారని పుతిన్ మండిపాటు

- ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన ప్రైవేటు సైనిక సంస్థ వాగ్నర్.. పుతిన్ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసింది. రష్యా మిలటరీ నాయకత్వాన్ని కూల్చివేస్తామని వాగ్నర్ చీఫ్ యెవ్గెనీ ప్రిగోజిన్ గర్జించారు. రష్యాలోని ప్రధాన నగరమైన రోస్తోవ్ దాన్ తమ ఆధీనంలోనే ఉందని ప్రకటించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందిస్తూ.. ప్రిగోజిన్ పేరు ప్రస్తావించకుండా దేశద్రోహానికి పాల్పడ్డారని, వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.

గర్జించిన చెఫ్

- వంటవాడి నుంచి ప్రైవేటు సైన్యం దాకా
- ప్రిగోజిన్ ప్రస్థానంలో ఎన్నో మలుపులు

- వివరాలు 6లో

ఇన్ఫోసిస్ 28న ప్రారంభం

విశాఖలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్న ఐటీ దిగ్గజ సంస్థ

- రుషికొండ ఐటీ హిల్స్‌లో డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం పూర్తి
- 650 మంది సామర్థ్యంతో సేవలు

సాక్షి, విశాఖపట్నం: విశాఖలో ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కార్యకలాపాల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. రుషికొండ ఐటీ పార్క్ హిల్ నం.2లో భారీ భవన నిర్మాణం పూర్తయింది. దీంతో ఈ నెల 28 నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఇన్ఫోసిస్ సన్నద్ధమవుతోంది. గతంలో శాటిలైట్ ఆఫీస్ పెడతామని ప్రకటించిన ఇన్ఫోసిస్.. ఇప్పుడు డెవలప్‌మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేసింది. తొలివిడతలో 650 మంది సామర్థ్యంతో సేవలకు శ్రీకారం చుడుతోంది. త్వరలోనే 1000 మందితో సెంటర్ నడిపేందుకు సిద్ధమవుతోంది. తమ క్యాంపస్‌కు ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న అభ్యర్థుల్ని ఇప్పటికే ఇన్ఫోసిస్ ఆహ్వానించినట్లు సంస్థ అధికారులు ఇటీవల జరిగిన సీఐఐ సదస్సులో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం బీచ్ ఐటీ కాన్సెప్ట్‌ని ప్రమోట్ చేస్తుండటంతో దిగ్గజ సంస్థలు విశాఖకు క్యూ కడుతున్నాయి. దీంతో సాగరనగరం విశాఖపట్నం సరికొత్త కళ సంతరించుకుంటోంది. రాష్ట్రానికి పరిపాలన రాజధానిగా మారుతున్న విశాఖ నుంచి త్వరలోనే పరిపాలన సాగించనున్నట్లు ఇప్పటికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. మే 3వ తేదీన విశాఖపట్నంలో అదానీ డేటా సెంటర్‌కు సీఎం వైఎస్ జగన్ భూమిపూజ చేశారు. రూ.14,634 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తారు. దీనివల్ల దాదాపు 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇది దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌గా మారనుంది. విప్రో, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు విశాఖపట్నం నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే పలు ఐటీ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. అతి త్వరలోనే విశాఖపట్నం ఐటీ హబ్‌గా అవతరించనుందని ఐటీ అసోసియేషన్ ప్రతినిధులు చెబుతున్నారు.



సిద్ధమైన ఇన్ఫోసిస్ కార్యాలయం

భారత్‌లో పెట్టుబడులకు ఇదే మంచి తరుణం

- అమెరికా పారిశ్రామికవేత్తలకు మోదీ పిలుపు
- ముగిసిన అమెరికా పర్యటన.. కైరోకు చేరిక

6లో

- అమెరికా పర్యటన ముగించుకున్న ప్రధాని మోదీ రెండ్రోజుల పర్యటనకు ఈజిప్టు రాజధాని కైరో చేరుకున్నారు. భారత ప్రధాని ఒకరు ఈజిప్టులో పర్యటించనుండటం 26 ఏళ్లలో ఇదే ప్రథమం. అంతకుముందు ఆయన వాషింగ్టన్‌లోని కెన్నడీ సెంటర్‌లో అమెరికాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, భారతీయ సంతతి వ్యక్తులు, దాతలతో భేటీ అయ్యారు.



వాషింగ్టన్‌లో ఇచ్చిన విందులో కమలా హ్యారిస్‌తో మోదీ

చిన్నారి చేతిలో పేలిన గన్ తల్లి మృతి..

- బుల్లెట్లతో ఉన్న గన్‌ను ఆటబొమ్మగా భావించిన రెండేళ్ల బాలుడు.. తల్లివైపు గురిపెట్టి కాల్చాడు. అమెరికాలో చోటుచేసుకున్న ఈ ఘటనలో బాలుడి తల్లి అయిన 8 నెలల గర్భవతి ప్రాణాలు కోల్పోయింది.

- వివరాలు 6లో

చిక్కిన చిరుత



- తల్లి చిరుతను పట్టుకునేందుకు బోను ఏర్పాటు
- అలిపిరి–తిరుమల మధ్య ఫెన్సింగ్ ఏర్పాటు వీలుకాదు
- టీటీడీ ఈవో ధర్మారెడ్డి


- వివరాలు 12లో

ఫ్యాక్ట్‌చెక్

రాక్షస రాతలు + రోత కతలు = రామోజీ

నిబంధనల ప్రకారమే విద్యుత్ పనుల కేటాయింపులు

- పారదర్శక టెండర్ల ప్రాతిపదికగా ప్రాజెక్టులు.. ప్రైవేటు సంస్థలతో పాటు కేంద్ర సంస్థలకూ అవకాశం
- వాస్తవాలు దాచి 'జగన్ + విశ్వేశ్వరరెడ్డి = 92వేల కోట్లు' అంటూ ఈనాడు కట్టుకథ
- మీరన్నట్లుగానే 'రామోజీ + చంద్రబాబు = 6లక్షల కోట్లు' అనొచ్చు కదా..
- వైఎస్సార్ జిల్లా సంస్థ కాంట్రాక్టులు పొందడం తప్పా.. వారు వ్యాపారం చేయకూడదా?
- పదేపదే సర్కారుపై బురద జల్లడమే పనిగా రామోజీ రాక్షస రాతలు



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వివిధ సంస్థలు దక్కించుకున్న సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ←

సాక్షి, అమరావతి: సంప్రదాయేతర ఇంధన ప్రాజెక్టుల కేటాయింపు మొదలుకుని వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్లు, డిస్కంలకు ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరా కాంట్రాక్టు ఖరారుతో సహా అన్ని అంశాల్లో పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తున్నాయి రాష్ట్ర విద్యుత్ సంస్థలు. కానీ, వైఎస్సార్ జిల్లా సంస్థలుగానీ, ఆ జిల్లా వ్యక్తులుగానీ కాంట్రాక్టులు పొందడం, వ్యాపారం చేయడం తప్పనే విధంగా విషపత్రిక ఈనాడు పిచ్చి రాతలు రాస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఏదో విధంగా బురద జల్లాలనే ఏకైక లక్ష్యంతో అడ్డగోలు కథనాలను అచ్చేస్తోంది. తాజాగా.. 'జగన్ + విశ్వేశ్వరరెడ్డి = 92 వేల కోట్లు' శీర్షికతో కుట్రపూరిత కథనాన్ని

మిగతా 11వ పేజీలో ▶

క్లుప్తంగా...

అమరావతి రైతులకు రూ.240 కోట్ల కౌలు విడుదల



సాక్షి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ)కు భూ సమీకరణ పథకం కింద భూములిచ్చిన యజమానులకు ప్రభుత్వం కౌలు విడుదల చేసింది. 2023–24 సంవత్సరానికి చెల్లించాల్సిన రూ.240 కోట్లు విడుదల చేసినట్టు సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. సుమారు 26 వేల మందికి చెందిన 30 వేల ఎకరాలకు కౌలు చెల్లించాల్సి ఉండగా.. 20,870 మంది రైతులకు చెందిన 24,149 ఎకరాలకు రూ.156.24 కోట్ల చెల్లింపునకు ప్రతిపాదనలు అందినట్టు తెలిపారు. వాటిలో శనివారం నాటికి 16,395 భూ యజమానులకు 18,755 ఎకరాలకు రూ.120.56 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. ఇందులో అసైన్డ్ భూముల లబ్ధిదారులైన 164 మందికి రూ.98.30 లక్షలు చెల్లించినట్టు తెలిపారు. జూన్ నెలాఖరు లోగా అర్హులైన భూయజమానులందరికీ వార్షిక కౌలు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని కమిషనర్ తెలిపారు. ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ కట్టా సింహాచలం, ప్రత్యేక కలెక్టర్(భూ వ్యవహారాలు) టి.చిరంజీవి కౌలు రైతుల వివరాలు, చెల్లింపులపై పనిచేస్తున్నారని వివరించారు. అర్హులైన రైతులకు సందేహాలుంటే తుళ్లూరులోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఉక్కు ముడి పదార్థాలకు టెండర్ల ఆహ్వానం

ఉక్కునగరం: స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థాల కోసం యాజమాన్యం టెండర్లు ఆహ్వానించింది. స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థాలు కోకింగ్ కోల్, పీసీఐ కోల్, బీఎఫ్ కోక్ సరఫరా చేసిన వారికి వాటి విలువకు తగిన బ్లూమ్స్ సరఫరా కోసం యాజమాన్యం ఆసక్తి వ్యక్తీకరణ (ఈవోఐ) ప్రకటన జారీ చేసిన విషయం విదితమే. ఇందుకు సంబంధించి సుమారు 26 సంస్థలు తమ ఆసక్తిని వ్యక్తీకరించాయి. ఉక్కు యాజమాన్యం వాటిలో కొన్ని సంస్థలను ఫైనలైజ్ చేసింది. తదుపరి చర్యలో భాగంగా సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానిస్తూ ప్రకటన జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఈ నెల 26న ప్రి బిడ్ సమావేశం నిర్వహించనుంది. ఈ–టెండర్లు దాఖలుకు జూలై 3వ తేదీ గడువుగా నిర్ణయించింది.

సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మరో 195 గ్రామ సచివాలయాలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని మరో 195 గ్రామ సచివాలయాలను సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ప్రభుత్వం గుర్తించింది. సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలతోపాటు గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ ఆస్తుల రిజిస్ట్రేషన్లు చేయడాన్ని ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. రీ సర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లోని గ్రామ సచివాలయాలను గతంలోనే సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలుగా నోటిఫై చేసింది. తాజాగా రీ సర్వే పూర్తయిన అనకాపల్లి, చిత్తూరు, కృష్ణా, పార్వతీపురం మన్యం, పొట్టిశ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, తిరుపతి, విజయనగరం, వైఎస్సార్, ప్రకాశం, అనంతపురం, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కర్నూలు జిల్లాల్లోని 195 సచివాలయాలను సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలుగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ సచివాలయాల్లో పనిచేసే కార్యదర్శులను జాయింట్ సబ్‌–రిజిస్ట్రార్లుగా, డిజిటల్ అసిస్టెంట్లను ఆయనకు సహాయకారిగా నియమించారు. ఈ సచివాలయాలు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి సబ్‌–రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మారతాయని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

భర్త ఆస్తిలో భార్యకూ సమాన హక్కు
మద్రాసు హైకోర్టు స్పష్టీకరణ

సాక్షి, చెన్నై: భర్త సంపాదనలోనే కాదు.. కూడబెట్టిన ఆస్తిలో కూడా భార్యకు సమాన హక్కు ఉంటుందని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణన్ రామస్వామి శనివారం ఆదేశాలు జారీ చేశారు. విదేశాలలో తాను కష్టపడి సంపాదించి పంపించిన డబ్బులతో కొనుగోలు చేసిన ఆస్తులన్నీ తన భార్య పేరిట ఉండటంతో ఓ భర్త మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. ఆ ఆస్తులను తన పేరుకు మార్చాలని కోరాడు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి కృష్ణన్ రామస్వామి బెంచ్ శనివారం విచారించింది. వాదనల అనంతరం న్యాయమూర్తి స్పందిస్తూ.. గృహిణులు రోజుకు 24 గంటలూ శ్రమిస్తుంటారని.. వారి సేవకు వెలకట్టలేమన్నారు. భర్త పనిచేసే 8 గంటలతో దీన్ని పోల్చలేమన్నారు. భర్త సంపాదనతో పాటు కూడబెట్టిన ఆస్తిలో కూడా భార్యకు సమాన హక్కు ఉంటుందని స్పష్టం చేశారు. అందువల్ల ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు తెలిపారు.

చక్కెర కర్మాగారాలకు ఉరేసింది చంద్రబాబే..



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సహకార రంగంలోని చక్కెర కర్మాగారాలకు ఉరేసిందే చంద్రబాబు. ఆయన ప్రభుత్వ హయాంలో చేపట్టిన చర్యల కారణంగా అనేక సుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. వేలాది రైతులు, కార్మికులు రోడ్డున పడ్డారు. చివరకు వారికి ఇవ్వాల్సిన సొమ్ము కూడా చంద్రబాబు బకాయి పెట్టారు. ఈ వాస్తవాలను వదిలేసిన ఈనాడు పత్రిక మూతపడ్డ ఆ ఫ్యాక్టరీలకు మళ్లీ ప్రాణం పోస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేసింది.

వైఎస్ జగన్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సహకార రంగంలోని చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు ఉపసంఘం వేసింది. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలను రైతులు, ఉద్యోగులకు చెల్లించింది. మూతబడ్డ కర్మాగారాల్లో క్రషింగ్ మొదలయ్యేలా చేసింది. కానీ సామర్థ్యానికి తగినట్టుగా చెరకు ఉత్పత్తి లేదు. దీంతో స్థానికంగా సాగయ్యే పంట ఉత్పత్తులకు అదనపు విలువ కల్పించడం ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చే లక్ష్యంతో ఆహార శుద్ధి పరిశ్రమలు నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించింది. రైతులకు మేలు చేయడం కూడా నేరమన్నట్టుగా రామోజీ తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. వాస్తవాలను కప్పిపుచ్చుతూ బురద రాతలు రాస్తున్నారు. రామోజీ ముసుగేసిన వాస్తవాలేమిటో ఒక్కసారి పరిశీలిద్దాం..

ఆరోపణ: చక్కెర కర్మాగారాలను మూతపడేలా చేశారు

వాస్తవం: సహకార రంగంలో ఉన్న డెయిరీలనే కాదు.. చక్కెర కర్మాగారాలను కూడా నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదే. లాభాల బాటలో నడుస్తున్న చిత్తూరు, రేణిగుంట, కోవూరు, ఎస్వీఆర్ జంపని చక్కెర కర్మాగారాలను తన అనుయాయులకు కట్టబెట్టే లక్ష్యంతో 2003–04లో వాటిని మూతపడేటట్టు చేశారు. వైఎస్సార్ ప్రభుత్వం మినహా ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సైతం వీటిని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పనిచేయడంతో పదింటికి తొమ్మిది మూతపడ్డాయి. బాబు నిర్వాకం వల్ల ప్రైవేటు రంగంలో ఉన్న కర్మాగారాలపై ఆ ప్రభావం పడింది. ఈ రంగంలోని 19కి 15 మూతపడేలా చేశారు. ప్రస్తుతం ఆంధ్ర, కేసీపీ సుగర్స్‌లో ఒక్కొక్క యూనిట్, శ్రీకాకుళంలోని ఈఐడీ ప్యారీ, చిత్తూరులోని ఎస్ఎజే సుగర్స్ మాత్రమే పనిచేస్తున్నాయి. అదీ కూడా 45 లక్షల టన్నుల క్రషింగ్ సామర్థ్యం కల్గిన ఈ కర్మాగారాలు కేవలం 19 లక్షల టన్నుల సామర్థ్యంతో పని చేసే స్థాయికి పడిపోయాయి. ఇదంతా బాబు నిర్వాకం వల్లనే అన్నది సుస్పష్టం.

ఆరోపణ: రైతులకు ప్రోత్సాహమేదీ?

వాస్తవం: బాబు హయాంలో మూతపడిన చిత్తూరు, రేణిగుంట, కోవూరు, ఎస్వీఆర్ జంపని సహకార చక్కెర కర్మాగారాలను వైఎస్సార్ అధికారంలోకి వచ్చీరాగానే పునరుద్ధరించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్వాకంతో అవి మళ్లీ మూతపడ్డాయి. ఫ్యాక్టరీలు మూతపడటం, ప్రభుత్వాల ప్రోత్సాహం కరవవడంతో చెరకు రైతులు ఇతర పంటల వైపు మళ్లారు. దీంతో చెరకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఒకప్పుడు లక్ష హెక్టార్లకు పైగా సాగైన చెరకు ప్రస్తుతం 35 వేల హెక్టార్లకు పడిపోయింది. సహకార, ప్రైవేటు కర్మాగారాల ద్వారా ఒకప్పుడు కోటి టన్నులకు పైగా క్రషింగ్ జరగ్గా, ప్రస్తుతం 23 లక్షల టన్నులకు పరిమితమైంది.

ఆరోపణ: రైతులు, ఉద్యోగులను ఆదుకున్నదెవరు?

వాస్తవం: సహకార రంగంలో ఉన్న కర్మాగారాలను మూతపడేలా చేయడమే కాదు.. రైతులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన వందల కోట్లను చంద్రబాబు ఎగ్గొట్టారు. చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన రూ.167.60 కోట్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చెల్లించింది. ఉద్యోగులకు బకాయిపెట్టిన రూ. 108 కోట్లలో రూ.14 కోట్లు ఇప్పటికే చెల్లించింది. మరో 94 కోట్లు జూలైలో చెల్లించేందుకు ఏర్పాట్లు చేసింది.

ఆరోపణ: ఆ కర్మాగారాలను పునరుద్ధరించలేదేమి?

వాస్తవం: బాబు హయాంలో నిర్వీర్యమైన అనకాపల్లి, తాండవ, ఏటికొప్పాక, విజయరాయ కర్మాగారాల పునరుద్ధరణకు వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఏ కర్మాగారమైనా పూర్తి స్థాయిలో నడవాలంటే ముడిసరుకు అవసరం. కానీ వీటి పరిసర ప్రాంతాల్లో చెరకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఫ్యాక్టరీల సామర్థ్యానికి తగినట్టుగా చెరకు దొరకడంలేదు. ఫలితంగా పూర్తి సామర్థ్యానికి తగినట్టుగా క్రషింగ్ జరిపే పరిస్థితి లేదు. వందల కోట్లు ఖర్చు పెట్టి వీటిని ఆధునికీకరించినా క్రషింగ్ చేసేందుకు ముడిసరుకైన చెరకు దొరికే పరిస్థితి లేదు.

ఆరోపణ: ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే?

వాస్తవం: సామర్థ్యానికి సరిపడా చెరకు లేక క్రషింగ్ నిలిచిన ఈ కర్మాగారాలను ఆహార శుద్ధి పరిశ్రమలుగా మార్చడం ద్వారా రైతులకు మేలు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. స్థానికంగా లభించే పంట ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా వాటికి అదనపు విలువ చేకూర్చి తద్వారా రైతులకు అదనపు లబ్ధి కలిగించాలన్నది ప్రభుత్వ సంకల్పం. పైగా ఈ పరిశ్రమలన్నీ ప్రభుత్వమే స్వయంగా నిర్మిస్తోంది. కర్మాగారాలకు చెందిన గజం స్థలం కాదు కదా.. వాటికి చెందిన పూచిక పుల్ల కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఏకోశానా లేదు. కేవలం నిర్వహణ మాత్రమే.. అదీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు, నిర్వహణకు ముందుకొచ్చే సంస్థలకు లీజుకివ్వాలని సంకల్పించింది. ఇందులో తప్పేముంది? ఏదైనా ప్రభుత్వ స్థలం లేదా ఆస్తులున్నాయంటే దొడ్డి దారిన తన అనుయాయులకు కట్టబెట్టాలన్న ఆలోచన చంద్రబాబు నైజం. ఇదే రీతిలో చిత్తూరు, రేణిగుంట, కొవ్వూరు, జంపని సుగర్ ఫ్యాక్టరీలను తన అనుయాయులకు కట్టబెట్టిన చరిత్ర బాబుదే. ఇలా వేల కోట్ల విలువైన ఆస్తులను కట్టబెట్టారు. కానీ ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, వాటి ద్వారా రైతులకు, సంబంధిత వర్గాల వారికి మేలు చేయాలనే నిత్యం ఆలోచన చేస్తోంది. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. రామోజీకి మాత్రం కళ్లెదుట ఉన్న ఈ వాస్తవే లేవీ కనిపించవు. నిత్యం పైత్యపు రాతలతో కాలకూట విషం కక్కుతూనే ఉన్నారు.

చిక్కుముడులకు చెక్

- దశాబ్దాల తరబడి వేధించిన లక్షలాది భూ సమస్యలకు పరిష్కారం
- విజయవంతంగా కొనసాగుతున్న భూముల రీ సర్వే

ప్రతి గ్రామంలో నిత్యం భూ తగాదాలు.. ఏ కోర్టుకు వెళ్లినా దాదాపు సగం కేసులు భూ సమస్యలే. భూ పంపకాలు చేసుకోవాలన్నా, పిల్లల పెళ్లిళ్లు.. చదువుల కోసం విక్రయించాలన్నా, తుదకు దానమివ్వాలన్నా కూడా సమస్యే. ఈ సమస్యలన్నింటికీ ఒకే సమాధానం భూముల రీ సర్వే. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో జరిగింది. ఆ తర్వాత దేశంలోనే ఎవరూ అంత ధైర్యం చేయలేదు. కానీ సీఎం వైఎస్ జగన్ ఎంతో దూర దృష్టితో ఆలోచించి ఈ సాహసానికి పూనుకున్నారు. ఒక్క కలం పోటుతో రీ సర్వేకు ఆదేశించారు. వెరసి లక్షలాది మంది రైతుల సమస్యలు పరిష్కరిస్తూ వారి రాతలు తిరగరాస్తున్నారు.

సర్వే పూర్తయిన 2 వేల గ్రామాల్లో ప్రయోజనాలు

- 2 వేల గ్రామాల తుది ఆర్‌ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్)లు సిద్ధం
- 7.8 లక్షల మంది రైతులకు భూ హక్కు పత్రాలు జారీ
- హద్దుల్లో 25.8 లక్షల సర్వే రాళ్లు పాతారు
- 2 లక్షల మ్యుటేషన్లు, 4.3 లక్షల సర్వే సబ్ డివిజన్లు చేయడం ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం
- 1.08 లక్షల మంది రైతుల పేర్లు తొలిసారి రికార్డుల్లోకి ఎక్కాయి
- 2 వేల గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి
- 4 లక్షలకుపైగా సరిహద్దు వివాదాలు పరిష్కారం
- 18.3 లక్షల ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్ (ఎల్‌పీఎం) జారీ.. (సర్వే నంబర్లు)

బొల్లికొండ ఫణికుమార్, సాక్షి ప్రతినిధి : దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో జరుగుతున్న భూముల రీ సర్వేతో లక్షల సంఖ్యలో సమస్యలు పరిష్కారమవుతున్నాయి. భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు, మ్యుటేషన్లు, సబ్ డివిజన్లు, నిషేధిత ఆస్తులు, వారసత్వ అంశాలు వంటి ఎన్నో చిక్కు ముడులను విప్పుతూ రీ సర్వే సమాధానం చూపుతోంది. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాని వందలాది పనులను రీ సర్వే బృందాలు ప్రతి గ్రామంలో కొలిక్కి తెస్తున్నాయి. రీ సర్వే జరిగిన తీరు, రైతులకు కలిగిన ప్రయోజనాలను 'సాక్షి' బృందం గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కుర్నూతల, గారపాడు, యామర్రు, అనంతవరప్పాడు గ్రామాల్లో ప్రత్యక్షంగా పరిశీలించింది. ప్రతిచోటా భూ వివాదాలు, సమస్యలు పరిష్కారమైనట్లు స్పష్టమైంది. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం పేరుతో జరుగుతున్న రీ సర్వే తొలి దశలో 2 వేల గ్రామాల్లో పూర్తయింది. ఆ గ్రామాల్లో తాజా వివరాలతో డిజిటల్ రికార్డులు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి భూ కమతాన్ని కొలిచి అక్షాంశ, రేఖాంశాలతో హద్దులు నిర్ణయించారు. ఆ హద్దుల్లో ప్రభుత్వ ఖర్చులతోనే సర్వే రాళ్లు పాతారు. ప్రతి రైతుకు భూ హక్కు పత్రం ఇచ్చారు. వారి భూ కమతానికి సంబంధించి ఆధార్ మాదిరిగా ఒక విశిష్ట సంఖ్య (యునిక్ కోడ్) కేటాయించారు. పట్టాదార్ పాస్ పుస్తకంలోనే క్యూఆర్ కోడ్ ముద్రించారు. దాన్ని స్కాన్ చేసి భూమి వివరాలను ఎప్పుడైనా చూసుకునే అవకాశం కల్పించారు. ఇవన్నీ చేయడానికి ముందే రెవెన్యూ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేశారు.



వైఎస్సార్ జగనన్న భూరక్ష 2020 హద్దుల రాళ్లు



గారపాడు గ్రామ మ్యాప్



రీ సర్వే చేసి రైతు పొలంలో పాతిన సర్వే రాయి

ల్యాండ్ కన్వర్షన్ సమస్యకు పరిష్కారం



కుర్నూతల గ్రామానికి చెందిన దూపాటి శివనాగేంద్రం దంపతులకు సర్వే నంబర్ 151, 152లో 4 ఎకరాల పొలం ఉంది. వ్యవసాయ భూమిగా ఉన్న వారి భూమిని వ్యవసాయేతర భూమిగా (గజాల్లో) నమోదు చేయడంతో ఆ భూమి విలువ ఉన్న దాని కంటే చాలా ఎక్కువగా పెరిగిపోయింది. అదే సర్వే నంబర్‌లో ఉన్న మరో రైతు తన అవసరాల కోసం తన వాటా భూమిని వ్యవసాయేతర భూమిగా (ల్యాండ్ కన్వర్షన్) మార్చుకున్నారు. సబ్ డివిజన్ జరక్కపోవడంతో మొత్తం ఆ సర్వే నంబర్‌లోని భూమి అంతా వ్యవసాయేతర భూమిగా నమోదైంది. దీంతో మిగిలిన రైతులు తమ భూమిని వేరే వారికి రిజిస్ట్రేషన్ చేయాలంటే దాని విలువ ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బందికరంగా మారింది. రీ సర్వేలో సబ్ డివిజన్ జరిగి ప్రతి భూ కమతానికి ప్రత్యేకంగా ఎల్‌పీఎం నంబర్ ఇవ్వడంతో శివనాగేంద్రం కుటుంబంతోపాటు చాలా మంది రైతులకు మేలు జరిగింది.

కాలువ పోరంబోకుగా నమోదైన భూమికి విముక్తి



వట్టిచెరుకూరు మండలం గారపాడుకు చెందిన బొడ్డపాటి నర్సారెడ్డికి ఉన్న 3.3 ఎకరాలను కాలువ పోరంబోకు భూమిగా చూపుతూ నిషేధిత ఆస్తుల జాబితాలో పెట్టారు. సర్వే నంబర్ 115లో నర్సారెడ్డి భూమితోపాటు కాలువ పోరంబోకు భూమి కూడా ఉంది. కాలువ భూమి ప్రభుత్వ పోరంబోకు కావడం, ఆ సర్వే నంబర్‌లోని భూములు సబ్ డివిజన్ కాకపోవడంతో నర్సారెడ్డి భూమి 22 (ఏ)1 (బీ)లో నమోదైంది. రీ సర్వేలో ప్రతి భూమికి సబ్ డివిజన్ జరిగి నర్సారెడ్డి భూమికి ప్రత్యేకంగా ఎల్‌పీఎం నంబర్‌ను ఇచ్చి వెబ్‌ల్యాండ్–2లో నమోదు చేశారు. దీంతో నిషేధిత జాబితా నుంచి విముక్తి లభించింది.

50 ఏళ్ల సమస్యకు పరిష్కారం



వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడుకు చెందిన రాయపాటి ఇస్సాకుకు 0.37 సెంట్ల భూమి ఉంది. తన తండ్రి 50 ఏళ్ల క్రితం ఆ భూమిని కొనుగోలు చేశాడు. అప్పట్లో స్టాంప్ పేపర్ మీద ఈ భూమి కొన్నట్లు రాయించుకున్నారు. అప్పటి నుంచి వారి ఆధీనంలోనే ఆ భూమి ఉన్నా, రిజిస్టర్ కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో తెలియక అనేక సంవత్సరాలుగా అలాగే వదిలేశారు. రీ సర్వేలో సాదాబైనామా కేసుల పరిష్కారంలో భాగంగా రెవెన్యూ అధికారులు విచారణ జరిపి ఇస్సాకు పేరును అడంగల్‌లో నమోదు చేశారు. పట్టాదార్ పాస్‌బుక్ కూడా జారీ అయింది.

వారసత్వంగా వచ్చిన ఆస్తికి మ్యుటేషన్



వట్టిచెరుకూరు మండలం యామర్రు గ్రామానికి చెందిన యామర్తి వెంకట నాగదుర్గా శ్రీలక్ష్మికి వారసత్వంగా 75 సెంట్ల భూమి వచ్చింది. 50 ఏళ్ల నుంచి ఆమె కుటుంబం చేతిలోనే ఆ భూమి ఉంది. ఆమె తాత నరసింహారావు, ఆ తర్వాత ఆయన కొడుకు సీతారామాంజనేయుల నుంచి ఆమెకు భూమి వచ్చింది. కానీ దానికి సంబంధించి ఎటువంటి పత్రాలు లేవు. పాత రెవెన్యూ రికార్డుల్లో నరసింహారావు పేరు తప్ప ఇతర వివరాలు లేవు. అనారోగ్య కారణాలతో ఆ భూమిని అమ్ముకుందామని శ్రీలక్ష్మి తండ్రి ప్రయత్నిస్తే ఆన్‌లైన్‌లో ఎక్కలేదు కాబట్టి కుదరదన్నారు. రీ సర్వేలో విచారించి ఎవరి నుంచి అభ్యంతరాలు లేకపోవడం, భూమి వారి ఆధీనంలో ఉండడంతో ఇటీవలే ఆమె పేరుతో మ్యుటేషన్ చేశారు.

ఏపీ రీ సర్వే దేశానికి రోల్ మోడల్



దేశంలో వందేళ్ల తర్వాత ఏపీలో మాత్రమే జరుగుతున్న రీ సర్వే కార్యక్రమం విజయవంతమైంది. మన రీ సర్వేను ఇతర రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుంటున్నాయి. ఈ సర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీని వినియోగింటాం. రాష్ట్రంలోని మొత్తం 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికిగాను డ్రోన్లు, విమానాలతో ఇప్పటికి 1.06 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని సర్వే చేశాం. త్వరలో డ్రోన్, ఏరియల్ సర్వే పూర్తవుతుంది. 2 వేల గ్రామాల్లో అన్ని దశల రీ సర్వే పూర్తయి ఆ గ్రామాల ఆర్‌ఓఆర్‌లు సిద్ధమయ్యాయి. రీ సర్వే ప్రతి దశలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన లక్షలాది భూ సమస్యలు, వివాదాలు పరిష్కారమవుతున్నాయి. ఇప్పటి వరకు 23 వేలకుపైగా వివాదాలను మొబైల్ మెజిస్ట్రేట్ బృందాలు పరిష్కరించాయి. మ్యుటేషన్లు, సబ్ డివిజన్లు, కొత్త ఎంట్రీలు.. వంటివి లక్షల్లో జరుగుతున్నాయి. భావితరాలకు సైతం తమ భూముల గురించి తెలిసేలా డిజిటల్ రికార్డులు రూపొందుతున్నాయి. రీసర్వేలో వాటికి భద్రత ఏర్పడుతుంది. టాంపరింగ్‌కు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ స్థాయిలోనే భూముల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చాం.

– సిద్ధార్థ జైన్, కమిషనర్, సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డుల శాఖ

సెప్టెంబర్‌కు మరో 2 వేల గ్రామాల్లో రీ సర్వే

- అదే సమయానికి రాళ్ల పాతి.. భూ హక్కు పత్రాలు పంపిణీ
- సెప్టెంబర్ 15 లోగా గ్రామ సచివాలయాలు, ఆర్బీకే నిర్మాణాలు పూర్తి
- డిసెంబర్‌కు వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణం పూర్తి
- ఆర్థికేతర ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్లకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశం



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రెండో దశలో భూముల రీ సర్వే చేపట్టిన 2 వేల గ్రామాల్లో సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. అదే సమయానికి సరిహద్దు రాళ్లు పాతడంతో పాటు భూ హక్కు పత్రాలు కూడా పంపిణీ చేయాలన్నారు. జగనన్న భూ హక్కు–భూ రక్ష, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై శనివారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు అజేయ కల్లంతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత భూముల రీ సర్వేపై కలెక్టర్లతో సమీక్షిస్తూ.. జిల్లాల వారీ ప్రగతిని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రెండో దశ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఒక టైంలైన్‌ను పెట్టామని తెలిపారు. జూలై 31 నాటికి విలేజ్ సర్వేయర్ లాగిన్ డేటా ఎంట్రీ ప్రక్రియను, ఆగస్టు 31 నాటికి ఫైనల్ ఆర్‌ఓఆర్‌ను, పబ్లికేషన్‌ను కూడా పూర్తి చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 30 నాటికి రాళ్లు పాతడంతో పాటు భూ హక్కు పత్రాల పంపిణీని కూడా పూర్తి చేయాలని, అక్టోబర్ 15 నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని ఆదేశించారు. పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు కలెక్టర్, జేసీ స్థాయిలో పర్యవేక్షించాలన్నారు.

ఇప్పటికే నాలుగు లక్షల సబ్ డివిజన్లు

జిల్లాల వారీ భూ హక్కు, రెండో దశ భూ రీ సర్వే జరుగుతున్న విధానాన్ని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. రోజూ దీనిపై కలెక్టర్లతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 2 లక్షల మ్యుటేషన్లు, 4 లక్షల సబ్ డివిజన్లు జరిగాయని చెప్పారు. ఐదారు లక్షల సరిహద్దు వివాదాలు పరిష్కారం అయ్యాయని స్పష్టం చేశారు. అజేయ కల్లం మాట్లాడుతూ ఎస్ఆర్‌ఐలకు సంబంధించిన భూమి పత్రాలను డిజిటల్ రూపంలో పంపాలని సూచించారు. దానిపై స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్ స్పందిస్తూ.. భూ యజమానులైన ఎస్ఆర్‌ఐలకు పీడీఎఫ్ రూపంలో పంపుతామని చెప్పారు.

700కు పైగా గ్రామాల్లో ఆర్‌ఓఆర్ ప్రక్రియ పూర్తి

రాష్ట్ర సర్వే, సెటిల్మెంట్ శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ మాట్లాడుతూ గతంలో సర్వే రాళ్లను 13వ నోటిఫికేషన్ అయ్యాక పాతే వారని, ఇప్పుడు ఆర్‌ఓఆర్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, ఏక కాలంలోనే పాతాలని చెప్పామన్నారు. ఆ విధంగానే పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 700కు పైగా గ్రామాల్లో ఆర్‌ఓఆర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. సీఎంవో అదనపు కార్యదర్శి ముత్యాలరాజు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. అదనపు సీసీఎల్ఏ ఇంతియాజ్ భూముల రీ సర్వే జరుగుతున్న తీరును వివరించారు.

సెప్టెంబర్ నాటికి భవనాల నిర్మాణం పూర్తి

రాష్ట్రంలో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. ఇప్పటికే 6 వేల 84 గ్రామ సచివాలయాల భవనాలు పూర్తి కాగా, 1861 ఫినిషింగ్ స్థాయిలో, 825 రెండవ శ్లాబు స్థాయిలో, 523 రూఫ్ స్థాయిలో, 681 రూఫ్ లెయిడ్ స్థాయిలో ఉన్నాయని తెలిపారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి ఇప్పటికే 3 వేల 609 భవనాలు పూర్తి కాగా, 1100 బేస్‌మెంట్ స్థాయిలో, 966 రూఫ్ స్థాయిలో ఉన్నాయని వివరించారు. వీడియో లింక్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ 8,321 వైఎస్సార్ హెల్త్ క్లినిక్స్ భవనాల్లో 2,246 ఈ నెలాఖరులోగా పూర్తవుతాయని తెలిపారు. 632 బిలో బేస్మెంట్ లెవెల్, 1571 బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం కింద వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సీఎస్ డా.జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆర్థికేతర అవసరాలకు సంబంధించిన అంశాలను సత్వరం పరిష్కరించాలన్నారు. సీఎంవో పీఎంయూ డిప్యూటీ కలెక్టర్ భవాని శంకర్ మాట్లాడుతూ గత మే నెలలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటి వరకు 74 వేల 168 ఫిర్యాదులు రాగా, వాటిలో 53 వేల వరకు పరిష్కారం అయ్యాయని చెప్పారు.70 శాతం వరకు ఫిర్యాదులు రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఇంధన, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం శాఖలకు సంబంధించినవే ఉన్నాయన్నారు.

ఓటర్లను 'చంపేస్తున్న' టీడీపీ

బతికున్న ఓటర్లు చనిపోయినట్లుగా తప్పుడు ఫిర్యాదు

- కాకినాడ జిల్లాలో వేలాది మందిపై ఫిర్యాదు
- గ్రామాల్లో బూత్ లెవల్ అధికారుల విచారణ
- ఫిర్యాదులో పేర్కొన్న వారిలో 90 శాతం మంది బతికే ఉన్నట్లు నిర్ధారణ
- నకిలీ ఓటర్లపైనా టీడీపీ ఫేక్ ఫిర్యాదు
- విదేశాల్లో చదువుకుంటున్న వారివీ ఫేక్ ఓట్లని ఆరోపణ
- టీడీపీ తీరుపై ప్రజల ఆగ్రహం.. చర్యలు తీసుకోవాలని డిమాండ్


బూత్ లెవల్ అధికారులకు సూచనలు ఇస్తున్న ఎన్నికల అధికారి సుబ్బారావు

పిఠాపురం: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా కాకినాడ జిల్లాలో తమ అనుచరులకు భర్తలు బతికుండగానే వితంతు పింఛన్లు ఇప్పించారు ఇక్కడి టీడీపీ నేతలు కొందరు. ఇప్పుడు బతికున్న ఓటర్లను చనిపోయినట్లుగా చిత్రీకరిస్తున్నారు. టీడీపీ ఫిర్యాదుతో అధికారులు విచారణ చేపట్టగా, దాదాపు అందరూ జీవించే ఉన్నట్టు వెల్లడైంది. టీడీపీ తీరుపై జిల్లా వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. జిల్లాలోని కొందరి పేర్లు, వారి ఓటరు నంబరు ఇతర వివరాలు ఇచ్చి, వారు చనిపోయారని, ఓట్లను తొలగించాలని టీడీపీ ఎలక్టోరల్ కోఆర్డినేటర్ కోనేరు సురేష్ పేరుతో రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు అందింది. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ వేలాది నకిలీ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు ఉన్నట్టుగా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ ఎలక్టోరల్ సెల్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి విచారణ చేసి వీటిని గుర్తించినట్లు అందులో తెలిపారు. దీనిపై ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించింది. బూత్ లెవల్ అధికారులు నాలుగు రోజులుగా గ్రామాల్లో విచారణ చేపట్టారు. టీడీపీ నేతలు చనిపోయారని చెబుతున్న వారిలో 90 శాతానికి పైగా ఓటర్లు బతికే ఉన్నారని గుర్తించారు. విదేశాలకు వెళ్లి చదువుకుంటున్న విద్యార్థుల ఓట్లను డబుల్ ఎంట్రీలని, ఫేక్ ఓట్లని టీడీపీ ఫిర్యాదు చేయడం గమనార్హం.

మచ్చుకు కొన్ని ఉదాహరణలు..

టీడీపీ ఫిర్యాదు తప్పుడుది అనడానికి మచ్చుకు కొన్ని ఉదాహరణలు ఇవి. పిఠాపురం నియోజకవర్గం కొత్తపల్లి మండలం కొత్తపల్లి బూత్ నంబరు 206లో ఓటరు కార్డు నంబరు వైఓయూ 1794924 మామిడాల వెంకటరమణ, వైఓయూ 0130591 వి.బుల్లి అప్పారావు, వైఓయూ 1791920 చోడిశెట్టి మాణిక్యం, వైఓయూ 1791805 సానా సీతారాముడు చనిపోయినట్లుగా టీడీపీ ఫిర్యాదులో పేర్కొన్నారు. వాస్తవానికి వారంతా జీవించే ఉన్నారు. అధికారులు వారి ఇంటికి వెళ్లగా... వారే సమాధానాలిచ్చారు. ఈ విచారణకు అధికారులు రోజుల తరబడి సమయాన్ని కేటాయిస్తున్నారు. దీని వల్ల అధికారుల విలువైన సమయంతో పాటు ప్రజా ధనమూ వృథా అవుతోంది.

విచారణ జరుపుతున్నాం

చనిపోయిన వారివి, నకిలీ ఓట్లు ఉన్నట్లు టీడీపీ ఎలక్టోరల్ సెల్ నుంచి ఎన్నికల కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదు మాకు పంపించారు. దానిపై గ్రామాల్లో విచారణ చేయిస్తున్నాం. నకిలీలు, చనిపోయిన వారు ఉంటే వాటిని తొలగిస్తాం. లేకపోతే యథావిధిగా ఉంటాయి. ఎవరో ఫిర్యాదు ఇచ్చినంత మాత్రాన ఎవరి ఓటు హక్కు పోదు. పూర్తిగా విచారణ చేసే ఎన్నికల కమిషన్‌కు పంపుతాం.

– కె.సుబ్బారావు, ఎన్నికల ఓటరు జాబితా నమోదు అధికారి, పిఠాపురం నియోజకవర్గం

నేను చనిపోవడం ఏమిటి?



కొత్తపల్లి బూత్ నంబరు 206లో నాకు ఓటు ఉంది. 40 ఏళ్లుగా ఓటు వేస్తున్నా. నేను చనిపోయానని, ఓటు తొలగించాలంటూ ఎవరో ఫిర్యాదు చేశారని అధికారులు వచ్చి అడిగారు. అసలు నేను చనిపోవడమేమిటో నాకు అర్థం కాలేదు. ఇలాంటి ఫిర్యాదులు ఇచ్చే వారిపై చర్యలు తీసుకోవాలి.

– మామిడాల వెంకట రమణ

క్రిమినల్ చర్యలు తీసుకోవాలి



కొత్తపల్లి బూత్ నంబరు 206లో నాకు ఓటు ఉంది. 50 ఏళ్లుగా ఓటు వేస్తున్నా. ఇంతకు ముందు టీడీపీ వారెవరూ మా ఇంటికి వచ్చి విచారణ చేయలేదు. ఇప్పుడు అధికారులు వచ్చి మీరు ఉన్నారా.. అని అడుగుతున్నారు. నేను బతికే ఉన్నానని చెప్పుకోవాల్సి వచ్చింది. తప్పుడు ఫిర్యాదులు ఇచ్చిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

– సానా సీతారాముడు

నేను ఆరోగ్యంగానే ఉన్నా



నాకు 86 సంవత్సరాలు. ఇప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నాను. కొత్తపల్లి బూత్ నంబరు 206లో 60 ఏళ్లుగా ఓటు వేస్తున్నా. అసలు నేను ఎక్కడ ఉంటానో ఎలా ఉంటానో కూడా తెలియకుండా ఎవరో ఫిర్యాదు చేయడం ఏమిటి? ఆరోగ్యంగా ఉన్న వారిని చంపేస్తారా? అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

– చోడిశెట్టి మాణిక్యం

'తమ్ముళ్లే' ఆ గంజాయి బాబులు!

- ముదిగుబ్బ వద్ద హల్‌చల్ చేసిన యువకులు టీడీపీ మద్దతుదారులే
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే స్టిక్కర్‌తో అరాచకం
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రాప్తాడు ఎమ్మెల్యేపై బురదజల్లేందుకు ఇది 'పరిటాల' పనేనని విమర్శలు


ఫేస్‌బుక్‌లో కార్తీక్ అప్‌లోడ్ చేసిన పరిటాల శ్రీరామ్ ఫొటో


పోలీసుల అదుపులో కార్తీక్, అతని స్నేహితులు

సాక్షి, పుట్టపర్తి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక.. ఎన్నికల్లో ప్రత్యక్షంగా ఎదుర్కొనే దమ్ములేక టీడీపీ నేతలు విష సంస్కృతికి తెరలేపారు. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బలో గంజాయి సేవించి హల్‌చల్ చేసిన యువకులు టీడీపీ కార్యకర్తలు అయినప్పటికీ వారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అనుచరులని తప్పుడు ప్రచారం చేస్తూ బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. రాప్తాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల సునీత కుమారుడు శ్రీరామ్‌కు సన్నిహితంగా ఉండే కార్తీక్.. ఈ నెల 23న తన స్నేహితులతో కలిసి గంజాయి సేవించి వాహనాలతో రోడ్లపై హడావుడి చేశారు. అడ్డొచ్చిన వాహనాలను ఢీకొట్టారు. ఎదురు మాట్లాడిన వ్యక్తిని చితకబాదారు. పోలీసులు పట్టుకుంటే 'వైఎస్సార్‌సీపీ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి' స్టిక్కర్ చూపించారు. తాము చేసిన అరాచకాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపైకి నెట్టేందుకే ఈ స్టిక్కర్ చూపించినట్లు తెలుస్తోంది.

బురద జల్లేందుకే..

నిజానికి.. 2019 ఎన్నికల్లో రాప్తాడు నుంచి టీడీపీ తరఫున పోటీచేసి ఘోరంగా ఓడిపోయిన పరిటాల శ్రీరామ్.. రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేక ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై బురదజల్లేందుకు ఆకతాయిలను రోడ్లపై వదిలినట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. గంజాయి మత్తులో వీరంగం చేయడంతో పాటు అధికార పార్టీ నేతలను లాగాలని చూడటం తెలుగు తమ్ముళ్లకు సరికాదని వైఎస్సార్‌సీపీ శ్రేణులు సోషల్ మీడియాలో కౌంటర్ ఇచ్చాయి. ఇక ముదిగుబ్బ పోలీసుల అదుపులో ఉన్న కార్తీక్ గురించి వైఎస్సార్‌సీపీ నేతలు ఆరా తీయగా పరిటాల శ్రీరామ్‌కు అత్యంత సన్నిహితుడిగా తేలింది. అదేవిధంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో దిగిన అతని ఫొటోలూ సేకరించారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి: నారా లోకేశ్

ఓజిలి(తిరుపతి జిల్లా): విభజన అనంతరం రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అభివృద్ధి పథంలో నడిపారని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. యువగళం పాదయాత్ర శనివారం వెంకటగిరి నియోజకవర్గం నుంచి సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం వజ్జవారిపాళెం గ్రామానికి చేరింది. నియోజకవర్గంలోని చర్చి పాస్టర్లతో లోకేశ్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2014లో లోటు బడ్జెట్‌లో ఉన్నా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు. చంద్రబాబు హయాంలో హిందు, ముస్లిం, క్రైస్తవ సోదరులకు వారివారి పండుగలకు కానుకలు అందజేశారని, అదే విధంగా రాయితీ కింద వివిధ పథకాలు అమలుచేశారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలు అన్నీ రద్దు చేశారని, అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. అనంతరం పాదయాత్ర తిరుమలపూడి, మాచవరం, ముమ్మయ్యపాళెం, నాయుడుపేట మండలం కోనేటిరాజుపాళెం మీదుగా మేనకూరు వద్ద ముగిసింది. నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెలవల సుబ్రమణ్యం, పరసా వెంకటరత్నం, పారిశ్రామికవేత్త గంగప్రసాద్ పాల్గొన్నారు.

నాటా వేడుకలకు వేళాయె!

- అమెరికా చరిత్రలోనే అతిపెద్ద తెలుగు ప్రపంచ మహాసభలకు సన్నాహాలు
- 30 నుంచి జూలై 2 వరకు ఘనంగా వేడుకలు
- ముస్తాబవుతున్న డల్లాస్‌లోని కన్వెన్షన్ సెంటర్
- తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న వివిధ రంగాల ప్రముఖులు
- తెలుగు కళలు, సంస్కృతి ఉట్టిపడేలా సంబరాలు
- హాజరు కానున్న 20 వేల మంది ప్రవాసాంధ్రులు



సాక్షి, అమరావతి: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాటా) మహాసభలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల రెండు వరకు అమెరికాలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద తెలుగు మహాసభలకు టెక్సాస్‌లోని డల్లాస్‌లో ఉన్న కన్వెన్షన్ సెంటర్ వేదికవుతోంది. 'సాంస్కృతిక వికాసమే నాటా మాట.. సమాజసేవే నాటా బాట' అనే నినాదంతో ఇప్పటివరకు ఆ సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించింది. నాటా సభలకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారు. ఇందులో వంద మందికి పైగా రాజకీయ, సినీ, అధికార ప్రముఖులు ఉంటారని సమాచారం. ఈ సభల్లో దాదాపు 20 వేల మంది వరకు ప్రవాసాంధ్రులు పాల్గొననున్నారు. తెలుగు కళలు, సంస్కృతి ఉట్టిపడేలా సంబరాలు నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు సంబంధించి ఏరోజుకారోజు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇందుకు నాటా అధ్యక్షుడు డాక్టర్ కొరసపాటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల నుంచి కళా ప్రదర్శనల వరకు, అవార్డుల నుంచి ఆతిథ్యం వరకు, స్వాగతాల నుంచి భోజనాల వరకు పలు కమిటీల సభ్యులు, వలంటీర్లు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వచ్చిన అతిథులను ఆకట్టుకునేలా మూడురోజుల పాటు వినూత్న కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

కరోనా తర్వాత సుదీర్ఘ కాలం తర్వాత నాటా తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని అంగరంగ వైభవంగా నిర్వహించేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలకు హాజరయ్యేందుకు ప్రవాసాంధ్రులు భారీగా నమోదు చేసుకుంటున్నారు. అమెరికా తెలుగు సంఘాల చరిత్రలోనే అతిపెద్ద తెలుగు మహాసభలుగా ఇవి మిగిలిపోనున్నాయని నిర్వాహకులు అంటున్నారు. ప్రవాసాంధ్రులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి ఒక్క కుటుంబం అనే భావన తీసుకురావడమే ప్రపంచ తెలుగు మహాసభల వెనుక ఉన్న ఉద్దేశమని చెబుతున్నారు. భావి తరాలకు ఘనమైన తెలుగు వారసత్వాన్ని అందించడం, పుట్టిన నేలకు తమవంతు సహాయం చేయడం, కొత్త తరానికి స్ఫూర్తిదాయక సందేశం ఇవ్వడమే నాటా ముందున్న లక్ష్యాలు. కరోనా తర్వాత నిర్వహిస్తుండటంతో ఎక్కడా రాజీ పడకుండా.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమాల్లో అత్యున్నత సాంకేతికత, వచ్చిన అతిథులకు అత్యుత్తమ హోటళ్లలో వసతి, రాకపోకలకు అధునాతన రవాణా సౌకర్యం, రుచికరమైన భోజనం, మరిచిపోలేని విధంగా కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

అందరం కలిసికట్టుగా విజయవంతం చేస్తాం..



సమస్త సదుపాయాలు ఉన్న డల్లాస్‌లోని కన్వెన్షన్ సెంటర్‌ను నాటా మహాసభలకు ఎంపిక చేశాం. అందరం కలిసికట్టుగా నాటా సభలను విజయవంతం చేస్తాం. తొలిరోజు ఈ నెల 30న కన్వెన్షన్ సెంటర్‌లోని గ్రాండ్ లాబీలో స్వాగత కార్యక్రమంతో నాటా వేడుకలు ప్రారంభమవుతాయి. ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ సంగీత విభావరి ఉంటుంది. వివిధ రంగాల ప్రముఖులకు నాటా అవార్డులు అందజేస్తాం. రెండో రోజు జూలై 1న తెలుగుదనం ఉట్టిపడేలా కళాప్రదర్శనలు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత విభావరి, శ్రీశ్రీ రవిశంకర్‌తో మాటా ముచ్చట ఉంటాయి. జూలై 2న తిరు టీటీడీ వేద పండితులతో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తాం. ఆ తర్వాత రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్‌తో సంగీత కార్యక్రమం ఉంటుంది. నాటా సాహిత్య వేదిక, ఉమెన్, యూత్ ఈవెంట్స్, వాలీబాల్, టెన్నిస్, క్రికెట్, చెస్ తదితర క్రీడా పోటీలు కూడా ఉంటాయి. అతిథుల కోసం ప్రత్యేక ఎగ్జిబిషన్, ఫుడ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. నాటా ఉమెన్స్ ఫోరం ఆధ్వర్యంలో సాగను చూడతరమా?, మహిళపలుకు, మహిళా పరివర్తన కార్యక్రమాలు నిర్వహిస్తాం. రెండు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులతో ముఖాముఖి చర్చలు ఉంటాయి. నాటా మహాసభలకు ప్రముఖ హీరోలు, హీరోయిన్లు వస్తున్నారు. కన్వెన్షన్ విజయవంతం కోసం అమెరికాలోని ప్రతి రాష్ట్రంలో కన్వెన్షన్ కింగ్ ఆఫ్ డిన్నర్స్ ఏర్పాటు చేస్తున్నాం. తెలుగు రాష్ట్రాలకు, ప్రవాసాంధ్రులకు వారధిగా నాటా మహాసభలు ఉండనున్నాయి.

– డాక్టర్ కొరసపాటి శ్రీధర్ రెడ్డి, నాటా అధ్యక్షుడు

అత్తను నరికిన అల్లుడు

- అక్కడికక్కడే మృతి చెందిన అత్త
- వేగంగా బైక్ నడిపి తప్పించుకున్న మామ
- విజయవాడలో ఘాతుకం


నాగమణి (ఫైల్)

చిట్టినగర్ (విజయవాడ పశ్చిమ): అత్తను ఆమె అల్లుడే కత్తితో దారుణంగా నరికి చంపాడు. ఈ ఘటన విజయవాడ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని నైనవరం ఫ్లై ఓవర్‌పై శనివారం రాత్రి చోటుచేసుకుంది. మామను కూడా చంపేందుకు ప్రయత్నించగా.. వేగంగా బైక్ నడిపి తప్పించుకోగలిగాడు. ఈ ఘటన వివరాలు... ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వైఎస్సార్ కాలనీకి చెందిన గోగుల నాగమణి (50), గురుస్వామి భార్యాభర్తలు. వీరికి ముగ్గురు సంతానం కాగా, రెండో కుమార్తె లలితను ఏకలవ్యనగర్‌కు చెందిన కుంభా రాజేశ్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొంతకాలంగా రాజేశ్, లలిత మధ్య గొడవలు జరగడంతో పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా పెట్టారు. అప్పటి నుంచి లలిత పుట్టింట్లోనే ఉంటోంది. విడాకుల కోసం కోర్టులో దరఖాస్తు చేసుకోగా.. కేసు చివరి దశలో ఉంది. ఈ క్రమంలో రాజేశ్ తన అత్త, మామలను చంపేందుకు ప్లాన్ చేశాడు.

కాలనీ నుంచే అత్తమామలను వెంబడించి..

శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో వైఎస్సార్ కాలనీ నుంచి సాయిరాం థియేటర్ వద్ద ఉంటున్న పెద్ద కుమార్తె ఇంటికి నాగమణి, గురుస్వామి బైక్‌పై బయలుదేరారు. వీరి బైక్‌ను ఇంటి నుంచే రాజేశ్ మరో వ్యక్తితో కలిసి మరో ద్విచక్ర వాహనంపై వెంబడించాడు. నైనవరం ఫ్లై ఓవర్ మధ్యన ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ వద్దకు వచ్చేసరికి బైక్ వెనుక కూర్చున్న రాజేశ్ అత్త నాగమణిపై కత్తితో వేటు వేశాడు. భుజంపై కత్తి వేటుపడగా.. నాగమణి పెద్దగా కేకలు వేస్తూ కిందపడిపోయింది. దీంతో ఆమె మెడపై కత్తితో నరికాడు. అదే సమయంలో బైక్‌పై ఉన్న గురుస్వామి భయంతో వేగంగా అక్కడి నుంచి వెళ్లి తప్పించుకున్నాడు. కాగా, రక్తం మడుగులో పడి ఉన్న నాగమణి కొద్దిసేపు గాయాలతో విలవిల్లాడింది. ఆమె ఘటనాస్థలంలోనే మృతిచెందింది. నాగమణి కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఫ్లై ఓవర్‌కు మూడు వైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. కొత్తపేట సీఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాలే హత్యకు కారణమని పోలీసులు తేల్చారు. నిందితుడు రాజేశ్, అతడికి సహకరించిన వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా...

బహుజన ఉద్యమంతో సత్ఫలితాలు

1,000వ రోజు దీక్షలో బహుజన నాయకులు


రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: పేద ప్రజల హక్కుల సాధన కోసం చేస్తున్న బహుజన పరిరక్షణ సమితి ఉద్యమం సత్ఫలితాలు సాధిస్తుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 1,000వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో హక్కుల కోసం పోరాటం చేసే తమకు ప్రభుత్వం స్వేచ్ఛను ఇచ్చిన కారణంగానే నేడు తమ విజయం సాధ్యమైందన్నారు. గతంలో చంద్రబాబు ఉద్యమాలను అణిచివేసి బహుజనులను అణగదొక్కేవాడన్నారు. 1,000 రోజుల పాటు ఆకలి దప్పులకు ఓర్చి తాము పోరాటం చేస్తుంటే.. కనీసం తొంగి చూడని పార్టీలు కుల వాదానికి కొమ్ముకాసి తమను ఇబ్బందులకు గురిచేశాయని చెప్పారు. ప్యాకేజీలు తీసుకొని బహుజనులకు అన్యాయం చేయాలని చూసిన పవన్ కళ్యాణ్‌కు తగిన శాస్తి చేస్తామని హెచ్చరించారు. రాజధాని పేరుతో బాబు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకొచ్చి ఆయనను కటకటాల్లోకి నెట్టడం ఖాయమన్నారు. కాగా, కులవాదులు, బాబు అండ్ కో వైఖరిని నిరసిస్తూ బహుజన పరిరక్షణ సమితి నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. 1,000 రోజులు విజయవంతంగా పూర్తిచేసిన సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. మాదిగాని గురునాథం, ఇందుపల్లి సుభాషిణి, పెరికే వరప్రసాద్, బేతపూడి సాంబయ్య, ఈపూరి ఆదాం, పల్లె బాబు, కారుమూరి పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పొత్తులపై బీజేపీది పాత విధానమే


- వైఎస్సార్‌సీపీ, టీడీపీకి సమదూరమే బీజేపీ విధానం
- మోదీ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతున్నాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పొత్తులపై బీజేపీది పాత విధానమేనని, అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి రెండింటికీ సమదూరం పాటించాలన్న విధానానికే ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పారు. ఆయన శనివారం విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విలేకరులు పొత్తులపై ప్రశ్నించగా పాత విధానాన్నే కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. 'బీజేపీతో పొత్తు గురించి చంద్రబాబు, ఆ పార్టీ అధికార ప్రతినిధులు ఎవరూ ఏమీ మాట్లాడలేదు. చంద్రబాబు మా పార్టీ పెద్దలను కలిసిన తర్వాత దాని మీద ఒక్క మాట మాట్లాడలేదు. వీటిపై మనమే ఆలోచించుకుంటున్నాం. రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ ప్రభుత్వం రావాలనే లక్ష్యంతోనే బీజేపీ పనిచేస్తుంది' అని చెప్పారు. నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన సేవ, సుపరిపాలన, సంక్షేమాన్ని వివిధ కార్యక్రమాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. గత నెల 30వ తేదీ నుంచి ఇరవై జిల్లాల్లో బహిరంగ సభలు, 26 చోట్ల వివిధ వర్గాలతో ఇష్టాగోష్టి సమావేశాలు నిర్వహించామన్నారు. రాష్ట్రానికి కేంద్రం చేసిన సాయాన్ని వివరిస్తూ పుస్తకాలు, కరపత్రాలు పంపిణీ చేసినట్టు వివరించారు. కేంద్ర పథకాలపై మరింత విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. మోదీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమన్నారు. మోదీ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని, ఏపీలో కూడా కమలం వికసిస్తుందనే విశ్వాసంతో ఉన్నామని చెప్పారు.

గ్రూపు రాజకీయాలు ఆపండి

జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్



సాక్షి, అమలాపురం/మలికిపురం: 'పార్టీ నేతలు గ్రూపు రాజకీయాలు ఆపాలి. ఒకరి మీద మరొకరు ఆధిపత్యం సాధించడం మాని పార్టీ బలోపేతానికి ప్రాధాన్యం ఇవ్వండి. వర్గాల పోరులో పడి పార్టీని కిందకు లాగొద్దు' అని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. వారాహి యాత్రలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం దిండి రిసార్ట్స్‌లో శనివారం ఆయన పి.గన్నవరం నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. 'గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని చోట్లా ఓడిపోతే ఒక్క రాజోలు మాత్రమే గెలిచాం. చీకట్లో ఉన్న జనసేన పార్టీకి రాజోలు వెలుగునిచ్చింది. ఆ నియోజకవర్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ క్యాడర్ పని చేయాలి' అని పిలుపునిచ్చారు. కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడిని హత్య చేస్తే చట్టాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వర్షం వల్ల సాయంత్రం మలికిపురం సెంటర్‌లో నిర్వహించాల్సిన బహిరంగ సభను రద్దు చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

టీడీపీ నేత లోకేశ్‌కు మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ సవాల్



నెల్లూరు(దర్గామిట్ట): యువగళం పాదయాత్ర పేరుతో టీడీపీ నేత నారా లోకేశ్ విహారయాత్ర చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాలో అభివృద్ధి జరగలేదని ఆరోపిస్తున్న లోకేశ్.. బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. శనివారం నెల్లూరులో అనిల్‌కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తే.. లోకేశ్ సాయంత్రపు వేళల్లో విహారయాత్ర చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు నెల్లూరు, సంగం బ్యారేజీలను పట్టించుకోలేదన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత.. వాటిని దిగ్విజయంగా పూర్తి చేశారని చెప్పారు. అంతేకాకుండా టీడీపీ హయాంలో కోట్లాది రూపాయలతో హైలెవల్ కాలువకు వేసిన టెండర్లకు.. రివర్స్ టెండర్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి రూ.40 కోట్లు ఆదా అయ్యాయని తెలిపారు. అలాగే సోమశిల ఉత్తర కాలువ నీటి విడుదల సామర్థ్యాన్ని రెట్టింపు చేసి రాళ్లపాడు ప్రాజెక్ట్ వరకు నీళ్లందించేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.కోట్లు విలువైన పనులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన పనులను సీఎం జగన్ మంజూరు చేశారని చెప్పారు. మంత్రిగా ఉన్నప్పుడు సంగం బ్యారేజీ గుర్తుకు రాలేదా అని ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. వెంకటగిరి నియోజకవర్గంలోని ఆల్తూరుపాడు ఇరిగేషన్ పనులు గత ప్రభుత్వంలో టెండర్లు పిలిస్తే.. తాము రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వానికి రూ.కోట్లు ఆదా చేశామన్నారు. ఆ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను ఎవరు బెదిరించారో? ఎవరు ఇబ్బంది పెట్టారో? అక్కడి రైతులను ఎవరినడిగినా చెబుతారన్నారు. పనులు అడ్డుకున్నది మీరు కాదా? అని ఆనం రామనారాయణరెడ్డిని ప్రశ్నించారు. ఆయన ఎక్కడి నుంచి పోటీ చేసినా ఓటమి ఖాయమన్నారు.

ఆరు నెలల్లో అధికారంలోకి వస్తాం.. పోలీసుల సంగతి చూస్తాం

టీడీపీ బస్సు యాత్రలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అనుచిత వ్యాఖ్యలు



నాతవరం(అనకాపల్లి జిల్లా): మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మరోసారి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. టీడీపీ బస్సుయాత్రలో భాగంగా శనివారం అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డి.యర్రవరంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ 'మరో ఆరు నెలల్లో టీడీపీ అధికారంలోకి వస్తుంది. చంద్రబాబు సీఎం అవుతారు. అప్పుడు పోలీసుల సంగతి చూస్తాం. పోలీసులూ ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయండి. మీ పేర్లు రాసుకున్నాం. ఎవరినీ వదిలిపెట్టం. రోడ్లపై వాహనాలు ఆపి దండుకుంటున్నారు కదా.. అలా చేసుకోండి. ప్రజాస్వామ్యంలో తప్పులు చేస్తే ప్రశ్నించే హక్కు రాజ్యాంగంలో కల్పించారు. ఇలా మాట్లాడితే గతంలో నాపై పోలీసులు కేసులు పెట్టారు. మళ్లీ కేసులు పెట్టుకోండి భయపడేది లేదు. వైఎస్సార్‌సీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక వాళ్లు ఎక్కడ దాక్కున్నా బయటకు లాగుతాం ...' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాండవ ప్రాజెక్టు ప్రధాన గేట్లు లీకై నీరు వృథాగా పోతున్నా మరమ్మతులు చేయలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. చింతపల్లి సమీపంలో విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అది పూర్తయితే తాండవ రిజర్వాయరులోకి నీరు రాదని, ప్రాజెక్టు ఎండిపోతుందన్నారు. మాజీ స్పీకర్ ప్రతిభ భారతి, మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, కేఎస్ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు పాల్గొన్నారు.

సింహాద్రి నాలుగో యూనిట్‌లో విద్యుదుత్పత్తి నిలిపివేత



పరవాడ: అనకాపల్లి జిల్లా పరవాడ సమీపంలోని సింహాద్రి ఎన్టీపీసీలో 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగో యూనిట్‌లో శనివారం తెల్లవారుజాము ఒంటి గంట సమయంలో విద్యుదుత్పత్తిని తాత్కాలికంగా (రిజర్వ్ షట్ డౌన్) నిలిపివేశారు. విద్యుదుత్పత్తికి తగినంత డిమాండ్ లేని కారణంగా నాలుగో యూనిట్‌ను రిజర్వ్ షట్ డౌన్ చేశారు. గత నెలలోనూ విద్యుత్ ఉత్పత్తికి తగినంత డిమాండ్ లేని కారణంగా పలు పర్యాయాలు వివిధ యూనిట్లను తాత్కాలిక షట్ డౌన్ చేసిన సందర్భాలున్నాయి. అవసరాన్ని బట్టి 4వ యూనిట్‌ను పునరుద్ధరిస్తామని ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం 1, 2, 3 యూనిట్లు యథావిధిగా పనిచేస్తున్నాయి.

> న్యాయము జరిగించుట వలన రాజు దేశమునకు
> క్షేమము కలుగజేయును; లంచములు
> పుచ్చుకొనువాడు దేశమును పాడుచేయును.
> – క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** శు.సప్తమి రా.8.21 వరకు, తదుపరి అష్టమి, **నక్షత్రం:** పుబ్బ ఉ.7.24 వరకు, తదుపరి ఉత్తర, **వర్జ్యం:** ప.3.15 నుండి 4.57 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.48 నుండి 5.40 వరకు, **అమృతఘడియలు:** రా.1.41 నుండి 2.34 వరకు.

సూర్యోదయం : 5.31
సూర్యాస్తమయం : 6.34
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

నితీశ్ కుమార్ (బిహార్ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

మీటింగ్ అయ్యాక, మీటింగ్‌కి వచ్చిన సీఎంలు, సీనియర్ లీడర్లు వెళ్లిపోయాక... కాన్ఫరెన్స్ హాల్‌లో నేను, తేజస్వి మిగిలాం.

"ఏమైనా తిన్నారా?" అన్నాడు తేజస్వి!!

"ఎందుకలా అడిగావ్ తేజా?!" అన్నాను, నవ్వుతూ.

"రెండ్రోజులు తినకపోయినా మీ చిరునవ్వులోని కాంతిని మీరు ఏమాత్రం తగ్గనివ్వరు. అందుకే అడిగాను.." అన్నాడు.

మనసుకు దగ్గరైన వాళ్లే మనిషిలోని అలసటను కనిపెట్టగలరు.

"మీటింగ్ బాగా జరిగినట్లేనా?" అన్నాను.

"గ్రాండ్ సక్సెస్ నితీశ్‌జీ. మిగిలిందిక గ్రాండ్ విక్టరీ.." అన్నాడు!

ఆ 33 ఏళ్ల యువనేత అలా అంటున్నప్పుడు బిహార్ ఉప ముఖ్యమంత్రిలా లేడు. భావి భారత ఉప ప్రధాని ఇతడే అనిపించేలా ఉన్నాడు!

"కానీ తేజా! గ్రాండ్ విక్టరీకి ఓట్ల లెక్క, సీట్ల లెక్క ఉంటుంది. గ్రాండ్ సక్సెస్‌కు ఏం లెక్క ఉంటుంది చెప్పు?" అన్నాను.



తేజస్వి నవ్వాడు.

"మమతాజీ పిలిస్తే కోల్‌కతాకు, కేజ్రీవాల్ పిలుపునిస్తే ఢిల్లీకి, స్టాలిన్ రమ్మంటే చెన్నైకి, పవార్ సయ్యంటే ముంబైకి, కేసీఆర్ స్వాగత తోరణాలు కడితే హైదరాబాద్‌కి, ఏచూరి, డి. రాజా కలిసి శంఖం పూరిస్తే దేశంలో ఏదో ఒక మూలకు.. ఇన్ని పార్టీల వాళ్లు వెళ్లేవారా? కానీ మీరు ఆహ్వానిస్తే పట్నాకు వచ్చారు. ఒకరంటే ఒకరికి పడకున్నా ఒకే వేదిక మీదకు వచ్చారు. గ్రాండ్ సక్సెస్‌కు ఇంకేం లెక్క కావాలి నితీశ్‌జీ..!" అన్నాడు.

"కానీ ఒక స్నేహశీలి, ఒక అజాతశత్రువు మీటింగ్‌కు రాకపోవడం మన సక్సెస్ లెక్కకు శేషాన్ని మిగిల్చినట్లు కాదా తేజా?!" అన్నాను.

"మీరంటున్నది ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ గురించే కనుకైతే.. మన సక్సెస్ లెక్కకు ఆయన ఒక శేషంగా మిగిలిపోవడమే మంచిది నితీశ్‌జీ. పట్నాయక్ నుంచి మనం గొప్ప సమాఖ్య స్ఫూర్తిని పొందగలం కానీ, మోదీకి వ్యతిరేకంగా చిన్న నినాదాన్ని కూడా ఆశించలేం..." అన్నాడు తేజస్వి. అలా అన్నాక.. "ఒక్కక్షణం.." అని కాన్ఫరెన్స్ హాల్ నుంచి బయటికి వెళ్లాడు.

పట్నాయక్‌ను మీటింగ్‌కి పిలిచేందుకు మే 9న నేను భువనేశ్వర్ వెళ్లినప్పుడు మా మధ్య సుదీర్ఘ సంభాషణే జరిగింది.

"నితీశ్‌జీ! ఒకటి గమనించండి. నేను బీజేపీకి వ్యతిరేకమే కానీ, మోదీజీకి వ్యతిరేకం కాదు కనుక.. మీ మీటింగ్‌కి రాలేనని చెప్పవలసి వస్తోంది.." అన్నారు పట్నాయక్!

"మోదీజీని కాకుండా బీజేపీని మీరు వ్యతిరేకిస్తున్నట్లయితే, బీజేపీని వ్యతిరేకిస్తున్న వారితో మీరు చేతులు కలపవచ్చు కదా నవీన్‌జీ.." అన్నాను నేను.

"అలా ఎందుకౌతుంది నితీశ్‌జీ! మనం ఒకర్ని వ్యతిరేకిస్తున్నప్పుడు ఆ ఒకర్ని వ్యతిరేకిస్తున్న వారితో మనం ఏకీభవించాలనేముంది? అలాగే ఒకరితో స్నేహంగా ఉన్నామని, వారున్న పార్టీతో సఖ్యతంగా ఉండాలని కూడా లేదు కదా..!" అన్నారు పట్నాయక్.

పట్నాయక్ ఆ మాటను ఎవరిని ఉద్దేశించి అన్నారో నేను ఊహించగలిగాను. సంజయ్ గాంధీకి ఆయన క్లాస్‌మేట్. రాజీవ్ గాంధీకి జూనియర్. అలాగని ఆయన కాంగ్రెస్ పార్టీకి క్లాస్‌మేట్ గానూ, జూనియర్ గానూ లేరు. తన తండ్రి బిజు పట్నాయక్‌ది మొదట కాంగ్రెస్ పార్టీనే కనుక తనూ మొదట కాంగ్రెస్ పార్టీలోనే ఉండాలనుకోలేదు.

"మీరింకా మీ స్నేహశీలి, అజాతశత్రువు గురించే ఆలోచిస్తున్నారా నితీశ్‌జీ..!" అన్నాడు తేజస్వి కాన్ఫరెన్స్ హాల్లోకి తిరిగొచ్చి.

అతడి చేతిలోని పింగాణీ ప్లేటులో బిహారీలు ఎంతో ఇష్టంగా తినే సిలావో ఖజా, గయా లాయి, లిట్టీ ఛోకా, ఇంకా కొన్ని రొట్టెలు ఉన్నాయి.

"ముందు వీటి సంగతి చూడండి నితీశ్‌జీ! అతిథి మర్యాదలలో పడిపోయి మా ప్రియతమ ముఖ్యమంత్రి తమ భోజనం గురించి మర్చిపోయినట్లున్నారు!" అన్నాడు నవ్వుతూ.

సైంధవ రుతుపవనం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

జూన్ 16, పిఠాపురం:

'శక్తిపీఠం సాక్షిగా చెబుతున్నా. నేను సీఎం అవ్వడానికి సిద్ధంగా ఉన్నా'' – ఉప్పాడ సెంటర్‌లో జరిగిన సభలో పవన్ కల్యాణ్ ప్రకటన ఇది.

జూన్ 21వ తేదీనాడు రెండు యెల్లో మీడియా ప్రధాన పత్రికలు పవన్ కల్యాణ్ ఇంటర్వ్యూను చాంతాడంత పొడవుతో ప్రచురించాయి. అందులో ఒక ప్రశ్నకు ఆయన చెప్పిన సమాధానం: ''సీఎం అని మా వాళ్ల కోసం అన్నాను. సీఎం పదవి అంటే చాలా అనుభవం కావాలి. సీఎం అని మా వాళ్లు అదేపనిగా అరుస్తుంటే, నా కేడర్ స్టేట్‌మెంట్‌ను ఆమోదించాను. సీఎం అని మావాళ్లు అనుకుంటే సరిపోదు, ప్రజలు కూడా అనుకోవాలి.''

ఇరవై ఒకటిన పేపర్లలో ఇంటర్వ్యూ వచ్చింది. ఇరవైన 'ఆ రెండు' పత్రికలకు పవన్ ఇంటర్వ్యూ ఇచ్చారు. అంటే పిఠాపురం సభ తర్వాత సరిగ్గా నాలుగు రోజులకు! దేశంలో ఉన్న అష్టాదశ శక్తిపీఠాల్లో సర్వశక్తిమంతమైనదిగా ప్రాచుర్యమున్న పురుహూతికాదేవి శక్తిపీఠం సాక్షిగా చేసిన ప్రకటన నాలుగు రోజులకే చెల్లుబాటు కాకుండా పోయింది.

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల రాజకీయ జీవితంలో ('ప్రజారాజ్యం' స్థాపన దగ్గర నుంచి) తన మాటలను తానే చెల్లుబాటు కాకుండా చేసుకున్న ఘటనలు కోకొల్లలు. రాజకీయాల్లో మా వాడు చెల్లని రూపాయిగా మారిపోతున్నాడని ఆయన అభిమానులు బహిరంగంగానే ఆవేదన పడుతున్నారు. పిఠాపురంలో శక్తిపీఠం సాక్షిగా చేసిన ప్రకటనకు సరిగ్గా 36 రోజుల ముందు ఇదే అంశంపై మంగళగిరిలో ఆయన ఇంకో రకంగా మాట్లాడారు.

మే 11న పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. సీఎం అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు పవన్ ఇలా బదులిచ్చారు – ''ఒక మాట చెబుతున్నా. పోయిన ఎన్నికల్లో 137 స్థానాల్లో పోటీ చేశాం. 30–40 స్థానాల్లో కూడా గెలిపించలేకపోయారు. అటువంటప్పుడు మన వాదన (సీఎం కావాలనే)కు పస ఉండదు. సినిమాల్లో నన్ను ఎవరూ సూపర్ స్టార్‌ను చేయలేదు. నేను సాధించుకున్నదే! రాజకీయాల్లో కూడా టీడీపీ కావచ్చు, బీజేపీ కావచ్చు. నన్ను సీఎంను చేస్తామని ఎందుకంటారు? నేనే టీడీపీ అధ్యక్షుడినైనా ఆ మాట అనను. బలం, సత్తా చూపించి పదవి తీసుకోవాలి. కండిషన్లు పెడితే పని జరగదు. పొత్తుల కోసం నా ఏకైక కండిషన్ వైఎస్సార్‌సీపీని గద్దె దించాలి. అంతే.'' తన అసలు లక్ష్యాన్ని పవన్ అక్కడ ప్రకటించారు.

'ఇప్పుడు మీరు మాట్లాడిన మాటలకు మీ అభిమానుల నుంచీ, జనసేన కార్యకర్తల నుంచీ విమర్శలు ఎదుర్కోవలసి వస్తుందేమో'నని ఒక విలేకరి తన సందేహాన్ని పవన్ ముందు వ్యక్తం చేశారు. ''విమర్శలు వస్తాయనే భయాలు నాకు లేవు. అభిమానులు నిరాశపడటానికి ఇదేమీ సినిమా కాదు. కార్యకర్తలైనా సరే నాతో నడిచేవాళ్లే నా వాళ్లు'' అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంటే పొత్తులు ఖాయమనీ, ముఖ్యమంత్రి పదవి అడిగే అర్హత తనకు లేదనీ, కార్యకర్తలు ఇందుకు అంగీకరించవలసిందేననే భావాన్ని ఆయన కుండబద్దలు కొట్టి ప్రకటించారు.



మరి నెలరోజులు తిరిగే సరికే పిఠాపురం శక్తిపీఠం సాక్షిగా చేసిన ప్రకటన? సినిమా షూటింగ్ కోసం అనుకోవాలా?

కురుక్షేత్ర సంగ్రామంలో పాల్గొన్న యోధుల్లో కూడా సూపర్‌స్టార్‌లూ, పవర్ స్టార్‌లూ, మెగాస్టార్‌లూ తరహా విభజన ఉండేది. అప్పట్లో అర్ధరథి, రథి, అతిరథి, మహారథి వంటి పేర్లతో పిలిచేవారు కావచ్చు. అందులో ఓ పవర్‌స్టార్ స్థాయి వీరుని పేరు సైంధవుడు. కాకపోతే అతని పవర్ యుద్ధంలో ఒక్కరోజుకే పరిమితం. యుద్ధంలో అతని లక్ష్యం – కౌరవులను గెలిపించడం! స్వయంగా తానే పాండవులను ఓడించాలనే కోరిక అతనికి మొదట్లో ఉండేది. అందుకోసం ఘోరమైన తపస్సు కూడా చేశాడు.

శివుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు. తన చేతిలో పాండవులు ఓడిపోవాలని సైంధవుడు కోరుకున్నాడు. స్థాయికి తగని వరాన్ని ఇవ్వడం పాడి కాదనుకున్నాడు శివుడు. సైంధవుడికి హితవు చెప్పి అర్జునుడు అందుబాటులో లేని రోజున, మిగిలిన నలుగురిని యుద్ధంలో ముందుకు పోకుండా అడ్డు కోగలిగే 'సింగిల్ యూజ్' వరాన్ని ప్రసాదిస్తాడు. ఆ వరం ఒక్కరోజుకే పనికొస్తుందన్న మాట! ఈ 'వన్‌డే వండర్'ను దుర్యోధనుని గెలుపు కోసం ఉపయోగించాలని సైంధవుడు భావిస్తాడు. సైంధవుడి కథ సాంతం మనందరికీ తెలిసిందే. ఇతడి కారణంగానే అభిమన్యుడు అసువులు బాసిన సంగతీ తెలిసిందే. ఎవరైనా హఠాత్తుగా ఊడిపడి ఏ కార్యానికైనా అడ్డుతగిలితే సైంధవుడిలా అడ్డు పడ్డాడనడం రివాజుగా మారింది. 2014లో వైసీపీ విజయానికి పవన్ కల్యాణ్ సైంధవుడిలా అడ్డుపడ్డాడనే మాట కూడా వినిపించింది. అందులో కొంత లాజిక్ కూడా ఉన్నది. రెండు శాతం కంటే తక్కువ తేడాతో అప్పుడు జగన్ పార్టీ అధికారానికి దూరమైంది. జనసేన పార్టీ పోటీ చేయకుండా టీడీపీకి మద్దతు ఇచ్చింది. అప్పుడు దానికి ఓ నాలుగు శాతం ఓట్లు ఉండవచ్చని అంచనా. 2019లో బీఎస్పీ – కమ్యూనిస్టుల పొత్తుతో జనసేన కూటమికి ఆరు శాతం ఓట్లు పడ్డాయి. ఆ నాలుగు శాతం అంచ నాకు ఇదే ఆధారం. 2014లో జనసేన విడిగా పోటీ చేసిన ట్టయితే ఫలితం తరగబడి ఉండేదేమో!

జనసేనకు స్పష్టమైన సిద్ధాంతాలు గానీ, ఆశయాలు గానీ లేవని జనసేనాపతి మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు. జనసేన ఆవిర్భవించిన తర్వాత ఈ పదేళ్లలో ఆయన వివిధ సందర్భాల్లో వ్యక్తం చేసిన అభిప్రాయాలు, చేసిన ప్రసంగాలు, ధారబోసిన భావ జాలం, ఒలకబోసిన వాగామృతం – అంతటినీ ప్రోది చేసి చూస్తే ఎంతటివారలైనా గందరగోళానికి గురికాక తప్పదు. అటువంటి గందరగోళానికి జనసైనికులూ, వీర మహిళలూ గురికాకూడదని పవన్ కల్యాణ్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 'వ్యూహం నాకొదిలేయండి, మీరు అనుసరించండ'ని కార్యకర్తలతో ఆయన పదేపదే చెబుతున్నారు. 'ఒక్కసారి నేను కమిటయితే మీ మాట మీరే వినకండి, బ్లైండ్‌గా ఫాలో అవ్వండి' అనేది ఆయన సందేశం. రాజకీయ పార్టీ ఇలా కూడా ఉంటుందా? ఉండదు! ఇది చంద్రబాబు ప్రారంభించిన స్పెషల్ పర్పస్ వెహికిల్ అని వైసీపీ వాళ్లు ఆరోపిస్తున్నారు. ప్రత్యర్థులు అలా ఆరోపిస్తూనే ఉంటారు. కానీ, ఆరోపణ తప్పని రుజువు చేయవలసిన బాధ్యత మాత్రం పవన్ కల్యాణ్ భుజస్కంధాలపైనే ఉన్నది.

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంతో జనసేన కలిసి పోటీ చేయడమన్నది పక్కా అయినట్లే. ఇది బాబు డిసైడ్ చేసిన స్కీమే కనుక ఇందుకు భిన్నంగా ఉండదు. ఆ దేవుడు శాసించాడు... ఈ అరుణాచలం పాటిస్తాడు, అంతే.

చంద్రబాబు ప్రోద్బలంతో తెలుగుదేశం పార్టీకి ఉపయోగపడే ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్‌గా జనసేన పార్టీ ఏర్పాటైందనే విమర్శ కూడా ఉన్నది. ఇది వట్టి రాజకీయ విమర్శే. కానీ, ఈ విమర్శకు బలం చేకూర్చే పరిణామాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో దీనిపై లోతైన పరిశీలన అవసరమౌతున్నది. ముఖ్యంగా మూడు అంశాలు జనసేన మీద విమర్శలకు బలం చేకూర్చుతున్నాయి. 1. ఎన్నికల సమయానికల్లా తెలుగుదేశం పార్టీ అవసరాలకు అనుగుణంగా జనసేన ఎత్తుగడలు ఉండటం. 2. ఒక స్థిరమైన సైద్ధాంతిక ప్రాతిపదిక, రాజకీయ దృక్పథం లేకుండా ఎప్పటికప్పుడు రంగులు మార్చేయడం. 3. తాజా పరిస్థితుల్లో జనసేన ఎంచుకుంటున్న క్షేత్ర ప్రాధాన్యతలు, టార్గెట్ చేస్తున్న వ్యక్తులు తెలుగుదేశం పార్టీకి ప్రయోజనం చేకూర్చే విధంగా ఉండటం.

మొదటి ఎన్నికల్లో విడిగా పోటీచేయడం ద్వారా తెలుగుదేశం పార్టీకి దోహదపడిన జనసేన రెండో ఎన్నికల్లో అదే ప్రయోజనం కోసం విడిగా పోటీ చేసింది. అప్పటికి అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఏకపక్షంగా పడకుండా చీలిపోతే తనకు ఉపయోగమని భావించింది. ఆ వ్యూహం ప్రకారమే విడిగా జనసేన ఫ్రంట్ ఏర్పాటైందని వైసీపీ ఆరోపణ. ఆ ఆరోపణను పూర్వపక్షం చేయడంలో జనసేన విఫలమైంది. ఇప్పుడు వైసీపీ అధికారంలో ఉన్నది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని టీడీపీ భావిస్తున్నది. ఈ భావననే హెచ్ఎంవి గ్రామఫోన్ రికార్డు మాదిరిగా పవన్ కల్యాణ్ పదేపదే వినిపిస్తున్నారనే అభిప్రాయం బలపడుతున్నది. రాజకీయాల్లో జనసేన కూడా టీడీపీ కోసం సైంధవ పాత్ర పోషిస్తున్నదని జనం భావిస్తే ఆ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసినా ఫలితం ఉండకపోవచ్చు.

జనసేనకు స్పష్టమైన సిద్ధాంతాలు గానీ, ఆశయాలు గానీ లేవని జనసేనాపతి మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు. జనసేన ఆవిర్భవించిన తర్వాత ఈ పదేళ్లలో ఆయన వివిధ సందర్భాల్లో వ్యక్తం చేసిన అభిప్రాయాలు, చేసిన ప్రసంగాలు, ధారబోసిన భావజాలం, ఒలకబోసిన వాగామృతం – అంతటినీ ప్రోది చేసి చూస్తే ఎంతటివారలైనా గందరగోళానికి గురికాక తప్పదు. అటువంటి గందరగోళానికి జనసైనికులూ, వీర మహిళలూ గురికాకూడదని పవన్ కల్యాణ్ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 'వ్యూహం నాకొదిలేయండి, మీరు అనుసరించండ'ని కార్యకర్తలతో ఆయన పదేపదే చెబుతున్నారు. 'ఒక్కసారి నేను కమిటయితే మీ మాట మీరే వినకండి, బ్లైండ్‌గా ఫాలో అవ్వండి' అనేది ఆయన సందేశం. రాజకీయ పార్టీ ఇలా కూడా ఉంటుందా? ఉండదు! ఇది చంద్రబాబు ప్రారంభించిన స్పెషల్ పర్పస్ వెహికిల్ అని వైసీపీ వాళ్లు ఆరోపిస్తున్నారు. ప్రత్యర్థులు అలా ఆరోపిస్తూనే ఉంటారు. కానీ, ఆరోపణ తప్పని రుజువు చేయవలసిన బాధ్యత మాత్రం పవన్ కల్యాణ్ భుజస్కంధాలపైనే ఉన్నది.

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంతో జనసేన కలిసి పోటీ చేయడమన్నది పక్కా అయినట్లే. ఇది బాబు డిసైడ్ చేసిన స్కీమే కనుక ఇందుకు భిన్నంగా ఉండదు. ఆ దేవుడు శాసించాడు... ఈ అరుణాచలం పాటిస్తాడు, అంతే. బీజేపీని కూడా లాక్కొని రావాల్సిన బాధ్యతను పవన్‌కు బాబు అప్పగించారు కనుక ఆ ప్రయత్నంలో భాగంగా కొంత వ్యూహాత్మక ఆలస్యం జరిగి ఉండవచ్చు. 34 అసెంబ్లీ సీట్లున్న గోదావరి జిల్లాల్లో గణనీయంగా ఉన్న కాపు సామాజిక వర్గాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చే కర్తవ్య దీక్షతో వారాహి రథం మొదట గోదావరి తీరానికే చేరింది. కాపులతోపాటు ఇతర వర్గాల్లో కూడా పేరు ప్రఖ్యాతులున్న ముద్రగడ పద్మనాభంపై కొత్తతరం కాపు యువతను ఎగదోసే ప్రయత్నం చేశారు. ముద్రగడను అవమానించిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు శత్రువు తనకూ శత్రువే అన్నట్టుగా పవన్ కల్యాణ్ ఈ పర్యటనలో వ్యవహరించారు. ముద్రగడను సామాజిక వర్గానికి దూరం చేయకుండా ఆ ఓట్లను బాబు వైపు మళ్లించడం సాధ్యంకాకపోవచ్చన్న ఆలోచన కూడా ఈ టార్గెట్‌కు కారణం కావచ్చు. తన సామాజికవర్గ బలం పెద్దగా లేకపోయినా అన్నివర్గాల మద్దతుతో కాకినాడలో నెగ్గుకొస్తున్న ద్వారంపూడిపై తీవ్ర స్థాయిలో పవన్ విరుచుకుపడ్డారు. ఇందుకు బదులుగా కాకినాడలో ద్వారంపూడిపై గానీ, పిఠాపురంలో తనపై గానీ పోటీ చేయాలని ముద్రగడ విసిరిన సవాల్‌కు మాత్రం పవన్ జవాబు చెప్పలేక పోయారు.

ప్రతిపక్ష నేతలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం సహజం. పవన్ కూడా ప్రభుత్వం మీద ఈ పర్యటనలో చాలా విమర్శలే చేశారు. ఆ విమర్శలకు ఆధారం మాత్రం యెల్లో మీడియా కథనాలు, తెలుగుదేశం ప్రవచనాలే అన్నట్టుగా ఈ పర్యటన సాగింది. ఒకటి రెండు ఉదాహరణలు చూద్దాం. రాష్ట్రంలో 31,177 మంది మహిళలు అదృశ్యమయ్యారనీ, వీరిలో 40 శాతం మంది 18 యేళ్లలోపు యువతులేననీ, నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో లెక్కల ఆధారంగా చెబుతున్నాననీ పవన్ అన్నారు. ఎన్‌సీఆర్‌బీ నివేదిక ప్రకారం 2019 నుంచి 2022 మధ్యకాలంలో రాష్ట్రాల వారీగా మహిళల అదృశ్యానికి సంబంధించిన టాప్–టెన్ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ పేరే లేదు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో రాష్ట్రంలో అదృశ్యమైన వారి సంఖ్య 2,746. అందులో 2,737 మందిని సురక్షితంగా మళ్లీ ఇళ్లకు చేర్చారు. ఇంకా జాడ తెలియనివారు కేవలం తొమ్మిది (9) మంది మాత్రమే. అదే బాబు హయాంలో అంతకు ఒక సంవత్సరం ముందు 2018లో అదృశ్యమైన మహిళల సంఖ్య 6,520. అందులో ఇళ్లకు చేరిన వారు 2,195 మంది. 4,325 మంది జాడను ఆ ప్రభుత్వం కనిపెట్టలేకపోయింది. బాబు హయాంలోని ఐదేళ్లూ, జగన్ హయాంలో నాలుగేళ్ల లెక్కలూ దాదాపు ఇదేవిధంగా ఉన్నాయి. వాస్తవాలకు మసిపూయడంలో ఈయన యెల్లో మీడియాతో పోటీపడుతున్నట్టున్నారు.

గడచిన ఎన్నికల్లో తనను భీమవరం నియోజకవర్గంలో కక్షకట్టి ఓడించారనీ, అక్కడ మొత్తం ఓట్లకంటే ఎక్కువ ఓట్లు పోలయ్యాయని మరో ఆరోపణ చేసి నవ్వుల పాలయ్యారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం అక్కడ 77.5 శాతం ఓట్లు పోలయ్యాయి. 22.6 శాతం మంది ఓటే వేయలేదు. ప్రజల తెలివితేటల మీద, వివేచనా శక్తి మీద చులకన భావం ఉన్నవారు మాత్రమే ఇటువంటి ఆరోపణలు చేయగలుగుతారు. తొలివిడత వారాహి యాత్ర జనసేన పార్టీకి పెద్దగా ఉత్సాహాన్ని ఇవ్వలేకపోయింది. తనకు కంచుకోటగా పవన్ భావించుకునే ప్రాంతాల్లో రోడ్లపై జరిగిన సభలకు ఎక్కడా మూడు నాలుగు వేలమందికి మించి రాలేదు. అందులో సగంమంది ఇరవయ్యేళ్ల లోపు పిల్లలే! ఎక్కడా యాభై మందికి మించి మహిళలు కనిపించలేదు. ఒక్క అమలాపురంలో మాత్రం సుమారు రెండొందలమంది కనిపించారు. జనసేన పార్టీకి జనసందేశం ఏమిటో అందినట్టేనా? ఈ సందేశానికి కారణమేమిటి? చంద్రబాబు ఎజెండా ప్రకారం జనసేన పనిచేస్తున్నదనే అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లడమే కారణం. దాన్ని పూర్వపక్షం చేయాలంటే ఒకటే మార్గం. జనసేన 175 నియోజకవర్గాల్లో పోటీ చేయడం. లేదంటే పవన్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించి మెజారిటీ స్థానాల్లో పోటీచేసి ఇతర పార్టీలతో మిగిలినచోట్ల పొత్తు పెట్టుకోవడం. జగన్ ప్రభుత్వం కంటే మెరుగ్గా తానెలా పరిపాలించబోతున్నాడో సోదాహరణంగా చెప్పగలగడం. అలా చేయకుండా చంద్రబాబు విసిరే పాతిక, ముప్పయ్ సీట్లను మహాప్రసాదంగా కళ్లకు అద్దుకుంటే జనసేన పార్టీ తెలుగుదేశం అనుబంధ సంఘమనే ప్రజాభిప్రాయాన్ని అధికారికంగా ధ్రువీకరించినట్టే!

గడచిన ఎన్నికల్లో తనను భీమవరం నియోజకవర్గంలో కక్షకట్టి ఓడించారనీ, అక్కడ మొత్తం ఓట్లకంటే ఎక్కువ ఓట్లు పోలయ్యాయనీ మరో ఆరోపణ చేసి నవ్వులపాలయ్యారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం అక్కడ 77.5 శాతం ఓట్లు పోలయ్యాయి. 22.6 శాతం మంది ఓటే వేయలేదు. ప్రజల తెలివితేటల మీద, వివేచనా శక్తి మీద చులకన భావం ఉన్నవారు మాత్రమే ఇటువంటి ఆరోపణలు చేయగలుగుతారు. తొలివిడత వారాహి యాత్ర జనసేన పార్టీకి పెద్దగా ఉత్సాహాన్ని ఇవ్వలేకపోయింది. తనకు కంచుకోటగా పవన్ భావించుకునే ప్రాంతాల్లో రోడ్లపై జరిగిన సభలకు ఎక్కడా మూడు నాలుగు వేలమందికి మించి రాలేదు. అందులో సగంమంది ఇరవయ్యేళ్ల లోపు పిల్లలే! ఎక్కడా యాభై మందికి మించి మహిళలు కనిపించలేదు. ఒక్క అమలాపురంలో మాత్రం సుమారు రెండొందల మంది కనిపించారు. జనసేన పార్టీకి జనసందేశం ఏమిటో అందినట్టేనా? ఈ సందేశానికి కారణమేమిటి? చంద్రబాబు ఎజెండా ప్రకారం జనసేన పనిచేస్తున్నదనే అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వెళ్లడమే కారణం. దాన్ని పూర్వపక్షం చేయాలంటే ఒకటే మార్గం. జనసేన 175 నియోజకవర్గాల్లో పోటీ చేయడం. లేదంటే పవన్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించి మెజారిటీ స్థానాల్లో పోటీచేసి ఇతర పార్టీలతో మిగిలినచోట్ల పొత్తు పెట్టుకోవడం. జగన్ ప్రభుత్వం కంటే మెరుగ్గా తానెలా పరిపాలించబోతున్నాడో సోదాహరణంగా చెప్పగలగడం. అలా చేయకుండా చంద్రబాబు విసిరే పాతిక, ముప్పయ్ సీట్లను మహాప్రసాదంగా కళ్లకు అద్దుకుంటే జనసేన పార్టీ తెలుగుదేశం అనుబంధ సంఘమనే ప్రజాభిప్రాయాన్ని అధికారికంగా ధ్రువీకరించినట్టే! ఏటా రుతుపవనాలు వచ్చి పోయినట్టే చంద్రబాబుకు అవసరమైనప్పుడల్లా ఒక సైంధవ పవనం వచ్చి పోయేదని చరిత్రలో స్థిరపడిపోతుంది.

vardhelli1959@gmail.com

ప్రజాస్వామ్యాన్ని చెరబట్టిన రాత్రి

సందర్భం



జిల్లా గోవర్ధన్

జూన్ 25, 1975 రాత్రి: 1, సఫ్దర్ జంగ్ రోడ్డు, న్యూఢిల్లీ, దేశ ప్రధాని ఇందిరాగాంధీ నివాసం. కాంగ్రెస్ సీనియర్ నేత, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సిద్ధార్థ్ శంకర్ రేతో సీరియస్‌గా ముచ్చటిస్తున్నారు ఇందిరాజీ. ఆ రోజు సాయంత్రం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో ప్రతిపక్ష పార్టీల అగ్ర నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి, మొరార్జీ దేశాయి, చంద్రశేఖర్ ఒకే వేదికపై నుండి, అలహాబాదు హైకోర్టు జడ్జిమెంట్‌ను ప్రస్తావించి ఇందిరాజీని ప్రధాని పదవి నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటెలిజెన్స్ ద్వారా ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఇందిర ఈ విషయంపైనే చర్చిస్తున్నారు.

ఇంతకూ అలహాబాద్ కోర్టు తీర్పేమిటో చూద్దాం. 1975 జూన్ 12 నాడు ఇందిరాగాంధీ నిలిచి గెలిచిన రాయబరేలి లోక్‌సభ ఎన్నిక (1971) చెల్లదనీ, ఆరేళ్లు ఆమె ఎన్నికల్లో పోటీచేయరాదనీ కోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడంతో, పాక్షిక ఉపశమనంగా జస్టిస్ కృష్ణయ్యర్, ఆమెను తాత్కాలికంగా ప్రధాని పదవిలో కొనసాగిస్తూ, పార్లమెంటులో ఓటు హక్కును మాత్రం వినియోగించుకోరాదని స్టే ఆర్డర్ ఇచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థ దిగ జారుతున్న రోజులవి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటివి పెరిగి పోతున్నాయి.

'ప్రస్తుత పరిస్థితులు సద్దుమణిగే వరకు నేను రాజీనామా చేసి, దేవకాంత్ బరూవాను కొంతకాలం మధ్యంతర ప్రధానిగా నామినేట్ చేయాలనుకుంటున్నాను' అని మనసులోని మాటను సిద్ధార్థ్ శంకర్ రేతో బహిర్గతం చేశారు మేడం గాంధీ. ఆమె అనటమే తడవు, 'నో మమ్మీ! నువ్వు రాజీనామా చేసే ప్రసక్తే లేదు' అన్నారు ప్రధాని చిన్న కుమారుడు 29 ఏళ్ల సంజయ్. సిద్ధార్థ బాబుతో, 'రాజ్యాంగం దృష్ట్యా దీనికి ఏదైనా మార్గం ఉంటే చెప్పండి' అన్నారు సంజయ్. 'ఇప్పటి దేశ సమస్యల రీత్యా మనం రాజ్యాంగంలో ఆర్టికల్ 352ను అనుసరించి 'అంతర్గత ఆత్యయిక పరిస్థితి' (ఇంటర్నల్ ఎమర్జెన్సీ) విధించవచ్చనీ, దీనికి క్యాబినెట్ సమ్మతి, ఆ తర్వాత రాష్ట్రపతి ఆర్డినెన్సు అవసరం అనీ, ఈ ప్రక్రియకు కొంత సమయం పడుతుందనీ లీగల్ సలహా ఇచ్చారు రే.

'మరేం ఫర్లేదు, క్యాబినెట్ ఆమోదం రేపు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఈ రాత్రికి రాష్ట్రపతి ఆర్డినెన్స్ ప్రక్రియ మాత్రం పూర్తి చేద్దాం' అన్నారు సంజయ్. ప్రధాని చేతిలోని పరిపాలనా పగ్గాలు అనధికారికంగా, అనుకోకుండానే అలా సంజయ్ చేతిలోకి వెళ్లాయి. హుటాహుటిన పర్సనల్ స్టాఫ్‌తో ఒక తెల్ల కాగితం మీద డ్రాఫ్ట్ టైప్ చేయించారు శంకర్ రే. 'ప్రస్తుతం దేశం అంతర్గత అల్లర్ల దరిమిలా శాంతి భద్రతలకు తీవ్ర అపాయం వాటిల్లుతున్నందులకు రాజ్యాంగం ఆర్టికల్ 352(1)ని అనుసరించి అత్యవసర పరిస్థితి విధించడం అనివార్యం. దీనితో జత పరచిన ఆర్డినెన్సుపై మీ సంతకం చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు సమయం లేనందున, బిజినెస్ రూల్స్, 1961 ప్రకారం, రేపు ఉదయమే ఈ విషయం క్యాబినెట్ కమిటీలో చర్చించి, మంత్రివర్గ సమ్మతి మీకు అందజేస్తా'మని ఆ లెటరులో రాసి, ప్రధాని ఇందిర సంతకం చేయించారు రే.



ఆయనే స్వయంగా ఆ లేఖ తీసుకొని రాష్ట్రపతి భవన్‌కు చేరుకునేటప్పటికి రాత్రి 11 దాటింది. అప్పటికి గాఢనిద్రలో ఉన్న రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌ను అర్జంట్ పని అని చెప్పి నిద్ర లేపమని సిబ్బందిని కోరారు. పది నిమిషాల తర్వాత నైట్ గౌనులో ప్రెసిడెంట్ హాలులోకి రావడంతో తను వచ్చిన విషయం వివరించారు రే. వెంట తెచ్చిన ప్రధాని ఉత్తరం, ప్రొక్లమేషన్ కాపీ ఆయనకు అందించారు. అనిష్టంగానే ప్రొక్లమేషన్ కాపీపై సంతకం చేసి రాష్ట్రపతి సీల్ ముద్ర వేశారు. ఆ రాత్రి ప్రధాని కార్యాలయంలోని సిబ్బంది... సంజయ్ గాంధీ, సిద్ధార్థ్ శంకర్ రే పర్యవేక్షణలో చకచకా పనుల్లో మునిగిపోయారు. మొట్ట మొదట న్యూఢిల్లీలోని జాతీయ పత్రికల కార్యాలయాల్లో కరెంటు కట్ జేశారు. మరుసటి రోజు రావలసిన వార్తా పత్రికల ముద్రణ ఆగిపోయింది. పలు రాష్ట్రాల్లోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు ప్రముఖ ప్రతిపక్ష నాయకులను వెంటనే కస్టడీలోకి తీసుకోవలసిందిగా ఆర్డర్లు జారీ అయ్యాయి. జయప్రకాశ్ నారాయణ్, చరణ్ సింగ్, వాజ్‌పేయి, అడ్వాణీలను రాత్రికి రాత్రే అరెస్టు చేశారు. తెల్లవారటంతోనే కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగ్జీవన్ రామ్, వైబీ చవాన్, స్వరణ్ సింగ్, బ్రహ్మానంద రెడ్డి ఇళ్ళ ఆవరణలో సీఐడీ అధికారులను నియమించి, అటు వస్తూ వెళ్ళే ఆగంతకులపై ఒక 'నజర్' ఉంచాల్సిందిగా ఆర్డర్లు వెళ్లాయి.

26 జూన్, ఉదయం 10 గంటలకు ప్రధాని నివాసంలో క్యాబినెట్ కమిటీ మీటింగు ఏర్పాటు చేశారు. ఇందిర తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న విషమ పరిస్థితులను వివరిస్తూ, ప్రతిపక్ష నాయకులు... ప్రభుత్వాన్నీ, పోలీసు వ్యవస్థనూ, ప్రజలనూ పెడతోవ పట్టిస్తున్న విషయాలు వివరించి, దీనికి ఉపశమనంగా కొంతకాలం అత్యవసర పరిస్థితి అవసరమని చెప్పారు. గత రాత్రి నుండే పరిస్థితులు అనూహ్యంగా మారిన విషయం క్యాబినెట్ మంత్రులకు అవగతమవటంతో, భయాందోళన రీత్యా, ప్రధానికి వ్యతిరేకంగా రేకెత్తుతున్న కొన్ని గళాలు నాటకీయంగా మూగవోయి ఆమె చర్యకు పూర్తి మద్దతు తెలిపాయి. ఏకగ్రీవంగా అత్యవసర పరస్థితికి మద్దతు తెలిపి తయారు చేసిన రిజల్యూషన్ రాష్ట్రపతికి పంపింది క్యాబినెట్ కమిటీ. కేవలం 90 నిమిషాల పాటు జరిగిన ఆ క్యాబినెట్ మీటింగ్ ద్వారా, రాజ్యాంగం ప్రజలకందించిన ప్రజాసామ్య హక్కులు వారి నుండి 18 జనవరి, 1977 వరకు హరించబడ్డాయి.

వ్యాసకర్త మాజీ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ । 98190 96949

(ప్రణబ్ ముఖర్జీ 'ద డ్రమెటిక్ డికేడ్', కుల్దీప్ నయ్యర్ 'బియాండ్ ద లైన్స్' ఆధారంగా)

క్లుప్తంగా...

26న తిరుమలలో ఆగస్టు, సెప్టెంబర్ గదుల కోటా విడుదల



తిరుమల: శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ షెడ్యూల్ ప్రకారం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ లు, దర్శన టికెట్లు, గదుల కోటాను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన గదుల కోటాను ఈ నెల 26న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతి, తలకోన ప్రాంతాల్లోని గదులను భక్తులు https://tirupatibalaji.ap.gov.in వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు.

29న శ్రీశైలంలో సహస్ర ఘటాభిషేకం

శ్రీశైలం టెంపుల్: సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సస్యశ్యామలం కావాలనే సంకల్పంతో ఈ నెల 29న శ్రీశైల మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న శనివారం తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినాన మల్లికార్జున స్వామికి సహస్ర ఘటాభిషేకం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు రుద్రపారాయణ, విరాటపర్వ పారాయణ, వారుణానువాక పారాయణ, కాశిక పారాయణ, పంచాక్షరీజపం, ఋష్యశృంగ జపం, వరుణ జపాలు చేపడతామని తెలిపారు. సహస్ర ఘటాభిషేకం సందర్భంగా ఆలయంలో అన్ని ఆర్జిత సేవలు నిలుపుదల చేశామన్నారు.

తెలంగాణ

పాత్రికేయులకు త్వరలో ఇళ్ల స్థలాలు: కేటీఆర్

సాక్షి, న్యూఢిల్లీ: పాత్రికేయులందరికీ వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియను మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు అప్పగించామని తెలిపారు. ఢిల్లీ టీయూడబ్ల్యూజే-143 అధ్యక్షుడు నాగిళ్ల వెంకటేష్ అధ్యక్షతన శనివారం పాత్రికేయుల బృందం మంత్రి కేటీఆర్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా ఢిల్లీలో పనిచేస్తున్న తెలంగాణ పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. హైదరాబాదులోని పాత్రికేయులందరికీ స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందులోనే ఢిల్లీలో పనిచేస్తున్న తెలంగాణ పాత్రికేయుల్ని సైతం చేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జీవోలో ఆ అంశాలను పొందుపరుస్తామని వెల్లడించారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు సొసైటీకి, హైదరాబాద్ పాత్రికేయులకు ఒకేసారి ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు అల్లం నారాయణ అధ్యక్షతన ప్రక్రియ చురుగ్గా ముందుకు సాగుతోందని తెలియజేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ఎంపీలు గడ్డం రంజిత్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి కూడా ఉన్నారు.

పసందైన పొట్టేళ్ల సంత!



కిటకిటలాడుతున్న బైరెడ్డిపల్లి సంత



కొమ్ములు తిరిగిన పొట్టేలు

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి సంతకు ప్రత్యేకత

పొట్టేళ్లను కొనేందుకు 3 రాష్ట్రాల నుంచి వ్యాపారులు	ఈ శనివారం ఒక్కరోజే రూ.20 కోట్ల దాకా వ్యాపారం
జత రూ.2.70 లక్షలు పలికిన బక్రీద్ పొట్టేళ్లు	బక్రీద్ కోసమే పొట్టేళ్లను సంరక్షించి అమ్మకం

బైరెడ్డిపల్లి/పలమనేరు(చిత్తూరు జిల్లా): సాధారణంగా జత పొటేళ్లు రూ.40 వేల దాకా ఉంటాయి. కానీ బక్రీద్ పండుగ కోసం ప్రత్యేకంగా సంరక్షించిన కొమ్ములు తిరిగిన పొట్టేళ్ల ధరలు లక్షలు పలుకుతున్నాయి. రాష్ట్రంలో పొట్టేళ్లు, మేకలు, గొర్రెలకు ప్రాచుర్యం పొందిన వారపు సంతల్లో చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లె ముఖ్యమైంది. ఇక్కడ లభించే నాణ్యమైన, రుచికరమైన పొట్టేళ్ల కోసం మన రాష్ట్రం నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళల నుంచి కూడా వస్తుంటారు. బక్రీద్‌ను పురస్కరించుకుని బైరెడ్డిపల్లెలో శనివారం జరిగిన వారపుసంతకు పొట్టేళ్లు, మేకలు, గొర్రెలు సుమారుగా 40 నుంచి 50 వేల దాకా వచ్చినట్టు తెలిసింది. జత పొట్టేళ్లు రూ.30 వేల నుంచి రూ.2.70 లక్షల దాకా అమ్ముడయ్యాయి. మొత్తంమీద ఇక్కడ పండుగ సంతలో రూ.20 కోట్ల దాకా క్రయ, విక్రయాలు జరిగినట్టు సమాచారం. గత శనివారం సైతం ఇదే స్థాయిలో రూ.10 కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్టు వ్యాపారులు చెబుతున్నారు. బైరెడ్డిపల్లె సంతకు బడా వ్యాపారులు బయటి రాష్ట్రాల నుంచి రావడంతో ఇక్కడి పొట్టేళ్లుఅత్యధిక ధరలు పలుకుతున్నాయి. అంతేకాదు, ఇక్కడి పొట్టేళ్ల సంతలో పండుగ సంత కావడంతో దళారుల హవా కొనసాగింది. అటు రైతులు, ఇటు వ్యాపారులకు మధ్య బేరం కుదర్చడంలో దళారులే కీలకం. వీరికి ఇరువైపుల నుంచి నిర్ణయించిన మేర కమీషన్‌లు దక్కుతాయి. మొత్తం మీద బక్రీద్ పండుగకు ముందే దళారులు జేబులు నింపుకొన్నారు.

మే నుంచి ఏడాది పాటు పొట్టేళ్ల పెంపకం

బక్రీద్ పండుగ కోసం పొట్టేళ్లను పెంచి అమ్ముకోవడం రైతులకు లాభసాటిగా మారింది. దీంతో చిత్తూరు, అనంతపురం(అవిభక్త) జిల్లాలు, కర్ణాటకలోని కోలారు, చింతామణి, శ్రీనివాసపురం, మాలూరు జిల్లాల్లో బక్రీద్ పొట్టేళ్ల పెంపకం సాగుతోంది ఏటా మేలో మంచి పొట్టేళ్ల కోసం రైతుల అన్వేషణ మొదలవుతోంది. కందూరు, సోమల, సదుం, పీలేరు, అంగళ్లు, బైరెడ్డిపల్లె, బంగారుపేట(కర్ణాటక) తదితర ప్రాంతాల నుంచి మంచి గొర్రె పొట్టేళ్లను రైతులు కొనుగోలు చేస్తారు. అప్పటికే వీటి ధర రూ.10 వేల దాకా ఉంటుంది. ఆ తర్వాత వీటిని బాగా సంరక్షిస్తారు. పచ్చిగడ్డితో పాటు బూసా, గానుగపిండి, మొక్కజొన్న తదితరాలను పెట్టి ఏడాదిపాటు సాకుతారు. దీంతో బక్రీద్ పండుగకల్లా కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు మంచి మాంసంతో సిద్ధమవుతాయి.

జత పొట్టేళ్లను రూ.2.70 లక్షలకు విక్రయించా..



బక్రీద్ కోసం పొట్టేళ్లను మేపడమే వృత్తిగా పెట్టుకున్నాం. ఏడాదంతా పొట్టేళ్లను మేపి.. బక్రీద్ పండక్కి ముందు సంతకు తోలుకెళతాం. వ్యాపారులు ఎక్కువగా వస్తారు కాబట్టి బాగా మేపిన పొట్టేళ్ల ధర ఎక్కువ పలుకుతుంది. ఈ దఫా జత పొట్టేళ్లను రూ.2.70 లక్షలకు అమ్మడం ఆనందంగా ఉంది.

– జగదీష్, పొట్టేళ్ల పెంపకందారు, తాయిళూరు, కర్ణాటక

వీటి మాంసం చాలా రుచిగా ఉంటుంది..



నేను బైరెడ్డిపల్లి సంతలో 23 ఏళ్ల నుంచి బక్రీద్ పొట్టేళ్లను కొంటున్నా. మా ప్రాంతంలో బైరెడ్డిపల్లి పొట్టేళ్లకు భలే డిమాండ్. ఎందుకంటే ఈ ప్రాంతంలోని కొండ, గుట్టల్లో మేత మేస్తుంటాయి. దీంతో వీటి మాంసం చాలా రుచిగా ఉంటుంది. ఫారాల్లో మేపే పొట్టేళ్ల రుచీపచీ ఉండవు.

– అబ్దుల్‌బాషా, గుడియాత్తం, తమిళనాడు

సీఎం చిత్రపటానికి విశ్వబ్రాహ్మణుల క్షీరాభిషేకం

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు నిధుల కేటాయింపుపై హర్షం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

ఒంగోలు : సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘ నేతలు, వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. స్థానిక రంగారాయుడు చెరువు వద్ద ఉన్న మద్విరాట్ శ్రీపోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పిలిస్తే పలికే దైవంలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు సైతం ఇబ్బందిగా ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో ప్రత్యేకమైన జీవో ద్వారా నెలకు రూ.5 వేలు కేటాయిస్తూ ఉత్తర్వులివ్వడం హర్షణీయమన్నారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గం మొత్తానికి ఇది ఒక శుభదినంగా చెప్పారు. జీవో జారీ అయ్యేందుకు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల రజని, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుతారం శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, కటారి శంకర్, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జి బొట్ల సుబ్బారావు, ధరణికోట లక్ష్మీనారాయణ, నగరపాలక సంస్థ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య తదితరులు పాల్గొన్నారు.

హరియాణ సీఎం, గవర్నర్‌కు చాతుర్మాస్య దీక్షకు ఆహ్వానం

పంజాబ్ గవర్నర్‌కూ అందజేసిన స్వాత్మానందేంద్ర

సాక్షి, న్యూఢిల్లీ: విశాఖ శ్రీశారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి చండీగఢ్‌లో శనివారం పర్యటించారు. హరియాణ ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, గవర్నర్ బండారు దత్తాత్రేయ, పంజాబ్ గవర్నర్ భన్వర్‌లాల్ పురోహిత్‌ను కలిశారు. జూలై 3వ తేదీ నుంచి రిషికేష్‌లో చేపడుతున్న చాతుర్మాస్య దీక్ష ఆహ్వాన పత్రికలను అందజేశారు. సెప్టెంబర్ 29వ తేదీ వరకు దీక్ష కొనసాగుతుందని, దీక్షా కాలంలో విశాఖ శ్రీశారదాపీఠం రిషికేష్ ఆశ్రమాన్ని సందర్శించాలని కోరారు. గతంలో విశాఖ శ్రీశారదాపీఠాన్ని సందర్శించిన జ్ఞాపకాలను ఈ సందర్భంగా హరియాణ సీఎం ఖట్టర్ గుర్తు చేసుకున్నారు. మహాభారతంలోని ముఖ్య ఘట్టాలను విగ్రహాలతో కూడిన ప్రత్యేక ప్రదర్శనశాలను హరియాణ రాష్ట్రం కురుక్షేత్రలో తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వివరించారు. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యదర్శి కె.శివప్రసాద్, హరియాణ రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి టీవీఎస్ఎన్ ప్రసాద్ తదితరులు చండీగఢ్‌లో స్వాత్మానందేంద్ర సరస్వతిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

వైభవంగా జగన్నాథ రథయాత్ర

- విజయవాడలో యాత్రను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఇస్కాన్ శ్రీజగన్నాథ మందిర్ ఆధ్వర్యంలో 2వ ఏడాది నిర్వహణ



రథయాత్రను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు జ్ఞాపిక అందిస్తున్న ఇస్కాన్ ప్రతినిధులు

లబ్బీపేట(విజయవాడ తూర్పు): విజయవాడ నగరంలో జగన్నాథ రథయాత్ర శనివారం అంగరంగ వైభవంగా సాగింది. ఇస్కాన్ శ్రీజగన్నాథ మందిర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ రథయాత్రను ఎంజీరోడ్డులోని డి.అడ్రస్ మాల్ వద్ద గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రారంభించారు. రథయాత్ర భీమా జ్యూయలర్స్ వద్ద యూ టర్న్ తీసుకుని ఎంజీరోడ్డులోని డీవీ మానర్ హోటల్ వరకూ కొనసాగింది. అక్కడి నుంచి టిక్కిల్‌రోడ్డులో మదర్ థెరిస్సా విగ్రహం మీదుగా పాలిక్లినిక్ రోడ్డులోని గాయత్రినగర్, ఎగ్జిక్యూటివ్ క్లబ్ జంక్షన్ నుంచి గురునానక్ కాలనీ రోడ్డులోకి ప్రవేశించింది. అక్కడి నుంచి పటమట ఫన్‌టైమ్ క్లబ్ రోడ్డులో నుంచి ఆర్టీసీ కాలనీ మీదుగా పంట కాలువ రోడ్డులో ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి కృష్ణవేణి రోడ్డు మీదుగా రామలింగేశ్వరనగర్ ఇస్కాన్ మందిర్ వరకూ నాలుగున్నర గంటల పాటు సుమారు ఎనిమిది కిలోమీటర్లు యాత్ర కొనసాగింది. 'హరే కృష్ణ, హరే రామ, కృష్ణ కృష్ణ హరే హరే' అంటూ భారీగా తరలివచ్చిన భక్తులు రథయాత్రలో ముందుకు సాగారు. ఇస్కాన్ మందిర గురువులు రథయాత్ర విశిష్టతను తెలియచెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కోలాటం, డప్పు విన్యాసాలు, విదేశీయులు ఆలపించిన హరే కృష్ణ గీతాలు అలరించాయి. రథయాత్రతో నగరంలో ఆధ్యాత్మిక సందడి వెల్లివిరిసింది. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, బీజేపీ నేత పాతూరి నాగభూషణం, ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు ముకుంద మాధవ దాస్, చక్రధరి దాస్, వేణుధరి కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ బందరు రోడ్డులో ఇస్కాన్ రథయాత్రలో పాల్గొన్న భక్తులు

మాయమాటల నేతల్ని నమ్మి మోసపోవద్దు

- అర్చకుల వంశపారంపర్య హక్కును రద్దు చేసింది టీడీపీయే
- వైఎస్ అధికారంలోకి వచ్చాక చట్ట సవరణలు చేశారు
- రాష్ట్ర విభజన తర్వాత కూడా టీడీపీ జీవో ఇచ్చి వెనక్కి తీసుకుంది
- జగన్ సీఎం కాగానే అర్చకుల వంశపారంపర్య హక్కు పునరుద్ధరించారు
- ధార్మిక పరిషత్ ఏర్పాటు, ఆగమ సలహా మండలి ఏర్పాటు
- అర్చకులు వాస్తవాల్ని గుర్తించాలని అర్చక సమాఖ్య విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: గతంలో అర్చకుల వంశపారంపర్య హక్కుల రద్దుకు కారణమైన పార్టీ నేతలే ఇప్పుడు పాదయాత్ర పేరుతో వచ్చి బ్రాహ్మణులు, అర్చకులకు ఏదో చేస్తామని చెప్పే మాయమాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని, ఇలాంటి వారి పట్ల అర్చకులు చైతన్యంతో ఉండాలని ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. అర్చక సమాఖ్య అధ్యక్షుడు అగ్నిహోత్రం ఆత్రేయబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దింటి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు స్వామి, ఉపాధ్యక్షుడు గుమ్మరాల నారసింహయ్య శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ ప్రభుత్వమే చల్లా కొండయ్య కమిషన్ రిపోర్ట్‌తో 1987లో అర్చకుల వంశపారంపర్య హక్కులను రద్దు చేసి కొత్త దేవదాయ చట్టం తీసుకొచ్చిందన్నారు. దానితో అర్చకులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. కోర్టు తీర్పును అమలు చేయకుండా అర్చకుల్ని వేధించి వేలాది ఆలయాలు మూతపడటానికి అప్పటి ప్రభుత్వం కారణమైందని పేర్కొన్నారు. దీనివల్ల అర్చకులు నిరాశ్రయులయ్యారని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక అర్చకుల వంశపారంపర్యం, అర్చక సంక్షేమం, కనీస వేతనాల అమలు, ఆదాయం లేని ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం అమలు చేసేలా కొత్తగా చట్ట సవరణలు చేశారని తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత ఆ చట్ట సవరణలు కూడా అప్పట్లో అమలు కాలేదని పేర్కొన్నారు.

రాష్ట్ర విభజన తర్వాత కూడా టీడీపీ అన్యాయం

రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ ఎన్నికల ముందు హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక అర్చకుల వంశపారంపర్యం కొనసాగిస్తామని జీవో ఇచ్చి వెనక్కి తీసుకున్నారని అర్చక సమాఖ్య నేతలు ఆ ప్రకటనలో తెలిపారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అర్చకులకు వంశపారంపర్యాన్ని పునరుద్ధరించి అర్చకులకు పదవీ విరమణ లేకుండా వివిధ జీవోలు తీసుకొచ్చి అమలు చేశారని గుర్తు చేశారు. ధార్మిక పరిషత్, అర్చక వెల్ఫేర్ బోర్డు, ఆగమ సలహా మండలిని ఏర్పాటు చేశారన్నారు. ఏడాదికి రూ.5 లక్షల లోపు ఆలయాల నిర్వహణ వంశపారంపర్య అర్చకులకు, ధర్మకర్తలకు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపారన్నారు. ఇల్లు లేని అర్చకులకు గృహ నిర్మాణం వంటి విషయాల్లోనూ ప్రభుత్వం కృషి చేస్తోందని, వాస్తవాలకు భిన్నంగా ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే వారి విషయంలో అర్చకులు చైతన్యవంతులుగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

నారాయణ ఆస్పత్రిపై రోగి బంధువుల దాడి

- డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఓ వ్యక్తి మృతి చెందాడని ఆరోపణ

నెల్లూరు(అర్బన్): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నారాయణ ఆస్పత్రి వద్ద శనివారం ఉద్రిక్తత నెలకొంది. చికిత్స కోసం చేరిన ఓ రోగి డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మరణించాడంటూ అతని బంధువులు ఆస్పత్రిపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. మృతిచెందిన రోగి బంధువులు తెలిపిన వివరాల మేరకు... నెల్లూరు సమీపంలోని బర్మాషెల్‌గుంట ప్రాంతానికి చెందిన అరవ మల్లికార్జున (34) కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన్ను నారాయణ ఆస్పత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు పరీక్షలు చేసి ప్రత్యేకంగా ఒక గదిలో ఉంచారు. డయాలసిస్ చేస్తే కోలుకుంటాడని వివరించారు. ఈ మేరకు మల్లికార్జునకు శనివారం ఉదయం 7.30 గంటలకు డయాలసిస్ చేస్తుండగా ఒక్కసారిగా మృతిచెందాడు. దీనికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. ఒక్కడినే ఒక గదిలో ఉంచారని, డాక్టర్లు సరిగా పట్టించుకోలేదని తెలిపారు. బాగున్న పేషంట్‌ను ఒక్కసారిగా చంపేశారంటూ ఆందోళనకు దిగారు. రోగి మృతికి డాక్టర్లు, యాజమాన్యమే బాధ్యత వహించాలని ఆస్పత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి గదిలోకి వెళ్లి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. హరిప్రసాద్‌రెడ్డిపై, అడ్డువచ్చిన సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి ప్రయత్నించారు. దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. మరోవైపు డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోగి మృతిచెందడంలో డాక్టర్ల నిర్లక్ష్యం లేదన్నారు. అతనికి గతంలోనే స్ట్రోక్ వచ్చిందని, హెపటైటిస్-బి ఉందని, అందువల్లే స్టెరిలైజేషన్ దృష్ట్యా ఏకాంతంగా ఉంచామని వివరించారు. రోగికి గతంలో కోవిడ్ వచ్చి కోలుకున్నాడని, వీటి కారణంగా డయాలసిస్ చేసే సమయంలో కార్డియాక్ అరెస్ట్ (గుండెపోటు)కు గురై చనిపోయాడని, ఇందులో తమ తప్పు లేదని చెప్పారు.

జస్టిస్ మిశ్రాకు ఘన వీడ్కోలు

- వీడ్కోలు పలికిన ఏసీజే జస్టిస్ శేషసాయి, పలువురు న్యాయమూర్తులు
- భారీ సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చిన న్యాయవాదులు

సాక్షి, అమరావతి/ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇటీవల పదోన్నతిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, రిజిస్ట్రార్లు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. విజయవాడ నుంచి కుటుంబంతో సహా ఢిల్లీ వెళ్లిపోతున్న జస్టిస్ మిశ్రా దంపతులకు వీడ్కోలు పలికేందుకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, పలువురు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు విమానాశ్రయానికి వచ్చారు. అంతకుముందు.. జస్టిస్ మిశ్రా ఢిల్లీ వెళ్లిపోతున్నారని తెలుసుకున్న హైకోర్టు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో విజయవాడలోని ఆయన అధికారిక బంగ్లాకు వెళ్లారు. పార్టీలకు అతీతంగా న్యాయవాదులు జస్టిస్ మిశ్రాకు వీడ్కోలు పలికేందుకు రావడం విశేషం. వీరంతా జస్టిస్ మిశ్రా దంపతులకు పుష్ప గుచ్ఛాలు, జ్ఞాపికలు అందచేశారు. జస్టిస్ మిశ్రా దంపతులు ఇంటి నుంచి బయటకు వచ్చే రోడ్డుపై పూలుచల్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాక.. ఆయన వెంట గన్నవరం విమానాశ్రయానికి సైతం వెళ్లారు. దాదాపు 70 కార్లలో న్యాయవాదులు జస్టిస్ మిశ్రా కాన్వాయ్‌ని అనుసరించారు. విజయవాడ నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు జస్టిస్ మిశ్రా కాన్వాయ్ వెంట ఒకేసారి అన్ని కార్లు వెళ్లడం రోడ్డుపై వెళ్లే ప్రజలను ఆశ్చర్యపర్చింది. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో తనకు వీడ్కోలు పలికేందుకు రావడంతో జస్టిస్ మిశ్రా కొంత భావోద్వేగానికి గురయ్యారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన తరువాత జస్టిస్ మిశ్రా పలు అధికారిక కార్యక్రమాల్లో బిజీగా ఉండటంతో ఆయన విజయవాడలోని అధికారిక నివాసాన్ని ఖాళీచేయడం కుదరలేదు. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవలే విజయవాడకు వచ్చారు. దాదాపు వారం రోజులపాటు ఇక్కడే ఉన్నారు. పలు అధికారిక కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. బంగ్లాలోని తమ సామాన్లను తీసుకుని శనివారం రాత్రి ఢిల్లీ బయల్దేరారు. అంతకుముందు జస్టిస్ మిశ్రా దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం అందించారు. ఇక జస్టిస్ మిశ్రాకు వీడ్కోలు పలికిన వారిలో హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.జానకిరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు పీఎస్‌పీ సురేష్‌కుమార్, రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు బీవీ కృష్ణారెడ్డి, ప్రభుత్వ న్యాయవాదులు అశ్వత్థ నారాయణ, రఘువీర్, శేఖర్‌రెడ్డి, శివకుమారి, రజనీరెడ్డి, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది జోస్యుల భాస్కరరావు తదితరులున్నారు. కాగా, విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు శనివారం దర్శించుకున్నారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులకు వీడ్కోలు పలుకుతున్న హైకోర్టు న్యాయవాదులు

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కారుకు ప్రమాదం

- డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రాణాపాయం
- కర్ణాటకలోని కార్కళ సమీపంలో ఘటన

సాక్షి బెంగళూరు: తాండూరు శాసనసభ్యుడు పంజుగుల రోహిత్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. మంగళూరు నుంచి శృంగేరి శ్రీ క్షేత్రానికి వెళుతుండగా ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. డ్రైవర్ అప్రమత్తతతో ప్రాణాపాయం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి శనివారం ఉదయం హైదరాబాద్ నుంచి మంగళూరుకు విమాన మార్గం ద్వారా చేరుకున్నారు. అనంతరం కారులో కార్కళ మార్గం మీదుగా శృంగేరి శారదాంబ దేవాలయానికి బయలుదేరారు. ముడారు-నల్లూరు క్రాస్ వద్ద మియ్యారు వంతెనపై అతివేగంగా వెళుతున్న వాహనం టైర్ ఒక్కసారిగా పేలింది. అయితే డ్రైవర్ నేర్పు, సమయస్ఫూర్తి కారణంగా ఎలాంటి ప్రాణాపాయం లేకుండా ఎమ్మెల్యే బయటపడ్డారు. విద్యుత్ స్తంభం, చెట్టుకు మధ్య వాహనం చిక్కుకోవడంతో ముందు భాగం స్వల్పంగా ధ్వంసమైంది. కార్కళ పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే వేరే కారులో శృంగేరికి చేరుకున్నారు.

తెలంగాణ

డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలకు నోటీసులు!

కేపీ చౌదరి వ్యవహారంలో విచారించే యోచనలో పోలీసులు • డ్రగ్స్ పార్టీల వ్యవహారంతో తనకేం సంబంధం లేదన్న అషురెడ్డి

సాక్షి, హైదరాబాద్/ బంజారాహిల్స్ (హైదరాబాద్): డ్రగ్స్ కేసులో అరెస్టయిన కబాలి తెలుగు నిర్మాత కృష్ణ ప్రసాద్ చౌదరి (కేపీ చౌదరి).. పలువురు సినీనటులు, క్రీడాకారులు, వైద్యులు, వ్యాపారస్తులకు కొకైన్ సరఫరా చేసినట్టు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొనడంతో ఆయా వర్గాల్లో అలజడి మొదలైంది. కేపీ చౌదరి దందా, డ్రగ్స్ కొన్నవారి జాబితా, బ్యాంకు లావాదేవీలు, ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌లు, డ్రగ్స్ పార్టీల ఫొటోలను నిందితుడు కేపీ చౌదరి గూగుల్ డ్రైవ్‌లో భద్రపరుచుకోగా.. వాటిని పోలీసులు వెలికితీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సదరు సెలబ్రిటీలు, ఇతర వ్యక్తులకు నోటీసులు జారీ చేసి విచారించాలని పోలీసులు యోచిస్తున్నారు. ఇక ఈ నెల 14న కేపీ చౌదరి గోవా నుంచి హైదరాబాద్‌కు 100 గ్రాముల కొకైన్ తీసుకురాగా.. అందులో 12 గ్రాముల కొకైన్‌ను విక్రయించానని పోలీసులకు చెప్పారు. దానిని ఎవరికి అమ్మాడనేది తేల్చడంపై పోలీసులు దృష్టిపెట్టారు. మిగతా 78 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

అవన్నీ అవాస్తవాలు: అషురెడ్డి

కేపీ చౌదరి నుంచి బిగ్‌బాస్ ఫేం అషురెడ్డి కొకైన్ కొనుగోలు చేసినట్టుగా కథనాలు రావడంపై ఆమె ఇన్‌స్టాగామ్ వేదికగా స్పందించారు. ''కొందరు వ్యక్తులతో నాకు సంబంధాలు ఉన్నాయంటూ వస్తున్న కథనాలు అవాస్తవం. నాపై అలా దుష్ప్రచారం ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు. నా ఫోన్ నంబర్‌ను బహిరంగంగా పోస్ట్ చేయడం కూడా సరికాదు'' అని పేర్కొన్నారు. ఓ క్రీడాకారిణి నివాసంలో డ్రగ్స్ పార్టీలు నిర్వహించినట్టుగా పోలీసులు రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించగా.. కొద్దిరోజులు అద్దె కోసం కేపీ చౌదరి ఇంటిని అడిగాడని, అంతేతప్ప ఆ ఇంట్లో వారేం చేశారనేది తనకు తెలియదని చెప్పారు.

నన్ను కూడా డ్రగ్స్ తీసుకోమన్నారు: హీరో నిఖిల్ సిద్దార్థ్

తనను కూడా డ్రగ్స్ తీసుకోవాలని కొందరు చాలాసార్లు అడిగారని, అయితే అలాంటి వాటికి తానెప్పుడూ దూరంగా ఉంటానని హీరో నిఖిల్ సిద్దార్థ్ స్పష్టం చేశారు. విద్యార్థి దశ ఎంతో అందమైనదని.. మాదక ద్రవ్యాలకు బానిసలై అలాంటి చక్కని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం రాష్ట్ర మాదక ద్రవ్యాల నిరోధక విభాగం పోలీసులు ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమంలో ఆయన మరో నటుడు ప్రియదర్శితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ చాలా సందర్భాల్లో డ్రగ్స్ విపరీత ధోరణులపై తాను ఆందోళన వ్యక్తం చేయడాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు సరదాగా విందు, వినోదాలకు వెళ్లినా దయచేసి డ్రగ్స్‌కు అలవాటు కావొద్దంటూ సూచించారు. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ ఒకప్పుడు సిగరెట్ కాల్చేవాడినని, సిగరెట్‌కు బానిస కావద్దనుకున్న వెంటనే మానేశానన్నారు. పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ఇటీవలే తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను ప్రారంభించామని పేర్కొన్నారు. ఎంతోమంది విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, వారిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని సీపీ చెప్పారు.

నిలిచిన బెంగళూరు విమానం

విమానాశ్రయం (గన్నవరం): బెంగళూరు వెళ్లాల్సిన అలయన్స్ ఎయిర్ విమానం సాంకేతిక కారణాలు వల్ల విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం)లో శనివారం నిలిచిపోయింది. వివరాల్లోకి వెళ్తే... అలయన్స్ ఎయిర్‌కు చెందిన ఏటీఆర్-72 విమానం బెంగళూరు నుంచి ప్రయాణికులతో ఉదయం 10.30 గంటలకు ఇక్కడికి చేరుకుంది. తిరిగి 54 మంది ప్రయాణికులతో బెంగళూరుకు వెళ్లేందుకు సిద్ధమైన ఈ విమానంలో సాంకేతిక సమస్యను పైలెట్లు గుర్తించారు. దీంతో విమానాన్ని నిలిపివేసి సాంకేతిక సమస్య పరిష్కారానికి హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం ఇంజనీర్లను తీసుకువచ్చారు. అయినప్పటికీ మరమ్మతులు పూర్తికాకపోవడంతో సర్వీస్‌ను రద్దు చేశారు. అప్పటి వరకు నిరీక్షించిన ప్రయాణికులు విమానం రద్దు కావడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. సదరు అలయన్స్ అధికారులు సంప్రదింపుల తర్వాత కొంత మంది వేరే విమానాల్లో బెంగళూరు వెళ్లగా, మరి కొంత మంది వెనుదిరిగారు.

తెలంగాణ

దేశ బడ్జెట్ లక్షల కోట్లు ఉన్నా పేదలకు వైద్యమేదీ?

- ఏఎఫ్‌పీఐ తెలుగు రాష్ట్రాల సదస్సులో జస్టిస్ ఎన్‌వీ రమణ

సాక్షి, హైదరాబాద్: దేశ బడ్జెట్ రూ. లక్షల కోట్లు ఉన్నప్పటికీ చాలా ప్రాంతాల్లో ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడికి అత్యాధునిక వైద్య సేవలు అందినప్పుడే ఆరోగ్య భారతం సాకారమవుతుందన్నారు. అకాడమీ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్‌పీఐ) ఆధ్వర్యంలో 'ప్రివెంటివ్ కేర్ ఇన్ క్లినికల్ ప్రాక్టీస్-రోల్ ఆఫ్ ఫ్యామిలీ ఫిజీషియన్స్' అంశంపై శనివారం హైదరాబాద్‌లో సదస్సు జరిగింది. ఏఎఫ్‌పీఐ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సుకు మాజీ సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ జనాభా పెరుగుతోందని, అందుకు తగ్గట్లుగా వైద్యులు తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏటా సగటున లక్ష మంది డాక్టర్లుగా పట్టాలు పొందుతున్నారన్నారు. కోవిడ్ వ్యాప్తి తర్వాత ప్రజల జీవన వ్యయం పెరిగిందని, ఈ క్రమంలో వైద్య ఖర్చులు విపరీతంగా పెరిగాయని ఎన్‌వీ రమణ వివరించారు. అప్పుడు కార్పొరేటు ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం రాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. కొన్నిచోట్ల వైద్యులు నాడి పట్టకుండా ప్రిస్క్రిప్షన్ రాసి పంపిస్తున్న ఘటనలు ఉన్నాయని, అలాంటి వైఖరి కూడా సరికాదన్నారు. వైద్యవిద్యపట్ల ఆసక్తి ఉన్నప్పటికీ చాలా మంది ఈ రంగాన్ని ఎంచుకోవడంలో ఆసక్తి చూపడం లేదని జస్టిస్ ఎన్‌వీ రమణ అభిప్రాయపడ్డారు. వైద్యవిద్య ఖర్చుతో కూడుకున్నదని, అదేవిధంగా సుదీర్ఘకాలంపాటు చదువు కొనసాగించాల్సి వస్తుందని, కోర్సు పూర్తయ్యాక ప్రాక్టీసు పెట్టుకోవడం, స్థిరపడటానికి సైతం ఎక్కువ సమయం పడుతోందని... ఇదంతా ఆలోచించి ఈ రంగానికి పరిమిత సంఖ్యలోనే ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులు, వైద్య సిబ్బంది చేసిన సేవలు అత్యంత గొప్పవని ఎన్‌వీ రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎఫ్‌పీఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రమణ్‌కుమార్, ఏపీ చాప్టర్ అధ్యక్షురాలు డాక్టర్ మల్లీశ్వరమ్మ, తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రోస్తోవ్‌లో యుద్ధ ట్యాంకుపై వాగ్నర్ గ్రూప్ సభ్యుడు



సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉన్న 'పీఎంసీ వాగ్నర్ సెంటర్' కార్యాలయం వద్ద రష్యా పోలీసులు


రోస్తోవ్ నగరంలో ఓ పౌరుడిని నిర్బంధించిన వాగ్నర్ సభ్యులు

గర్జించిన చెఫ్

వంటవాడి నుంచి ప్రైవేటు సైన్యం దాకా
ప్రిగోజిన్ ప్రస్థానంలో ఎన్నో మలుపులు

ఉక్రెయిన్ సహా వివిధ దేశాల మిలటరీ ఆపరేషన్లలో రష్యా అధినేత పుతిన్‌కు అండదండగా ఉన్న ప్రైవేట్ సైనిక సంస్థ వాగ్నర్ చీఫ్ యెవ్‌గెనీ ప్రిగోజిన్ హఠాత్తుగా రష్యన్ సైన్యంపై తిరుగుబాటు చేయడానికి ఎన్నో కారణాలున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రలోవాగ్నర్ సంస్థకి తగిన గుర్తింపు రాలేదు. గుర్తింపు అంతా రక్షణ మంత్రి షొయిగు కొట్టేస్తున్నారని రగిలిపోతున్నారు. ఈ ఏడాది జనవరిలో ఉక్రెయిన్‌లో డొనెట్స్క్ ప్రాంతంలో సొలెడార్‌ను ఆక్రమించడంలో వాగ్నర్ సైనికులు ప్రాణాలు పణంగా పెడితే రష్యా రక్షణ శాఖ దానిని తమ ప్రతిభగా ప్రచారం చేసుకోవడం ప్రిగోజిన్ సహించలేకపోయారు. ఉక్రెయిన్‌లో ఇతర నగరాలు స్వాధీనం చేసుకోవడానికి తాను సైన్యాన్ని సిద్ధం చేసినప్పటికీ రష్యా టాప్ జనరల్ వలెరి గెరసిమోవ్ మారణాయుధాల్ని సరఫరా చేయడంలో విఫలం కావడం కూడా ఆయనని అసహనానికి లోను చేసింది. రక్షణ మంత్రి షొయిగు ఆదేశాల మేరకు వాగ్నర్ సంస్థ సైనిక శిబిరాలపై జరిగిన దాడుల్లో వేలాది మంది సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో తిరుగుబాటుకు సిద్ధమయ్యానని ప్రిగోజిన్ విడుదల చేసిన వీడియోల్లో ఆగ్రహంతో ఊగిపోతూ చెబుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని రష్యా సమర్థించుకునే స్థితిలో లేదని అందుకే మిలటరీ నాయకత్వాన్ని కూల్చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. 'యుద్ధం అవసరం ఉంది. అందుకే సెర్గీ మార్షల్ అయ్యారు. ఆయన రెండో హీరోగా పతకాలు అందుకోవచ్చు. కానీ ఉక్రెయిన్ నిస్సైనీకరణ కు యుద్ధం అవసరం లేదు'అని ప్రిగోజిన్ చెబుతున్నారు. తాను చేస్తున్నది సైనిక తిరుగుబాటు కాదు, న్యాయ పోరాటమన్నది ప్రిగోజిన్ వాదనగా ఉంది.


2011లో మాస్కోలోని రెస్టారెంట్‌లో ప్రిగోజిన్‌తో పుతిన్

ఎవరీ ప్రిగోజిన్?

ఒకప్పుడు అధ్యక్షుడు పుతిన్ దగ్గర చెఫ్. విదేశీ ప్రముఖులు ఎవరైనా వస్తే స్వయంగా గరిటె పట్టి వండి వడ్డించేవారు. ఇప్పుడు తుపాకీ పట్టుకొని ఎదురు తిరుగుతున్నారు. ఒక రెస్టారెంట్‌తో మొదలైన ఆయన ప్రయాణం ఒక దేశంపైనే తిరుగుబాటు చేసే స్థాయికి ఎదిగింది.

- 1961 జూన్ 1న లెనిన్‌గ్రాడ్ (ప్రస్తుతం సెయింట్ పీటర్స్‌బర్గ్)లో జన్మించారు.
- టీనేజీలోనే దొంగతనాలు, దోపిడీలు చేసి 13 ఏళ్లపాటు జైల్లో ఉండి 1990లో బయటకు వచ్చాడు.
- జైలు నుంచి బయటకి వచ్చాక ఫుడ్ బిజినెస్ మొదలు పెట్టారు. ధనికులు ఉండే ప్రాంతంలో ఒక రెస్టారెంట్ ప్రారంభించారు.
- సంపన్నులతో పరిచయాలు పెంచుకొని వ్యాపారంలో ఎదిగారు.
- ప్రిగోజిన్‌కు చెందిన ఒక రెస్టారెంట్‌కు పుతిన్ వస్తూ ఉండడంతో ఆయనతో పరిచయమైంది. ఆ తర్వాత ప్రిగోజిన్ జీవితమే మారిపోయింది.
- అప్పట్లో రష్యా ప్రభుత్వంలో కీలకంగా ఉన్న పుతిన్ ద్వారా రష్యా ప్రభుత్వం ఇచ్చే అధికారిక విందుల్ని ఏర్పాటు చేసే కాంట్రాక్ట్ లభించింది.
- 2001లో పుతిన్ అధ్యక్షుడయ్యాక ప్రభుత్వానికి చెందిన సైనిక, పాఠశాలల్లో ఫుడ్ కాంట్రాక్ట్‌లు కూడా ప్రిగోజిన్‌కే దక్కాయి. అధికారంలో ఉన్న వారితో ఎలా మెలగాలో ప్రిగోజిన్‌కు వెన్నతో పెట్టిన విద్య.
- 2006లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ రష్యాలో పర్యటించి విందుని ఆస్వాదించాక ప్రిగోజిన్‌ను 'పుతిన్ చెఫ్'అని పిలిచారు. అప్పట్నుంచి అదే పేరు స్థిరపడింది.
- రష్యా సందర్శనకు విదేశీ ప్రముఖులు ఎవరు వచ్చినా పుతిన్‌తో వారు దిగిన ఫొటోల్లో ప్రిగోజిన్ తప్పనిసరిగా కనిపించేవారు. ఆతిథ్య రంగంలో కోట్లాది రూపాయల కాంట్రాక్ట్‌లు అతని సొంతమయ్యాయి.
- 2012లో ప్రభుత్వ స్కూళ్లకు కేటరింగ్ నడపడం కోసమే 105 కోట్ల రూబుల్స్ కాంట్రాక్ట్ దక్కింది.
- అలా వచ్చిన డబ్బులతో ప్రిగోజిన్ వాగ్నర్ అనే కిరాయి సైన్యాన్ని ఏర్పాటు చేశారు.
- మొదట్లో వాగ్నర్ సంస్థ తన దేనని ఆయన బాహాటంగా చెప్పుకోలేదు. చిట్టచివరికి 2021లో వాగ్నర్ సంస్థ తన దేనని అంగీకరించారు.
- 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కి అనుకూలంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయించింది ప్రిగోజిన్ అనే అనుమానాలున్నాయి. అప్పట్నుంచి అమెరికా అతనిపై నిషేధం విధించింది.

వాగ్నర్ సంస్థ ఏం చేస్తుందంటే..?

- 2014లో క్రిమియాని ఆక్రమించాలని పుతిన్ ప్రణాళికలు సిద్ధం చేసినప్పుడు యెవ్‌గెనీ ప్రిగోజిన్‌తో తానే ఈ సంస్థను ఏర్పాటు చేయించారన్న ప్రచారమైతే ఉంది.
- క్రిమియా ఆక్రమణలో తమ చేతికి మట్టి అంటకుండా ఉండడానికే ఈ ప్రైవేటు సైన్యాన్ని పుతిన్ రంగంలోకి దింపారన్న ప్రచారం ఉంది.
- రష్యాలో ప్రైవేటు సైన్యం చట్ట విరుద్ధం. అయినప్పటికీ రష్యా రక్షణ శాఖ కిరాయి సైన్యాన్ని చూసి చూడనట్టుగా వదిలేసేది.
- క్రిమియా తర్వాత తూర్పు ఉక్రెయిన్‌లో డాన్‌బాస్‌లో రష్యా అనుకూల వర్గానికి మద్దతుగా పని చేసి ఆ ఆపరేషన్‌లో విజయం సాధించింది.అలా వాగ్నర్ కార్యకలాపాలు విస్తరించాయి.
- సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసాద్ ప్రభుత్వాన్ని కాపాడడంలో కీలకంగా వ్యవహరించింది.
- లిబియా, మొజాంబిక్, మాలి, సూడాన్, ది సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనెజులా ఇలా ఎక్కడ ఘర్షణలు అట్టుడికినా రష్యా జోక్యం ఉంటే అక్కడ తప్పకుండా వాగ్నర్ గ్రూప్ ప్రత్యక్షమయ్యేది.
- ఓ రకంగా వాగ్నర్ పుతిన్‌కు చెందిన కిరాయి సైన్యంగామారింది.
- ఈ గ్రూపులో మాజీ సైనికులే సభ్యులుగా ఉంటారు. బ్లూమ్‌బర్గ్ సంస్థ లెక్కల ప్రకారం ఈ గ్రూపులో 60 వేల మంది సైనికులు ఉన్నారు.

ఉక్రెయిన్ యుద్ధంలో కీలకం

ఏడాదిన్నర క్రితం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలు పెట్టినప్పట్నుంచి వాగ్నర్ సైనికులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రెండు వారాల్లో నెగ్గేస్తామన్న పుతిన్ భ్రమలు తొలగిపోవడంతో వాగ్నర్ సైనికులు మరింత దూకుడుగా ముందుకెళ్లారు. ప్రిగోజిన్ వారు తన సైనికులేనంటూ బహిరంగంగా అంగీకరించడమే కాకుండా యుద్ధాన్ని ముమ్మరం చేశారు. ఖైదీలను సైనికులుగా చేర్చుకున్నారు. ఈ యుద్ధంలో సంస్థకు చెందిన 50 వేల మంది పాల్గొన్నారు. కీలక నగరాల స్వాధీనంలో వీరే ముందున్నారు. బఖ్‌ముత్ కోసం జరిగిన పోరులో 20 వేల మంది మరణించారు.

- సాక్షి నేషనల్ డెస్క్

సంక్షోభంలో రష్యా

- సాయుధ తిరుగుబాటుకు దిగిన ప్రైవేటు సైన్యం
- కిరాయి సైన్యం వాగ్నర్ సంస్థ గుప్పిట్లో రోస్తోవ్ నగరం
- ప్రిగోజిన్ వెన్నుపోటు పొడిచారని పుతిన్ మండిపాటు

మాస్కో: ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా యుద్ధం చేస్తున్న రష్యా అనూహ్య పరిణామాలతో అంతర్గత సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఇన్నాళ్లూ ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున పోరాడిన ప్రైవేటు సైనిక సంస్థ వాగ్నర్ శుక్రవారం రాత్రికి రాత్రే ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసింది. రష్యా మిలటరీ నాయకత్వాన్ని కూల్చివేస్తామని వాగ్నర్ చీఫ్ యెవ్‌గెనీ ప్రిగోజిన్ గర్జించారు. తమ సంస్థకు చెందిన బలగాలను లక్ష్యంగా చేసుకొని రష్యా సైన్యం దాడులకు దిగుతోందని అందుకే ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. రష్యాలోని ప్రధాన నగరమైన రోస్తోవ్ దాన్ తమ అధీనంలోనే ఉందని ఆయన ప్రకటించారు. రష్యా రక్షణ మంత్రి సెర్గీ షొయిగును లక్ష్యంగా చేసుకుంటూ పలు వీడియోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. తమ సంస్థపై సెర్గీ దాడులు చేయిస్తున్నారని ఆయనను విడిచిపెట్టబోమంటూ ఆగ్రహావేశాలతో వీడియోలో హెచ్చరికలు జారీ చేశారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత అంతరంగికుడైన ప్రిగోజిన్ ఈ తిరుగుబాటుకు పాల్పడడాన్ని ప్రభుత్వంలో ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పరిణామాలతో రష్యాలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రిగోజిన్‌ను నిలువరించడానికి తన సొంత దేశంలోనే రష్యన్ మిలటరీ దాడులకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కల్లోల పరిస్థితుల మధ్య ఏది వాస్తవమో, ఏది కాదో అన్న గందరగోళం కూడా ఏర్పడింది. ఒకానొక దశలో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాస్కో విడిచి పరారయ్యారన్న వార్తలు హల్‌చల్ చేశాయి. అయితే అందులో నిజం లేదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు ప్రిగోజిన్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత రెండు దశాబ్దాలుగా ఎన్నడూ లేని విధంగా అధ్యక్షుడు పుతిన్ పదవీ గండాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ తిరుగుబాటుపై జాతినుద్దేశించిన ప్రసంగించిన పుతిన్ ప్రిగోజిన్ పేరు ప్రస్తావించకుండా దేశద్రోహానికి పాల్పడ్డారని, వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. తిరుగుబాటు చేసిన వారందరినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. దేశంలో బలగాలను, అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేశామని, ఎలా ముందుకు వెళ్లాలో ఆదేశాలిచ్చామని చెప్పారు. రష్యా ఎఫ్ఎస్‌బీ సెక్యూరిటీ సర్వీస్ ప్రిగోజిన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసింది.


పుతిన్


ప్రిగోజిన్

తాత్కాలిక విరమణ

బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంతో శనివారం రాత్రికల్లా ఇరువర్గాల మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరింది. మాస్కో దిశగా వెళుతున్న వాగ్నర్ గ్రూపు సైనికులను ఆగిపోవాల్సిందిగా యెవ్‌గెనీ ప్రిగోజిన్ ఆదేశాలు ఇచ్చారు. రష్యన్ల రక్తం చిందకూడదనే ఉద్దేశంతోనే మాస్కో దిశగా ముందంజ వేయడాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లోని తమ స్థావరాలకు మళ్లాల్సిందిగా తమ బలగాలకు ఆదేశాలు జారీచేసినట్లు వెల్లడించారు. వాగ్నర్ గ్రూపు సైనికుల రక్షణకు పుతిన్ నుంచి హామీ లభించిందని మధ్యవర్తిత్వం వహించిన లుకషెంకో ఒక ప్రకటనలో తెలిపారు.

పుతిన్ తప్పు చేశారు : ప్రిగోజిన్

పుతిన్ ప్రసంగం అనంతరం ప్రిగోజిన్ మరో ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. తమను దేశద్రోహులమని పేర్కొని పుతిన్ అతి పెద్ద తప్పు చేశారన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంలో పోరాటం చేసిన తామే అసలు సిసలు దేశభక్తులమని అన్నారు. తాము ప్రభుత్వానికి లొంగి పోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

25వేల మంది సైన్యంతో తిరుగుబాటు

ఉక్రెయిన్ యుద్ధభూమిలో ఉన్న వాగ్నర్ సైనికుల్ని వెనక్కి రప్పించిన ప్రిగోజిన్ రోస్తోవ్ దాన్ నగరంలోసైనిక ప్రధాన కార్యాలయం, ఇతర సైనిక స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్నట్టు చెబుతున్నారు. నగరంలో మిలటరీ వాహనాలు, ట్యాంకుల్ని మోహరించిన వీడియోలు కూడా విడుదల చేశారు. ఒక్క తుపాకీ తూటా పేలకుండానే తాము మిలటరీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నామని ప్రిగోజిన్ చెప్పారు. రక్షణ మంత్రి సెర్గీ షొయిగు, మిలటరీ జనరల్ గెరాసిమోవ్ రోస్తోవ్‌లోని మిలటరీ కార్యాలయంలో తనతో సమావేశం కావాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ నెరవేర్చకపోతే రాజధాని మాస్కోని ముట్టడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. వాగ్నర్ సంస్థకు చెందిన దాదాపుగా 25 వేల మంది సైనికులు మాస్కోదిశగా కదులుతున్నట్టు తెలుస్తోంది. మాస్కోకి దక్షిణంగా 360 కి.మీ. దూరంలోని లిపెట్క్ ప్రావిన్స్‌లో వాగ్నర్ బలగాలు, ఇతర ఆయుధాల్ని మోహరించినట్టుగా ప్రిగోజిన్ విడుదల చేసిన వీడియోల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని లిపెట్క్ ప్రావిన్స్ గవర్నర్ ఇగోర్ అర్టమోనోవ్ కూడా ధ్రువీకరించారు. వాగ్నర్ సైన్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వ సేనలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజల భద్రతకు ఎలాంటి ప్రమాదమూ లేదని చెప్పారు.

బహిరంగ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున జనం గుమిగూడే కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు మాస్కో ప్రాంత గవర్నర్ తెలిపారు. విద్యా సంస్థలను జులై ఒకటి దాకా మూసివేసినట్లు తెలుస్తోంది.

పూర్తి బలహీనంగా రష్యా : జెలెన్‌స్కీ

రష్యాలో అంతర్గత సంక్షోభంతో ఆ దేశం పూర్తి స్థాయిలో బలహీనపడిపోయిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. చెడు మార్గాన్ని అనుసరించే వారందరూ తమను తామే నాశనం చేసుకుంటారన్నారు. "చాలా కాలంగా రష్యా తన బలహీనతల్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోంది. ప్రభుత్వంలో ఉన్న వారి మూర్ఖత్వాన్ని దాచిపెడుతూ వస్తోంది. ఇక ఏదీ దాచి ఉంచలేరు. అబద్ధాలు చెప్పలేరు. రష్యా తమ సైన్యాన్ని దళాలు, కిరాయి సైన్యం ఉక్రెయిన్‌లో ఎంత కాలం ఉంచుతుందో అంత ఎక్కువ బాధను ఆ దేశం కూడా ఎదుర్కొంటుంది" అని జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు.

రెండేళ్ల చిన్నారి చేతిలో పేలిన తూటా

ఒహాయో: అమెరికా తుపాకుల సంస్కృతికి నిండు గర్భిణి బలైన విషాద ఘటన ఒహాయోలో చోటుచేసుకుంది. గదిలో బుల్లెట్లతో నిండిన గన్‌ను ఆటబొమ్మగా భావించిన రెండేళ్ల వయసు బాలుడు తన తల్లివైపు గురిపెట్టి కాల్చాడు. ఈ ఘటనలో ఎనిమిది నెలల గర్భవతి అయిన తల్లి రక్తమోడుతూ ఆస్పత్రిలో ప్రాణాలు విడిచారు. గత వారం జరిగిన ఘటన తాలూకు వివరాలను తాజాగా అమెరికా పోలీసులు వెల్లడించారు. వారి తెలిపిన ప్రకారం.. 31 ఏళ్ల లారా ఇలిగ్ అనే మహిళ ఒహాయోలో భర్త, రెండేళ్ల కుమారుడితో కలిసి ఉంటోంది. గత శుక్రవారం మధ్యాహ్నం పడకగదిలో లాండ్రీ పనిలో తలమునకై ఉంది. అదే సమయంలో 'బేబీ గేట్ల'ను దాటుకుని ఆమె వెనకాలే వచ్చిన రెండేళ్ల కుమారుడు అక్కడే గదిలో ఉన్న సిగ్ సాయర్ మైక్రో 9ఎంఎం గన్‌ను చేతిలోకి తీసుకుని తల్లిని వెనకనుంచి షూట్‌చేశాడు. దీంతో తీవ్రస్రావమై ఆమె వెంటనే 911కు పలుమార్లు ఫోన్‌చేసింది. విషయం తెల్సుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికొచ్చి ఆమెను ఆస్పత్రికి తరలించారు. 33 వారాల గర్భిణి అయిన ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేసినా నవజాత శిశువును కాపాడలేకపోయారు. ప్రసవం అయిన మూడు గంటల తర్వాత తల్లి సైతం కన్నుమూసింది. ఘటన జరిగిన ఇంట్లో బుల్లెట్లు లోడ్‌చేసిన మరో షాట్‌గన్, రైఫిల్‌ను పోలీసులు కనుగొన్నారు.

మణిపూర్‌కు అఖిలపక్షాన్ని పంపించాలి

- ఆల్ పార్టీ భేటీలో కాంగ్రెస్, టీఎంసీ డిమాండ్
- చేయగలిగిందంతా చేస్తున్నామన్న హోం మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ/ఇంఫాల్: మణిపూర్‌లో పరిస్థితులపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అఖిలపక్ష భేటీ నిర్వహించింది. హోం మంత్రి అమిత్ షా అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, టీఎంసీ, డీఎంకే, ఏడీఎంకే, బీజేడీ, ఆప్, ఆర్జేడీ, శివసేనతోపాటు వామపక్షాల పార్టీల నేతలు హాజరయ్యారు. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, నిత్యానంద్ రాయ్, అజయ్ కుమార్ మిశ్రా, హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లా, ఐబీ డైరెక్టర్ తపన్ డేకా కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పేందుకు కేంద్రం తీసుకుంటున్న పలు చర్యలను హోం మంత్రి అమిత్ షా వారికి వివరించారు. ప్రధాని మోదీ స్వయంగా ప్రతిరోజూ అక్కడి పరిస్థితులపై వాకబు చేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అయితే, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు వెంటనే అఖిలపక్ష బృందాన్ని పంపించాలని కాంగ్రెస్, టీఎంసీ సహా పలు పార్టీల నేతలు కోరారు. శాంతి భద్రతలను కాపాడటంలో రాష్ట్ర యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, సీఎం బిరెన్ సింగ్‌ను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని ఎస్పీ కోరింది. హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ..రాష్ట్రంలో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు కేంద్రం చేయగలిగిందంతా చేస్తోందని చెప్పారు. అఖిలపక్ష బృందాన్ని పంపించడంపై అమిత్ షా ఎటువంటి ప్రకటన చేయలేదని అనంతరం బీజేపీ మణిపూర్ ఇన్‌చార్జి సంబిత్ పాత్ర మీడియాకు తెలిపారు. ప్రభుత్వం మణిపూర్‌ను మరో కశ్మీర్‌లాగా మార్చాలనుకుంటున్నట్లుందని అక్కడి పరిస్థితులపై టీఎంసీ నేత డెరెక్ ఒ బ్రియాన్ మీడియాతో వ్యాఖ్యానించారు.

మణిపూర్‌లో మంత్రి గోదాముకు నిప్పు

మణిపూర్‌లో నిరసనకారుల గుంపు మరోసారి రెచ్చిపోయింది. శుక్రవారం రాత్రి తూర్పు ఇంఫాల్ జిల్లా చింగారెల్‌లోని మంత్రి ఎల్.సుసింద్రోకు చెందిన ప్రైవేట్ గోదాముకు నిప్పుపెట్టడంతో అది కాలిబూడిదయింది. అనంతరం ఖురాయ్‌లోని మంత్రి ఇంటికి నిప్పు పెట్టేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారిపై బాష్పవాయువును ప్రయోగించామన్నారు.

భారత్‌లో పెట్టుబడులకు ఇదే మంచి తరుణం

- అమెరికా పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ పిలుపు
- వాషింగ్టన్‌లో వ్యాపారదిగ్గజాలతో భేటీ



వాషింగ్టన్: భారత్‌లో మరింత మెరుగైన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇదే మంచి తరుణమని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత వ్యాపార రంగంలో పారదర్శకమైన, సానుకూలమైన పాత్ర పోషించేందుకు అనువైన వాతావరణాన్ని భారత్, అమెరికా సంయుక్తంగా సృష్టించాయని ఆయన ఉద్ఘాటించారు. అమెరికా పర్యటనలో భాగంగా శుక్రవారం వాషింగ్టన్‌లోని కెన్నడీ సెంటర్‌లో అమెరికాకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు, భారతీయ సంతతి వ్యక్తులు, దాతలతో మోదీ భేటీ అయ్యారు. 'ఇరు దేశాల భాగస్వామ్యం అనేది అనువుగా మార్చుకున్న సంబంధం కాదు. ఇది పరస్పర వాగ్దానాలు, నిబద్ధతకు నిదర్శనం' అని మోదీ నొక్కిచెప్పారు. ' వాషింగ్టన్‌లో భిన్న రంగాల దిగ్గజాలతో భేటీ అద్భుతంగా కొనసాగింది. ఇందులో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ సైతం పాల్గొనడం విశేషం. భారత ప్రగతిపథ ప్రస్థానంలో భాగమయ్యేందుకు, దేశ అవకాశాల గనిని ఒడిసిపట్టేందుకు అమెరికా పెట్టుబడిదారులకు ఇదే చక్కని సమయం' అని మోదీ ట్వీట్‌చేశారు.

భారత్‌లో 75,000 కోట్ల పెట్టుబడి: గూగుల్

'భారత్‌లో దాదాపు రూ.75,000 కోట్ల(10బిలియన్ డాలర్ల) పెట్టుబడి పెట్టబోతున్నాం. ప్రధాని మోదీతో భేటీ సందర్భంగా సంబంధిత వివరాలు ఆయనతో పంచుకున్నాను' అని సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు. ఇండియా డిజిటైజేషన్ ఫండ్‌లో భాగంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఉన్న గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీ(గిఫ్ట్)లో తమ గ్లోబల్ ఫిన్‌టెక్ వ్యాపారకార్యకలాపాలను ప్రారంభిస్తామని గూగుల్ వెల్లడించింది. జీపేకు సపోర్ట్‌గా ప్రత్యేక కార్యకలాపాలను 'గిఫ్ట్'లో మొదలుపెడతారని సంస్థ అధికార ప్రతినిధి ఒకరు శనివారం పేర్కొన్నారు. 'ఫిన్‌టెక్ రంగంలో భారత నాయకత్వాన్ని గూగుల్ గుర్తిస్తోంది. అందుకే భారత్‌లో చిన్న, భారీ పరిశ్రమలకోసం సేవలు అందిస్తాం. దాంతోపాటే అమెరికాసహా ప్రపంచదేశాలకు ఇక్కడి నుంచే సేవలు కొనసాగుతాయి. ఈ ఏడాది చివరినాటికి ముఖ్యంగా మహిళల సారథ్యంలో మొదలయ్యే అంకుర సంస్థలకు మద్దతుగా నిలుస్తాం' అని అధికార ప్రతినిధి చెప్పారు.

అమెజాన్ మరో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

అదనంగా 15 బిలియన్ డాలర్లు (రూ.1,23,000 కోట్లు) పెట్టుబడి పెట్టడం ద్వారా భారత్‌లో తన ఉనికిని మరింత పెంపొందించుకోవాలని అమెజాన్.కామ్ భావిస్తున్నట్లు అమెజాన్ సీఈవో ఆండీ జస్సీ వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం సందర్భంగా ఆయన ఈ విషయాలను తెలియజేశారు. ఈ అదనపు పెట్టుబడి 2030 నాటికి భారత్‌లోని వివిధ వ్యాపారాలలో సంస్థ మొత్తం పెట్టుబడిని 26 బిలియన్లకు (రూ.2,13,200 కోట్లకు) చేరుస్తుందని జస్సీ పేర్కొన్నారు. భారతీయ స్టార్టప్‌లను ప్రోత్సహించడం, ఉద్యోగాల కల్పన, ఎగుమతులను సులభతరం చేయడం, డిజిటల్ పరివర్తన, గ్లోబల్ మార్కెట్లో అభివృద్ధి చెందడానికి వ్యక్తులు వంటి అంశాలపై చర్చించారు.

ఈజిప్టుకు చేరుకున్న ప్రధాని మోదీ

కైరో: అమెరికాలో పర్యటన ముగించుకున్న ప్రధాని మోదీ శనివారం ఈజిప్టులో రెండు రోజుల పర్యటనకు గాను కై రో చేరుకున్నారు. కై రో విమానాశ్రయంలో మోదీకి ఈజిప్టు ప్రధానమంత్రి మొస్తాఫా మద్‌బౌలీ ఆలింగనంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మోదీ సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు.

ఆయనకు బస ఏర్పాటు చేసిన హోటల్ వద్ద..భారత సంతతి ప్రజలు త్రివర్ణ పతాకాలు చేబూని, మోదీ..మోదీ.. వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. చీర ధరించిన ఈజిప్టు మహిళ ఒకరు హిందీ సినిమా షోలే లోని 'యే దోస్తీ హమ్ నహీ ఛోడేంగే'పాట పాడుతూ మోదీకి స్వాగతం పలికారు. ఆ గీతం వినగానే ఆశ్చర్యానికి లోనైన మోదీ ఆమెను ప్రశంసించారు. తనకు హిందీ పెద్దగా తెలియదని, భారత్‌కు ఎప్పుడూ వెళ్లలేదని ఆమె చెప్పారు. మీరు ఈజిప్షియన్ అయినా అచ్చు భారతీయ మహిళ మాదిరిగానే ఉన్నారని మోదీ ప్రశంసించారు. కాగా, భారత ప్రధాని ఒకరు ఈజిప్టులో పర్యటించడం 26 ఏళ్లలో ఇదే ప్రథమం. వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరు దేశాలు ఆసక్తితో ఎదురు చూస్తున్న వేళ జరుగుతున్న ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం మోదీ ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసితో భేటీ అవుతారు. ప్రధాని మద్‌బౌలీ కేబినెట్ సభ్యులతో మోదీ రౌండ్‌టేబుల్ సమావేశం ఉంటుంది. ఈజిప్టు గ్రాండ్ ముఫ్తి డాక్టర్ షౌకి ఇబ్రహీం అబ్దెల్ కరీం అల్లాం సహా పలువురు ప్రముఖులతో ప్రధాని చర్చలు జరుపుతారు. ఆదివారం ప్రధాని మోదీ కైరోలోని చారిత్రక అల్-హకీం మసీదును సందర్శిస్తారని ఈజిప్టులో భారత్ రాయబారి అజిత్ గుప్తే తెలిపారు. భారత్‌లోని దావూది బోహ్రా తెగ ముస్లింలు ఈజిప్టుకు చెందిన వారే. 11వ శతాబ్దంలో ఈజిప్టును పాలించిన ఫతిమిద్ వంశస్తులు అల్ హకీం మసీదును నిర్మించారు. బోహ్రా ముస్లింలు, ఈజిప్టు ప్రభుత్వంతో కలిసి చేపట్టిన మసీదు పునరుద్ధరణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి.

నియంతృత్వ శక్తులను ఓడిద్దాం: తేజస్వీ యాదవ్



పట్నా: దేశంలోని నియంతృత్వ శక్తులను ఓడిద్దామని కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను ఆర్జేడీ నేత, లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీ యాదవ్ పరోక్షంగా విమర్శించారు. పట్నాలో శుక్రవారం విపక్ష పార్టీల భేటీపై శనివారం బిహార్ డెప్యూటీ సీఎం అయిన తేజస్వీ స్పందించారు. ' కన్యాకుమారి నుంచి కశ్మీర్‌దాకా నేతలంతా నియంతృత్వ శక్తులను ఓడిద్దామని విపక్షాలభేటీలో ప్రతినబూనారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు మోదీ గురించో మరే ఇతర వ్యక్తి గురించో కాదు. ప్రజా సంక్షేమం గురించి. విపక్షాల ఉమ్మడి కార్యాచరణ తదితర అంశాలపై వచ్చేనెలలో సిమ్లాలో జరిగే సమావేశంలో చర్చిస్తాం. ప్రస్తుతానికి ఇక్కడ తొలి అడుగు పడింది. గతంలో చరిత్రాత్మక చంపారన్ సత్యాగ్రహ ఉద్యమం, జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాలు బిహార్ నుంచే మొదలయ్యాయి ' అని అన్నారు. ' సమావేశంలో ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. ప్రతీ అంశాన్ని సామరస్యపూర్వక పరిష్కారం కోసమే స్వీకరించి చర్చించాం' అని చెప్పారు. ఢిల్లీలో పరిపాలన సేవలపై కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌లో కాంగ్రెస్ వైఖరి వెల్లడించాలని ఆప్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ నిరాకరిస్తుండటంతో శుక్రవారం భేటీ తర్వాత సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొనకుండానే కేజ్రీవాల్ ఢిల్లీకి వెనుతిరిగారు. ఈ విషయంపైనే తేజస్వీపైవిధంగా స్పందించారు. విపక్షాల భేటీని బీజేపీ అగ్రనేత అమిత్ షా ఫొటో సెషన్‌గా పేర్కొంటూ విమర్శించడంపై తేజస్వీ స్పందించారు. ' ఫొటో సెషన్ అంటే ఏమిటో వారికే బాగా తెలుసునన్నారు.

నూతన దంపతులు సహా అయిదుగురిని చంపి..

మెయిన్‌పురి: ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. నూతన దంపతులతోపాటు మరో ఇద్దరు కుటుంబసభ్యులను, ఓ స్నేహితుడిని ఓ వ్యక్తి గొడ్డలితో నరికి చంపాడు. అనంతరం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోను యాదవ్(22), సోని(20)లకు శుక్రవారమే వివాహమైంది. రాత్రి బారాత్ వేడుక జరిగింది. అనంతరం అందరూ నిద్రిస్తుండగా సోను సోదరుడు శివ్ వీర్ యాదవ్(28) గొడ్డలితో నూతన దంపతులతోపాటు మరో సోదరుడు, బావ మరిది సౌరభ్, స్నేహితుడిని చంపేశాడు. తన భార్య, అత్తపైకి తుపాకీతో కాల్పులు జరపగా వారు గాయపడ్డారు. అనంతరం నిందితుడు శివ్ వీర్‌యాదవ్ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘాతుకానికి కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

సాక్షి 24|7 కర్ణాటక

KARNATAKA

ఆదివారం : 25 : జూన్ : 2023



వస్త్ర సోయగం

చీరలపై మహిళల వ్యామోహం ఎనలేనిది. బెంగళూరు జేపీ నగరలో వీవ్స్ పేరుతో వస్త్ర ప్రదర్శన ఆరంభమైంది. మేళాలో పట్టు చీరలను పరిశీలిస్తున్న మహిళలు

న్యూస్‌రీల్

టోల్ పెంపుపై ధర్నా



ధర్నా చేస్తున్న కన్నడపర సంఘాల కార్యకర్తలు

దొడ్డబళ్లాపురం: బెంగళూరు–మైసూరు ఎక్స్‌ప్రెస్‌వే మార్గంలో టోల్ చార్జీలను పెంచడాన్ని ఖండిస్తూ కన్నడభాషా సంఘాలు శనివారంనాడు కణమిణికి టోల్ వద్ద భారీ ధర్నా చేపట్టాయి. నేషనల్ హైవే అథారిటీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టోల్‌ను ధరలు తక్షణం తగ్గించాలని డిమాండు చేసారు. ఈ సందర్భంగా పోలీసులకు, నిరసనకారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 22 శాతం టోల్ చార్జీలను పెంచడం దారుణమని నేతలు మండిపడ్డారు. వాహనాలకు ఆటంకం కలకగడంతో పోలీసులు కొందరు ధర్నాకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

విద్యార్థులకు గుడ్ల సంఖ్య పెంచాలి



విద్యాలయాల సమస్యలపై చర్చ

తుమకూరు: రాష్ట్ర ప్రభుత్వం సర్కారీ పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు వారంలో ఒక కోడి గుడ్డు ఇస్తోందని, దానిని వారంలో మూడు సార్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ వై.ఎ.నారాయణ స్వామి డిమాండ్ చేశారు. శనివారం తుమకూరులో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల సమస్యలపై సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ 8వ తరగతితో పాటు 9, 10వ తరగతి విద్యార్థులకు కూడా కోడి గుడ్డు పంపిణీ చేయాలని కోరారు. త్వరలో అసెంబ్లీలో విద్యార్థుల సమస్యలపై చర్చిస్తానని చెప్పారు.

సీఎం దక్షిణ ద్వార ప్రవేశం


బనశంకరి: వాస్తు సరిగా లేదనే కారణంతో మూసివేసిన సీఎం కార్యాలయ ద్వారాన్ని శనివారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య తెరిపించారు. అన్నభాగ్యపై అధికారులతో సమావేశం నిర్వహించడానికి విధానసౌధకు వచ్చిన సిద్దరామయ్య.. వాస్తు సరిగా లేదని తన ఆఫీసు దక్షిణ ద్వారం మూసివేసి ఉండడాన్ని చూశారు. అది మూసివేయడం సరికాదని, తెరవాలని సిబ్బందికి సూచించారు. పశ్చిమ ద్వారం నుంచి సిబ్బందితో లోపలికి వెళ్లి దక్షిణ ద్వారం తెరిపించి, అదే ద్వారం ద్వారా తన కార్యాలయంలోకి ప్రవేశించారు.


ఎమ్మెల్యేపై ఎంపీ ధ్వజం

దొడ్డబళ్లాపురం: చిక్కబళ్లాపురం ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్ ఒక పిచ్చోడని, చైల్డ్ ఆర్టిస్ట్‌లా బిహేవ్ చేస్తాడని కోలారు ఎంపీ మునిస్వామి అన్నారు. శనివారం దొడ్డపట్టణంలో మాట్లాడుతూ ప్రదీప్ ఈశ్వర్ రెండో మెంటల్ వెంకట్ అని ధ్వజమెత్తారు.

వేగమార్గం.. భద్రత ముఖ్యం

- బెంగళూరు– మైసూరు ఎక్స్‌ప్రెస్ వే..
- మితిమీరిన వేగంతో అధిక ప్రమాదాలు
- సర్వీసు రోడ్లు, మలుపుల వద్ద యాక్సిడెంట్లు
- 9 నెలల్లో 158 మంది మృత్యువాత
- నియంత్రణ చర్యలకు డిమాండ్లు





బెంగళూరు- మైసూరు ఎక్స్‌ప్రెస్ వేలో వాహనాల సంచారం



ఇటీవల ప్రమాదానికి గురైన ఓ కారు

బనశంకరి: బెంగళూరు– మైసూరు ఎక్స్‌ప్రెస్ వే దేశంలో ప్రముఖ వేగమార్గాల్లో ఒకటిగా పేరుగాంచింది. పది లేన్లతో ఆధునిక రహదారికి అద్దం పడుతుంది. రూ. 8,400 కోట్ల ఖర్చుతో రెండు మహా నగరాల మధ్య మూడు గంటల ప్రయాణ అవధిని గంటన్నరకు తగ్గించే లక్ష్యంతో ఎక్స్‌ప్రెస్ వేని నిర్మించారు. మార్చి 12న ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా ప్రారంభించారు. బెంగళూరు శివార్లలో కుంభళగోడు నుంచి ప్రారంభమై 118 కిలోమీటర్లు పొడవునా ఉంది. రామనగర జిల్లాలో 55 కిలోమీటర్లు, మండ్యలో 58 కిలోమీటర్లు, మైసూరు జిల్లాలో 5 కిలోమీటర్లు వరకు ఉంది.

వాహనాల మితిమీరిన వేగం

అయినప్పటికీ 9 నెలల్లో 595 ప్రమాదాలు సంభవించగా 158 మంది ప్రాణాలు కోల్పోగా 158 మంది గాయపడ్డారు. బెంగళూరు– మైసూరు వేగమార్గంలో వేగానికి పరిమితం లేనట్లుంది. చాలా వాహనాలు 120–140 కిలోమీటర్ల వేగంతో సంచరించడం మామూలు విషయమైంది. అంత వేగాన్ని వాహనాలు భరించలేకపోవడంతో పాటు డ్రైవర్లు నియంత్రణ కోల్పోవడం కూడా జరుగుతుంది. ప్రమాదాలకు ఇదే ప్రధాన కారణమని ఆ మార్గంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ ఒకరు తెలిపారు. చాలా రహదారుల్లో అతి వేగంగా వెళ్లే వాహనాలపై ఇంటర్‌సెప్టర్ ద్వారా నిఘా పెడతారు, కానీ ఎక్స్‌ప్రెస్ వేలో దీనికి ఆస్కారం లేదని చెప్పారు.

సూచిక బోర్డులు, గస్తీ కావాలి

వేగమార్గంలో సూచన బోర్డులు సక్రమంగా అమర్చలేదని, ప్రమాదకర మలుపులు, సర్వీస్ రోడ్ మార్గాల గురించి తెలియకపోవడంతో వాహనదారులు సులభంగా ప్రమాదాలకు చిక్కుతున్నారు. ఇలాంటి అనేక ప్రమాద స్థలాలు అనేకం ఉన్నాయి. అలాగే అతివేగంతో వాహనాల నియంత్రణ కోల్పోయి సంభవించే ప్రమాదాలు సాధారణంగా మారాయి. పోలీసులు, హైవే ప్యాట్రోల్ నిరంతర గస్తీ వ్యవస్థ లేకపోవడంతో వాహనదారులకు సంకోచం లేకుండా పోయింది.

వేగమార్గంలో 2022 సెప్టెంబరు నుంచి 2023 జూన్ 20 వరకు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలు

జిల్లా	ప్రమాదాలు	మృతులు	గాయాలు
రామనగర	283	87	297
మండ్య	282	63	210
మైసూరు	30	08	31

ప్రమాదాల నియంత్రణకు పలు సలహాలు

- ఇప్పటివరకు తరచూ చోటుచేసుకున్న ప్రమాదాల ఆధారంగా అలాంటి స్థలాలను గుర్తించాలి, ప్రమాదం సంభవించిన వెంటనే ఘటనా స్థలానికి వెళ్లడానికి టోయింగ్ వాహనాలను తీసుకెళ్లడం ముఖ్యం. మలుపులు, సర్వీస్ రోడ్ల వద్ద సూచికల బోర్డులు అమర్చాలి. ప్రజలు రోడ్డు దాటడానికి స్కై వాక్‌లను, అండర్‌పాస్‌లను ఎక్కువగా నిర్మించాల్సి ఉందని పలువురు నిపుణులు పేర్కొన్నారు.
- అలాగే హిట్ అండ్ రన్ ప్రమాదాల ఆచూకీ కోసం సీసీ కెమెరాల్ని అమర్చాలి. వాననీరు నిలిచే తగ్గుప్రాంతాల్లో మరమ్మత్తులు చేపట్టాలి.
- సర్వీస్ రోడ్డు మలుపులు ఉన్న చోట సిగ్నల్స్ అమర్చడం, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి
- రోడ్లు పల్లంగా ఉండే చోట్ల వేగ నియంత్రణకు హంప్స్ వేయాలి
- ప్రమాదాలకు కారణాలు, పరిష్కార చర్యల జాబితాను హైవే ప్రాధికారకు అందజేశామని రామనగర జిల్లా ఎస్పీ కార్తీక్‌రెడ్డి తెలిపారు.



శనివారం బెళగావి నగరంలో జల్లు వర్షం కురిసింది. గొడుగు, రెయిన్‌కోట్లలో జనం



గ్యారంటీలు ఇచ్చే వరకు పోరాటం: యడియూరప్ప

బనశంకరి: శాసనసభ సమావేశాల సమయంలో గవర్నర్ ప్రసంగం ముగిసిన తరువాత విధాన సౌధ, గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు దిగుతామని బీజేపీ నేత యడియూరప్ప హెచ్చరించారు. శనివారం జేపీ.నగరలో బీజేపీ కార్యకర్తల భేటీలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు అబద్ధపు హామీలు ఇచ్చి ద్రోహం చేశారని, ఇచ్చిన హామీ ప్రకారం గ్యారంటీలు అందించాలని, నెరవేర్చేవరకూ బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తమ ఎమ్మెల్యేలు, గాంధీ విగ్రహం వద్ద బీజేపీ నేతలతో కలిసి ధర్నా చేస్తారని తెలిపారు. తమ కాంగ్రెస్ స్నేహితులు గ్యారంటీలకు షరతులు విధిస్తున్నారని హేళన చేశారు. బీబీఎంపీ ఎన్నికల్లో స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి వస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 25 స్థానాల్లో గెలుపొందడం ద్వారా నరేంద్రమోదీకి కానుకగా ఇవ్వాలన్నారు.

27 నుంచి గృహలక్ష్మి దరఖాస్తులు : మంత్రి

మైసూరు: ఇంటి మహిళకు నెల నెలా రూ. 2 వేలు అందించే గృహలక్ష్మి పథకం కొంత ఆలస్యమవుతుందని మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ తెలిపారు. శనివారం ఆమె చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత మీడియాతో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం అమలు చేయడానికి కొంత ఆలస్యం అవుతుంది, ఇందుకు మొబైల్ యాప్ సిద్ధమవుతోంది. ఈ నెల 27వ తేది నుంచి అర్హులైన అందరూ దరఖాస్తు చేయవచ్చు, ఆగస్టు 16వ తేదీ, లేదా 17న ఇంటి యజమానురాలి బ్యాంకు ఖాతాల్లో కచ్చితంగా రూ. 2 వేలు పడుతుంది అని చెప్పారు. ఈ నెల 27వ తేదీ కేబినెట్ సమావేశంలో ఈ యాప్‌ను సీఎం ప్రారంభిస్తారని చెప్పారు. ఆ వెంటనే మహిళలు దరఖాస్తు చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో చాముండేశ్వరి అమ్మవారికి మొక్కు తీర్చుకున్నట్లు చెప్పారు.

బెంగళూరులో లవ్ జిహాద్?

- యువతిని మోసం చేసిన యువకుడు



సాక్షి బెంగళూరు: బెంగళూరులో లవ్ జిహాద్ ఘటన ఒకటి జరిగింది. ఒకే మతమని పరిచయమైన ఓ యువకుడు ప్రేమ పేరుతో యువతిని మోసం చేశాడు. మధ్యప్రదేశ్ దామోహ్ జిల్లాకు చెందిన యువతికి ఓ యువకుడు తన అసలు మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకుంటానని శారీరక సంబంధం పెట్టుకుని మోసం చేశాడు.

నిందితుడు, బాధితురాలు బెంగళూరులోని ఒక ప్రైవేటు సంస్థలో ఒకే చోట పని చేస్తున్నారు. అసోంకు చెందిన నిందితుడు ఒమర్ ఫారూఖ్ అనే వ్యక్తి తనను రాజీవ్ అని పరిచయం చేసుకున్నాడు. ఇతడు బాధితురాలితో స్నేహంగా ఉంటూ ప్రేమ పేరుతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. కొన్ని రోజులు తర్వాత అతడు వేరే మతమని ఆమెకు తెలిసింది. అయితే పెళ్లి చేసుకోవాలని యువతి ఒత్తిడి చేయగా ప్రైవేటు వీడియోలు, ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు.

పోలీసులకు ఫిర్యాదు

దీంతో ఆమె తన స్వస్థలం దమోహ్‌లో పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. ఈ కేసు విచారణ నిమిత్తం అక్కడి నుంచి పోలీసులు బెంగళూరుకు చేరుకున్నారు. కాగా, ఈ ఘటనపై అక్కడి హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కూడా శుక్రవారం తీవ్రంగా స్పందించారు. తక్షణమే లవ్ జిహాద్ నిందితుడిని అరెస్టు చేయాలని మధ్యప్రదేశ్ పోలీసులను ఆదేశించారు. తన రాష్ట్ర ఆడపిల్లకు అన్యాయం జరిగిందని, వారు పాలిస్తున్న కర్ణాటకలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం ఈ లవ్ జిహాద్‌కు సంబంధించిన ఈ ఘటన మధ్యప్రదేశ్ ప్రభుత్వం, కాంగ్రెస్ పాలిత కర్ణాటక మధ్య ఇబ్బందిగా మారింది.

ఉద్యోగులకు కన్నీళ్లు గ్యారంటీ

- ఆధార్‌లో మార్పిడి కోసం మహిళల రచ్చ
- విలపించిన ఉద్యోగిని



కన్నీరు కారుస్తున్న మహిళ ఉద్యోగి

రాయచూరు రూరల్: ఆధార్ కార్డులో సవరణల కోసం పెద్ద సంఖ్యలో మహిళలు వచ్చి ఒత్తిడి చేయడంతో తట్టుకోలేక ఒక ఉద్యోగిని వలవలా ఏడ్చింది. ఈ సంఘటన రాయచూరులో చోటుచేసుకుంది. వివరాలు.. రాష్ట్ర సర్కార్ పలు గ్యారంటీ పథకాలను ప్రకటించగా వాటికి దరఖాస్తు చేయడానికి ఆధార్, ఇతర ధృవపత్రాల అవసరం పెరిగింది. ఈ సమయంలో ఆధార్‌లో ఉన్న తప్పులను, చిరునామాలను మార్పించుకోవడం కోసం ప్రజలు పెద్దసంఖ్యలో తహసీల్దార్ కార్యాలయాలకు వస్తున్నారు. శనివారం రాయచూరు తహసీల్దార్ ఆఫీసులో గృహలక్ష్మి, గృహ జ్యోతి పథకాల కోసం ఆధార్ కార్డులో సవరణలు చేయించుకోవడానికి మహిళలు తరలివచ్చారు. అయితే ఇంటర్‌నెట్ సమస్య వల్ల కంప్యూటర్ పని ఆలస్యమైంది. దీంతో మహిళలు ఏకంగా కంప్యూటర్ గదిలో చొరబడడానికి ప్రయత్నించి పరస్పరం వాగ్వాదానికి దిగారు. ఈ గందరగోళం చూసి అక్కడి మహిళా ఉద్యోగి భయపడిపోయి విలపించింది. వరుసలో రావాలని కోరినందుకు కొందరు దూషించారని ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాలను పై అధికారులకు తెలిపినా మౌనం వహించారని చెప్పారు.

ఆర్టీసీ బస్సుల్లోనూ

కాగా ఇదే రీతిలో ఆర్టీసీ సిబ్బంది కూడా ఫిర్యాదు చేస్తున్నారు. సీట్ల కోసం మహిళలు తొక్కిసలాటకు పాల్పడడం, వారిస్తే అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారని మహిళా కండక్టర్లు ఫిర్యాదు చేశారు. ప్రయాణం ఉచితం కావడంతో క్షణాల్లో సీట్లన్నీ భర్తీ అవుతున్నాయి. పని ఒత్తిడితో నలిగిపోతున్నామని ఆర్టీసీ సిబ్బంది కూడా చెబుతున్నారు.

ఏకైక కూతురు.. కట్నపిశాచికి బలి

- ఏడాది కిందట ఘనంగా వివాహం
- ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



తేజస్విని- లోహిత్ పెళ్లి ఫొటో



పెళ్లి ఫొటో షూట్‌లో తేజస్విని (ఫైల్)

చిక్కబళ్లాపురం: పెళ్లి చేసుకొని ఒక్క ఏడాదే అయ్యింది, భర్త, అతని అన్న- వదిన కట్నం కోసం పెట్టే హింసను భరించలేక వివాహిత యువతి ఆత్మహత్య చేసుకుంది. భర్త, అతని బంధువులే తమ కూతురి చావుకు కారణమని ఆమె తల్లిదండ్రులు విలపించారు. వివరాలు.. చిక్కబళ్లాపురం నగరం కార్కానపేటలో నివసిస్తున్న లోహిత్ భార్య తేజస్విని (28) శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకొని మరణించింది. ఆమె స్వస్థలం బెంగళూరు రూరల్‌లోని విజయపుర. ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆమె తండ్రికి ఏకైక కూతురు కాగా, కొడుకులు కూడా లేకపోవడంతో అల్లారుముద్దుగా పెంచుకున్నారు. చిక్కబళ్లాపురలో లోహిత్‌కు దండిగా కట్న కానుకలు ఇచ్చి ఏడాది కిందట పెళ్లి జరిపించాడు. లోహిత్ చిక్కబళ్లాపురంలో ఓ హోటల్ నిర్వహిస్తున్నాడు.

డబ్బు, భూమి కోసం వేధింపులు

ఎన్నో ఆశలతో మెట్టినింటికి వచ్చిన తేజస్వినికి భర్త, అతని అన్న-వదిన తదితరులు వేధించడం మొదలుపెట్టారు. పుట్టినింటి నుంచి మరింత డబ్బు తేవాలని, భూమి రాయించుకు రావాలని హింస పెట్టే వారని తండ్రి మంజునాథ్ ఆరోపించారు. తరచు ఇంటికి వచ్చి వారి హింస గురించి చెప్పేదని తెలిపారు. ఆ వేధింపులను తాళలేక ఉరి వేసుకొని మరణించిందని ఆవేదన చెందారు. హంతకులను కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు గలాటా చేశారు. కాగా, ఘటనా స్థలానికి చిక్కబళ్లాపురం పోలీసులు వచ్చి భర్త లోహిత్‌ను అదుపులో తీసుకొన్నారు డెత్‌నోట్, ఆమెకు చెందిన కొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహానికి శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణోత్తర పరీక్షలు చేసి తల్లిదండ్రులకు అప్పగించారు.

పెళ్లి కావడం లేదని రైతు ఆత్మహత్య



రైతు మంజునాథ్ (ఫైల్)

యశవంతపుర: రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పంట నష్టంతోనే, అప్పుల బాధతోనే కాదు, పెళ్లి చేసుకోవడానికి అమ్మాయి దొరకలేదని ఆక్రోశంలో యువ రైతు పురుగుల మందుతాగాడు. ఈ సంఘటన హావేరి జిల్లా బ్యాడగి తాలూకా మాసణగి గ్రామంలో జరిగింది. మంజునాథ నాగనూరు (36) వ్యవసాయదారు. నాలుగు ఎకరాల పొలం ఉంది. పంటలు బాగానే పండించి సంపాదన చేస్తున్నాడు. కానీ రైతు అనే కారణంగా ఎవరూ పిల్లనివ్వడం లేదు. 8 ఏళ్ల నుంచి పెళ్లి కోసం అమ్మాయిని అన్వేషిస్తున్నా, వ్యవసాయం చేస్తాడనే కారణంతో ఎవరూ అంగీకరించలేదు. దీంతో తల్లిదండ్రులు ఈ విషయమై మథనపడేవారు. తన వల్ల ఎవరూ ఇబ్బంది పడరాదని భావించి మంజునాథ పొలంలోనే పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నాడు.

అచ్చేదిన్ అన్నారు, వచ్చాయా? : సీఎం

శివాజీనగర: సాహితీవేత్తలు ఎవరూ తమ పరిపాలనలో భయపడవద్దని సీఎం సిద్దరామయ్య అన్నారు. శనివారం బెంగళూరులో సాహితీవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. వాక్ స్వాతంత్ర్యానికి అవకాశముందని అన్నారు. గతంలో పలువురు సాహితీవేత్తలపై, జర్నలిస్టులపై జరిగిన దాడులను పరోక్షంగా ప్రస్తావించారు. కాగా, గ్యారంటీ హామీల అమలుకు రూ. 59 వేల కోట్ల సొమ్ము కావాలి. జులైలో బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉంది. ఒక గ్యారంటీని జారీ చేశాం, ఎవరు హామీలను నెరవేర్చలేదో వారు నేడు ఆరోపణలు చేస్తున్నారు. రూ.15 లక్షలు ఖాతాలోకి వేస్తామన్నారు, వేశారా? అచ్చేదిన్ అని చెప్పారు, వచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు. ఐదు గ్యారెంటీ పథకాలు జారీ చేయలేదని ధర్నా చేస్తామని యడియూరప్ప చెప్పారు. ఇందుకు నవ్వాలో, ఏమనాలో తెలియదు, అధికారంలో ఉన్నపుడు వారు ఇచ్చిన భరోసాలను నెరవేర్చారా? వారికి అడిగే నైతిక హక్కు ఉందా అని అన్నారు.

పట్టపగలు భార్యపై హత్యాయత్నం

- తాగుబోతు భర్త దురాగతం



బనశంకరి: అనుమానం, కుటుంబ కలహాల కారణంగా మహిళపై పట్టపగలు ఆమె భర్త చాకుతో దాడిచేసి హత్య చేయడానికి ప్రయత్నించాడు. వివరాలు.. ఈ నెల 21న మధ్యాహ్నం బాణసవాడి సమీపంలో స్కూటర్‌లో వెళుతున్న నిఖిత (28)ను అడ్డగించిన భర్త దివాకర్, అతని బంధువు ప్రదీప్ దాడికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఐదేళ్ల క్రితం దివాకర్, నిఖిత ఇద్దరూ ప్రేమించి వివాహం చేసుకోగా వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పటినుంచి ఆమె పుట్టింటికి కూడా దూరంగా ఉంటోంది. ఇటీవల కుటుంబ కారణాలతో దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. దివాకర్‌కు విపరీతమైన తాగుడు అలవాటు ఏర్పడడంతో పునర్వసతి కేంద్రానికి తరలించారు. అక్కడ కొద్దిరోజులు చికిత్స తీసుకుని దాడి చేయడానికి కొన్ని గంటల ముందే బయటకు వచ్చాడు. తాను పునర్వసతి ఆశ్రమంలో ఉన్నప్పుడు దివాకర్‌కు భార్య ప్రవర్తనపై అనుమానం పుట్టింది. పని మీద బయటకు వెళ్లిన నిఖితపై దివాకర్, ప్రదీప్‌తో కలిసి చాకుతో పొడవడంతో ఆమె తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిపోయింది.

బాధితురాలికి చికిత్స

విషయం తెలిసిన బాణసవాడి పోలీసులు నిఖితను ఆసుపత్రికి తరలించారు. రక్తం ఎక్కువగా పోవడంతో నాలుగు బాటిళ్ల రక్తం తెప్పించారు. ఆస్పత్రిలో ఆమెకు మద్దతుగా ఒక మహిళా కానిస్టేబుల్‌ను నియమించారు. కాగా, నిందితులిద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు.

కానరాని వర్షాలు.. కప్పలకు పెళ్లిళ్లు



కప్పలకు పెళ్లి చేసిన దృశ్యం

మైసూరు: మైసూరు జిల్లాలో ఇప్పటికీ సరైన వర్షాలు పడకపోవడంతో ప్రజలు, రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలోని పిరియా పట్టణ తాలూకాలో అయితే కనీసం తొలకరి జల్లులు కూడా రాలేదు. ఇప్పటికే విత్తనాలు సాగుచేసిన అనేకమంది రైతులు వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాలూకాలో ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో వర్షాలు పడేవి, దాంతో రైతులు పంటలు సాగుచేసేవారు. కానీ ఈసారి జూన్ చివరి వారం వచ్చినా వర్షాలు ముఖం చాటేశాయి. రైతులు ఎదురుచూసి చివరికి దేవునికి మొర పెట్టుకుంటున్నారు. ఆలయాల్లో నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం కప్పల జంటకు పెళ్ళి చేసి గ్రామంలో ఊరేగించారు. పలు గ్రామాల్లో ఇదేరీతిలో కప్పల పెళ్లిళ్లు, హోమాలు నిర్వహించారు.

మద్యం మత్తులో ఖాకీల హంగామా

- ముగ్గురు పోలీసుల సస్పెండ్

దొడ్డబళ్లాపురం: విధుల్లో ఉండగానే బాగా మద్యం తాగి రోడ్డుమీద హల్‌చల్ చేసిన ముగ్గురు పోలీసులను రామనగర ఎస్పీ కార్తీక్‌రెడ్డి సస్పెండ్ చేశారు. మాగడి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేసే మంజునాథ్, మరో ఏఎస్ఐ గోవిందయ్య, చెన్నపట్టణ హెడ్‌కానిస్టేబుల్ నారాయణమూర్తి ముగ్గురూ ఒక ఖైదీని రామనగర జైలులో వదిలిపెట్టారు. తిరిగి వస్తూ మద్యం తాగి, బాడుగ కారులో యూనిఫాం విప్పి కారు డ్రైవర్‌తో గొడవపడ్డారు. ఈ దృశ్యాలను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎస్పీ ఈ ముగ్గురిపై సస్పెన్షన్ వేటు వేశారు.

క్లుప్తంగా

పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరిస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్ శెట్టర్

హుబ్లీ: తన రాజకీయ ప్రస్థానంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది, స్వీకర్‌ను చేయడం పార్టీ ఇష్టం అని ఎమ్మెల్సీ జగదీశ్ శెట్టర్ అన్నారు. తొలిసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ విషయంలో పార్టీ పెద్దలతో మాట్లాడానన్నారు. రాష్ట్రంలో ఎక్కడ పర్యటించమన్నా తాను సమయాన్ని కేటాయిస్తానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఉత్తర కర్ణాటకలో 11 ఎంపీ స్థానాలు ఉండగా వీటిలో 6, 7 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత సమస్యలపై పరిషత్‌లో చర్చిస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎన్నో అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేసేలా సంబంధిత మంత్రులతో చర్చిస్తానన్నారు.

అక్రమ కట్టడం తొలగించాలి

రాయచూరు రూరల్: నగరంలో అక్రమంగా నిర్మించిన ధర్మశాల కట్టడాన్ని తొలగించాలని దళిత నేత విరుపాక్షి డిమాండ్ చేశారు. శనివారం పాత్రికేయుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం పక్కన సర్వే నెంబర్-1487లో 2.16 సెంట్ల ప్రభుత్వ భూమిలో ధర్మశాలను అక్రమంగా నిర్మిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇతర పేర్ల మీద నగరసభలో మ్యుటేషన్లు చేయించి విక్రయించారన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు చేట్టాలన్నారు. కొంత మంది వ్యక్తులు అపార్ట్‌మెంట్, వ్యాపార సంకీర్ణాలు నిర్మించుకోడానికి ముందుకొచ్చారన్నారు.

పిల్లల పార్కు ప్రారంభం

రాయచూరు రూరల్: పాఠశాలలో చిన్న పిల్లలకు పార్కును ఏర్పాటు చేయడం హర్షణీయమని శిల్ప మెడికేర్ ఎండీ విష్ణుకాంత బుటాడే పేర్కొన్నారు. శనివారం యరమరస్ ఫెడరల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పార్క్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్న పిల్లలు మానసిక, శారీరక ఎదుగుదలకు శుభ్రతతో కూడిన ఉత్తమ పరిసరాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థ అధ్యక్షుడు హైఫరోజ్, సత్యనారాయణ, స్నేహప్రియలున్నారు.

అక్రమ రాళ్ల రవాణా వాహనాల సీజ్

గంగావతి: తాలూకాలోని బసవనదుర్గలో సర్వే నెంబర్-39 నుంచి అక్రమంగా సైజ్‌రాళ్ల రవాణా చేస్తున్న ట్రాక్టర్, కంప్రెషర్‌లపై శనివారం భూ విజ్ఞాన శాఖ అధికారులు దాడి చేశారు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని వాహనాలను సీజ్ చేశారు.

మస్కిలో యువకుడి హత్య



హతుడు దేవరాజ్

రాయచూరు రూరల్: తన సోదరి మొబైల్‌కు సంక్షిప్త సందేశాలు పెట్టరాదని హితవు పలికిన ఓ యువకుడు హత్యకు గురైన ఘటన శుక్రవారం రాత్రి జిల్లాలోని మస్కి తాలూకా అంకుశదొడ్డిలో జరిగింది. దేవరాజ్(22) అనే యువకుడు తన చెల్లెలికి మెసేజ్ చేయవద్దని హితవు చెప్పగా అతనిపై యువకులు దాడి చేయడంతో చనిపోయాడు. ఈ ఘటనపై మస్కి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు పట్టాలు దాటుతుండగా..

రాయచూరు రైల్వే స్టేషన్ పరిధిలోని మన్సలాపూర రైల్వేగేట్ వద్ద పట్టాలు దాటుతుండగా శ్రీనివాసరెడ్డి(52) అనే వ్యకికి కాలు విరిగింది. క్షతగాత్రుడిని మక్తల్ పేట నివాసిగా రైల్వే అధికారులు గుర్తించారు. శనివారం మధ్యాహ్నం నగరం నంచి మన్సలాపురకు వెళుతుండగా అకస్మాత్తుగా గూడ్స్ రైలు రావడంతో గాయపడినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

నేడు మోహన్ భగవత్ రాక

సాక్షి,బళ్లారి: ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆదివారం బెంగళూరు నుంచి బళ్లారి రానున్నారు. ఆయన సొంత లింగణ్ణ కాలనీలో నూతనంగా నిర్మించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) భవనాన్ని ప్రారంభించనున్నారు. మోహన్ భగవత్ రాక నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ నూతన కార్యాలయం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరంలో కాషాయ జెండాలు రెపరెపలాడుతున్నాయి. భవనాన్ని ప్రారంభించిన అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

ఐదుగురిపై వీధి కుక్క దాడి



హుబ్లీ: ధార్వాడ జిల్లా అణ్ణావరలో విద్యార్థులపై శనివారం వీధికుక్క దాడి చేసింది. ఉదయం స్కూల్‌కు వెళుతుండగా నలుగురు విద్యార్థులతో పాటు ఐదుగురిని కరవగా బాధితులను స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. దీంతో బాధితులందరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించి చికిత్స అందజేశారు. ఘటనపై అణ్ణావర పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కాగా కుక్కను పారిశుధ్య సిబ్బంది వెంటపడి కొట్టి చంపారు.

భూ మాఫియాలో ఐదుగురి అరెస్టు

- నకిలీ పత్రాలతో రెండు ఎకరాలు స్వాహా
- నిందితుల్లో రిటైర్డు ప్రొఫెసర్
- కోలారు జిల్లా ఎస్పీ నారాయణ వెల్లడి



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు వీరే



కోలారు: భూ మాఫియాలో పాల్గొన్న రిటైర్డ్ ప్రొఫెసర్‌తో పాటు అతనికి సహకరించిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం.నారాయణ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిగిలిన నలుగురి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు చెప్పారు. నిందితులు ముళబాగిలు త్యాగరాజ కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం.గోవిందప్ప, కోలారు తాలూకా కాళహస్తిపురకు చెందిన జయరాం, కుంబారహళ్లికి చెందిన సురేష్‌బాబు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దూరి పెంచలయ్య, ఆదినారాయణలను అరెస్టు చేసినట్లు తెలిపారు. మిగిలిన నిందితులు బాలయ్య, అరుణ్‌కుమార్, మంజునాథ్‌గౌడ, కాళహస్తిపుర మంజునాథ్‌ల అరెస్టుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని రచించినట్లు తెలిపారు. వీరి ఆస్తిని జప్తు చేయడమే కాకుండా బాధితులకు పరిహారం అందిస్తామన్నారు.

అసలేం జరిగిందంటే.?

తాలూకాలోని మిట్టకల్లహళ్లి సర్వే నెంబర్-46లో 2 ఎకరాల భూమి యజమాని ప్రహ్లాదరావ్ పేరుమీద ఉంది. ఈయన బెంగళూరులో నివాసం ఉంటున్నారు. నిందితులు ఈ భూమిని నకిలీ దాఖలాలు సృష్టించి నకిలీ వ్యక్తులను తీసుకొచ్చి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించారు. దీనిపై ఈ నెల 18న టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భూమి వద్దకు యజమాని ప్రహ్లాదరావు ఎప్పటికీ రాకపోగా రిటైర్డ్ ప్రొఫెసర్ గోవిందప్ప ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెంచలయ్యనే ప్రహ్లాదరావుగా నకిలీ ఆధార్ కార్డు సృష్టించి రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించారు. అనంతరం గోవిందప్ప భూమిని తన పేరు మీద 2019లో రిజిస్టర్ చేయించుకున్నారు. అనంతరం దీనిని గోవిందప్ప తాను బెళగావికి చెందిన శివలింగ పాటిల్‌కు ఇవ్వాల్సిన భారీ అప్పునకు జమగా అతని పేరుమీద రిజిస్టర్ చేసి అప్పు తీర్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా డీఎస్పీ మురళీధర్, టౌన్ ఎస్ఐ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో మోదీ సుపరిపాలన

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్



సమావేశాన్ని ప్రారంభిస్తున్న నళిన్ కుమార్ కటీల్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖరరెడ్డి, సోమలింగప్ప తదితరులు

సాక్షి,బళ్లారి: 2014 నుంచి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టిన తర్వాత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, అవినీతి రహిత పాలన సాగిస్తూ ఉగ్రవాదం, నక్సలిజం, తీవ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేసి మచ్చ లేని పరిపాలనను అందించడంతో దేశవిదేశాల్లో భారతదేశ గౌరవం ఇనుమడించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్ పేర్కొన్నారు. ఆయన శనివారం నగరంలోని వాజ్‌పేయి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోదీ తొమ్మిదేళ్ల పాలన, వచ్చే లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలుపునకు అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహించి తాను పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానానికి రాజీనామా లేఖను కూడా హైకమాండ్‌కు పంపానన్నారు. కేంద్రం నుంచి అన్ని రాష్ట్రాలకు రేషన్ కార్డు ఉన్న వారికి ఐదు కేజీలు బియ్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. అతివృష్టి, అనావృష్టి ఏర్పడినప్పుడే 10 కేజీలు బియ్యం ఇస్తారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను కేంద్రం తీర్చదన్నారు. కేఆర్‌పీపీ వల్ల బళ్లారి జిల్లాతో పాటు పలు అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఓటమి చెందిందన్నారు. గాలి జనార్దనరెడ్డిని మళ్లీ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశం ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా, ఇంకా అలాంటి నిర్ణయం ఏమీ తీసుకోలేదని సమాధానం ఇచ్చారు.

ఆ తప్పులను పునరావృతం కానీయొద్దు

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల పేరుతో అమలు కాలేని హామీలను ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, అప్పుడు చేసిన తప్పులను లోక్‌సభ ఎన్నికల్లో పునరావృతం చేయకూడదని మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం బసవభవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. యావత్ భారత్‌దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో మోదీకి ఎంతో గౌరవం దక్కుతోందని కొనియాడారు. ప్రతి ఇంటికీ మోదీ చేసిన అభివృద్ధిని వివరించి లోక్‌సభ ఎన్నికలకు వెళదామన్నారు. ఉచిత హామీలతో అభివృద్ధి తిరోగమనంలోకి వెళుతుందన్నారు. గ్యారంటీలను అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై కుంటిసాకులు చెబుతోందన్నారు. ఎన్నికలకు ముందు అందరికీ ఫ్రీ అని చెప్పి ప్రస్తుతం నిబంధనలు విధిస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. తన ఓటమికి గ్యారంటీలతో పాటు తన మరదలు ఎన్నికల్లో పోటీ చేయడమే కారణమన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన కోసం కాంగ్రెస్ ఏనాడూ పాటుపడలేదన్నారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలికయ్య గుత్తేదార్, ఎంపీ దేవేంద్రప్ప, మాజీ ఎమ్మెల్యేలు సురేష్‌బాబు, సోమలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్ నగరలో మలబార్ షోరూం



నూతన షోరూంను ప్రారంభిస్తున్న దృశ్యం

దొడ్డబళ్లాపురం: దేశంలోని అతిపెద్ద బంగారు, వజ్రాల రీటైల్ చైన్‌లలో ఒకటైన మలబార్ గోల్డ్ - డైమండ్స్ శనివారం బెంగళూరులో రాజరాజేశ్వరి నగరలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఇది కర్ణాటకలో 32వ షోరూమ్ కాగా, బెంగళూరులో 15వది కావడం గమనార్హం. రాజరాజేశ్వరి నగరలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, గణేష్ టెంపుల్ సమీపంలో ఏర్పాటైన ఈ కొత్త షోరూమ్‌ను సినీ నటి రచితా రామ్ ప్రారంభించారు. మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రజలు తమపై చూపుతున్న ఆదరణకు చాలా సంతోషంగా ఉంది. ఈ మద్దతు కోసం మా కర్ణాటక కస్టమర్‌లు మరియు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు. రాజరాజేశ్వరి నగర్‌లోని మా కొత్త షోరూమ్ కర్ణాటకతో మా అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అని తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా ప్రతి కొనుగోలుతో పాటు ఉచిత వెండి నాణెంను అందిస్తోంది. ఈ ఆఫర్ జూలై 19 వరకు చెల్లుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఫిల్బర్ బాబు, మేనేజ్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

వికటించిన మధ్యాహ్న భోజనం

- 30 మంది విద్యార్థులకు అవ్వస్థత
- బీదర్ జిల్లా హుమ్నాబాద్‌లో ఘటన



చికిత్స పొందుతున్న విద్యార్థులు

సాక్షిబళ్లారి: బీదర్ జిల్లా హుమ్నాబాద్ తాలూకా నింబూరులోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అవ్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో రోజూ మాదిరిగా భోజనం తిన్న తర్వాత 30 మంది విద్యార్థులకు వాంతులు, విరోచనాలు కావడంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే సిద్దలింగప్ప, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ పాటిల్ ఆస్పత్రికి చేరుకొని పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని తెలిసింది.

రేపు నీటి సరఫరాలో అంతరాయం

గంగావతి: జిల్లాధికారి ఆదేశంతో నగరానికి రక్షిత మంచినీరు అందించే పంప్‌హౌస్‌ను ఈనెల 26న శుభ్రపరుస్తున్నందున ఆరోజున నగరానికి నీటి సరఫరాను నిలిపివేస్తారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని నగరసభ కమిషనర్ తెలియజేశారు. ఇటీవల జిల్లాలో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై ముగ్గురు మృతి చెందిన సంగతి విదితమే.

బెంగళూరులో చోరీ... రాయదుర్గంలో విక్రయం

- దొంగ బంగారం కోసం పోలీసుల విచారణ



రాయదుర్గం: బెంగళూరు సిటీ పరిధిలోని యలహంక ప్రాంతంలో నెల క్రితం పెద్దసంఖ్యలో చైన్‌స్నాచింగ్‌లు జరిగితే పోలీసులు విచారణ జరిపి దొంగలను పట్టుకున్నారు. ఎత్తుకెళ్లిన బంగారాన్ని ఎవరికి అమ్మారని విచారించగా రాయదుర్గం లో డొంక కదిలింది. ఆ బంగారం రికవరీకి శుక్రవారం రాత్రి యలహంక పోలీస్‌స్టేషన్ సీఐ సుందర్ ఆధ్వర్యంలో పోలీసులు వచ్చారు. రెండు బంగారు షాపుల్లో విచారణ జరిపారు. ఓ మహిళ నుంచి చోరీకి గురైన సగం తాళిబొట్టు చైన్ ఒక షాపులో లభించింది. పోలీసులతో ఉన్న మిగతా సగం చైన్‌తో అది సరిపోయింది. దీంతో ఇక్కడే దొంగ బంగారాన్ని అమ్మారని నిర్ధారించారు. రెండు షాపుల్లో సుమారు 20 తులాలకు పైగా దొంగ బంగారం తనిఖీల్లో బయటపడినట్లు తెలిసింది. ఓ షాపులో రూ.3.20 లక్షలకు కొంత బంగారం కొన్నట్టు విచారణలో వెల్లడైంది. దొంగ సొమ్ము కావడంతో తక్కువ ధరకే దొరుకుతుందనే కక్కుర్తితో షాపుల యజమానులు ఎడాపెడా కొనుగోలు చేసినట్లు తెలిసింది. విచారణ పూర్తయ్యాకే వివరాలు వెల్లడిస్తామని సీఐ సుందర్ విలేకరులతో చెప్పారు. దొంగ బంగారాన్ని రాయదుర్గంలో అమ్మేలా మధ్యవర్తిత్వం నడిపిన బ్రోకర్లు ఎవరనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర వాహన చోరుల అరెస్ట్

- మూడు టిప్పర్లు, టాటాసుమో, బైక్‌లు సీజ్



నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న టిప్పర్లు, టాటా సుమో, బైక్‌లు ఇవే

బళ్లారిఅర్బన్: కౌల్‌బజార్ పోలీసులు ఇద్దరు అంతర్రాష్ట్ర వాహనాల దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ శేఖరప్ప శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయనగర జిల్లా హొసపేటెలోని మలపనగుడికి చెందిన మహేష్, ప్రభాకర్ అనే ఇద్దరు యువకులు కౌల్‌బజార్ పీఎస్ పరిధిలో మూడు, సండూరు పీఎస్ పరిధిలో నాలుగు, తోరణగల్లు పీఎస్ పరిధిలో రెండు, హొసపేటె రూరల్ పీఎస్ పరిధిలో ఓ టిప్పర్‌ను, రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ బైక్, ఒక టాటాసుమో, ఆంధ్రప్రదేశ్‌లోని ఉరవకొండ, హొళగుంద పోలీస్‌స్టేషన్ల పరిధిలో బజాజ్ పల్సర్ బైక్‌లను చోరీ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. వారి నుంచి సుమారు రూ.15 లక్షలు విలువ చేసే మూడు టిప్పర్లు, సుమారు రూ.4 లక్షలు విలువ చేసే టాటాసుమో, సుమారు రూ.3 లక్షలు విలువ చేసే రెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ బైక్‌లు, సుమారు రూ.లక్ష విలువ చేసే ఒక బజాజ్ పల్సర్ బైక్‌తోపాటు రూ.7 లక్షల నగదుతో సహా మొత్తం రూ.30 లక్షలు విలువ చేసే ఆస్తిని జప్తు చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా సిటీ డీఎస్పీ శేఖరప్ప, సీఐ వాసుకుమార్, ఎస్ఐ శ్యామియేల్, హొన్నప్ప నాగభూషణ్, ఏఎస్ఐ లారెన్స్, సిబ్బందిని ఎస్పీ రంజిత్‌కుమార్ బండారి, ఏఎస్పీ నటరాజ్ అభినందించారు.

సైకిల్ జాతా నిర్వాహకునికి సన్మానం



చైతన్యను సన్మానిస్తున్న దృశ్యం

రాయచూరు రూరల్: పర్యావరణ సంరక్షణపై సైకిల్ ద్వారా ప్రజల్లో జనజాగృతి జాతా చేపట్టిన నల్లూరు గుర్రం చైతన్యను శుక్రవారం నగరేశ్వర ఆలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం చైతన్య మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను త్యజించి, పర్యావరణాన్ని సంరక్షించాలని ప్రజల్లో జాగృతిని కల్పించడానికి 50 వేల కి.మీ.ల మేర సైకిల్ జాతాకు శ్రీకారం చుట్టానన్నారు. ఇప్పటికే 16 వేల కి.మీ.దూరం ప్రయాణించి నాలుగు రాష్ట్రాల్లో జాతాను పూర్తి చేశానన్నారు. ఆర్యవైశ్య సమాజం అధ్యక్షురాలు సావిత్రి పురుషోత్తం, పద్మరాజ్, వాసుదేవ్, ప్రవీణ్‌లున్నారు.

విద్యార్థులకు దేశభక్తి ముఖ్యం



నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన దృశ్యం

బనశంకరి: విద్యార్థులు జ్ఞానంతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని సుత్తూరు శివరాత్రి దేశికేంద్ర మహాస్వామీజీ తెలిపారు. శనివారం జయనగర ఐదోబ్లాక్ చంద్రగుప్త మౌర్య క్రీడా మైదానంలో రక్షా ఫౌండేషన్ ద్వారా 10 వేలమంది విద్యార్థులకు 1.5 లక్షల ఉచిత నోట్ పుస్తకాలు, ప్రతిభా పురస్కారాల పంపిణీ జరిగింది. స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భాష, సంస్కృతీ సంప్రదాయాలను మరువరాదని, దేశభక్తి, దేశప్రేమను విద్యార్థులు అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తేజస్విసూర్య, ఎమ్మెల్యేలు బీవై.విజయేంద్ర, సతీశ్‌రెడ్డి, మాజీ మేయర్ ఎస్‌కే.నటరాజ్, డాక్టర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిండికేట్ సభ్యుడిగా బసవనగౌడ

రాయచూరు రూరల్: రాయచూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యుడిగా మాజీ ఎమ్మెల్యే బసవనగౌడ బ్యాగవాటను నియమిస్తూ చాన్సలర్, గవర్నర్ గెహ్లాట్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన మూడేళ్ల పాటు సిండికేట్ సభ్యుడిగా కొనసాగుతారు. బసవనగౌడ గతంలో కాడా అధ్యక్షుడిగా కూడా పని చేసిన సంగతి విదితమే.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోండి

బళ్లారిఅర్బన్: బక్రీద్‌ను ఈనెల 29న ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శంక్రప్ప పేర్కొన్నారు. ఫుట్‌బాల్ సభాంగణంలో ఏర్పాటు చేసిన శాంతిసభలో బ్రూస్‌పేట్ సీఐ సింధూర్, గాంధీనగర్ సీఐ సిద్దరామేశ్వర్, ఏపీఎంసీ సీఐ బసవరాజ్ పాటిల్, ట్రాఫిక్ సీఐ నాగరాజ్, కౌల్‌బజార్ సీఐ వాసుకుమార్, మేయర్ త్రివేణి, కార్పొరేటర్లు నూర్ మహమ్మద్, విక్కీ, జబ్బార్‌సాబ్, శివరాజ్, మాజీ బుడా చైర్మన్ హుమయూన్‌ఖాన్, మత పెద్దలు పాల్గొన్నారు.

రాంపూర్ జలాశయం పరిశీలన

రాయచూరు రూరల్: జిల్లాలో అతిసార వ్యాధి సోకి పలువురు మరణించిన నేపథ్యంలో శనివారం రాంపూర్ జలాశయాన్ని, పంప్‌హౌస్‌ను కాంగ్రెస్ నేత రవి, పలువురు నగరసభ సభ్యులు పరిశీలించారు. అక్కడ ఉన్న బ్లీచింగ్ పౌడర్, పేరిక్, ఆలం నిల్వలను తనిఖీ చేశారు. కాగా తుంగభద్ర డ్యాం నుంచి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయించినందున రిజర్వాయర్‌లోకి నీటిని పంపింగ్ చేయించాలని నగరసభ కమిషనర్ గురులింగప్పతో చర్చించారు.

శ్రీవారి సన్నిధిలో గాలి



తిరుమల: అమలు చేయలేని హామీలన్నీ ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. కళ్యాణ రాజ్య ప్రగతి పార్టీని ఎప్పటికీ ఏ పార్టీలోనూ విలీనం చేయబోమని స్పష్టం చేశారు. 2028లో అధికారం సాధించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరిస్తామన్నారు.

మొబైల్ ఫోన్లు వెనక్కు తీసుకోండి

రాయచూరు రూరల్: జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి మొబైల్ ఫోన్లను వెనక్కు తీసుకోవాలని అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళనను ఉద్దేశించి జిల్లాధ్యక్షురాలు పద్మ మాట్లాడారు. ప్రభుత్వం 2018లో ఇచ్చిన మొబైల్స్‌తో ప్రస్తుతం చేస్తున్న సేవలకు నెట్ సామర్థ్యం చాలడం లేదన్నారు. పైగా 21 రకాల పనులను మొబైల్స్‌లో చేయడం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు బీపీ, షుగర్ ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆరోపించారు. అందువల్ల కార్యకర్తల నుంచి ఫోన్లను వెనక్కు తీసుకోవాలని కోరుతూ అధికారికి వినతిపత్రం సమర్పించారు.

రేషన్ బియ్యం పట్టివేత

కంప్లి: నెంబర్-10 ముద్దాపురలో కొందరు వ్యక్తులు ఇంటింటికీ వెళ్లి కిలో రూ.10 చొప్పున అన్నభాగ్య బియ్యం ఖరీదు చేసి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు బస్టాండ్ వద్ద దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం కొనుగోలు చేసిన వ్యక్తులు రైస్ మిల్లర్లకు లాభానికి అమ్ముకోగా మిల్లర్లు ఆ బియ్యాన్ని పాలిష్ చేసి సోనామసూరి బియ్యంలో కలిపి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ రవాణాను అరికట్టి, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కోలారు వార్తలు...

ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అశోక్‌కుమార్



అభినందిస్తున్న లక్ష్మీనారాయణ తదితరులు

మాలూరు: బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మాదనకట్టికి చెందిన అశోక్ కుమార్‌ను నియమిస్తూ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయదేవ్ ఆదేశాలు జారీ చేశారు. అశోక్ కుమార్ చాలా ఏళ్లుగా తాలూకాలో పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తూ పార్టీని సంఘటితం చేస్తున్నారు. పార్టీకి అతను అందించిన సేవలను గుర్తించి పార్టీ అతనిని బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా నూతన అధ్యక్షుడిని పలువురు అభినందించారు.

పనులు నాణ్యతగా చేయండి

కోలారు: కేవలం రికార్డుల కోసం కాకుండా నాణ్యంగా పనులను నిర్వహించాలని విద్యా శాఖ కమిషనర్ ఆర్. విశాల్ తెలిపారు. శనివారం నగరంలోని జెడ్పీ సభాంగణంలో నిర్వహించిన విద్యా శాఖ ప్రగతి పరిశీలన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనాలను సత్వరం పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలోను రక్షిత తాగునీటి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని జీపీ అధికారులకు సూచించారు. పాఠశాలలకు నాణ్యమైన ఆహార ధాన్యాలు, పాల పౌడి, కూరగాయలను అందించాలన్నారు. లక్షర దాసోహలో భాగంగా పిల్లలకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. వంట గదులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, షూ, యూనిఫాం అందించడంతో పాటు తరచు ఆరోగ్య పరీక్షలను చేయించాలన్నారు. సీఈఓ యుకేష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాల లబ్ధి పొందండి

మాలూరు: శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి సంస్థ అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ తాలూకా యోజనాధికారి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం అక్కూరులో నిర్వహించిన వీధి నాటకాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. సంస్థ చెరువుల అభివృద్ధికి, మహిళలు, రైతులకు రుణాలను అందిస్తోందన్నారు. అనాథలకు పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రాచీన ఆలయాలను గుర్తించి వాటిని జీర్ణోద్ధరణ చేస్తోందన్నారు. అనంతరం జనమన జాగృతి క్రీడా సంస్థ అధ్యక్షుడు ఎన్ స్వామి నేతృత్వంలో వీధి నాటకాన్ని ప్రదర్శించారు.

27న కెంపేగౌడ జయంతి ఆచరణకు నిర్ణయం



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రూపా తదితరులు

కేజీఎఫ్: కెంపేగౌడ జయంతిని ఈనెల 27న పట్టణంలో, జూలై 9న బేతమంగల సముదాయ భవనంలోనూ ఘనంగా ఆచరించాలని నిర్ణయించారు. శనివారం నగరంలోని సముదాయ భవనంలో జయంతి ఆచరణపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రూపా శశిధర్ మాట్లాడారు. కెంపేగౌడ బెంద కాళూరు అనే నగరాన్ని కట్టినందునే నేడు బెంగళూరు మహానగరం ఏర్పడిందన్నారు. నగర నిర్మాణానికి కారకుడైన కెంపేగౌడ జయంతిని ఘనంగా జరపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకు అధికారులు, సముదాయ ప్రముఖులు సహకరించాలని కోరారు. ఈనెల 27న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కెంపేగౌడ జయంతిని విధిగా నిర్వహించాలన్నారు. అదే రోజు టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించాలని నిర్ణయించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

మంత్రి రామలింగారెడ్డికి అభినందన



మంత్రిని అభినందిస్తున్న పార్టీ నాయకులు

కోలారు: రాష్ట్ర రవాణా శాఖా మంత్రి రామలింగారెడ్డిని డీసీసీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం బెంగళూరులోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించి జిల్లాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లాలో కొత్త బస్ డిపో, బస్టాండ్, రవాణా కార్యాలయాల ప్రారంభంపై దృష్టి పెడతామన్నారు. తన శాఖ నుంచి జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాధ్యక్షుడు ఊరుబాగిలు శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.జయదేవ్, ఎస్టీ సెల్ జిల్లాధ్యక్షుడు నాగరాజ్, హారోహళ్లి నారాయణస్వామి, మంచనబెలె శ్రీనివాస్ తదితరులున్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

శ్రీనివాసపురం: రాయల్పాడు ఫిర్కా కూరిగేపల్లి పాఠశాలకు అవసరమైన మైక్‌సెట్, ఇతర సౌలభ్యాలను శనివారం మోతుకపల్లికి చెందిన బి.శివ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సీఆర్‌పీ వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయుడు కె వి వెంకటశివ, ఉపాధ్యాయుడు చిక్కరెడ్డప్ప, అతీకుల్లా తదితరులు పాల్గొన్నారు.

అశాస్త్రీయ గ్యారంటీలతో మోసం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఛలవాది నారాయణస్వామి

కోలారు: అశాస్త్రీయమైన గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిందని ఎమ్మెల్సీ ఛలవాది నారాయణస్వామి ఆరోపించారు. ఆయన శనివారం నగరంలోని మినీ స్టేడియంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు అధికార దాహంతో గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయలేక నానా తంటాలు పడుతోందన్నారు. బియ్యం ఇవ్వలేక అకారణంగా కేంద్రంపై ఆరోపణలు చేస్తోందన్నారు. గ్యారంటీలను యథావిధిగా అమలు చేయలేక వాటి అమలుకు షరతులు పెడుతోందన్నారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించడానికి మాత్రమే కేంద్రం ఎఫ్‌సీఐ గోదాముల్లో బియ్యాన్ని నిల్వ చేస్తుందన్నారు. కేంద్రం ఇస్తున్న 5 కిలోల బియ్యంతో పాటు 10 కిలోల బియాన్ని చేర్చి మొత్తం 15 కిలోల బియాన్ని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్త్రీశక్తి సంఘాల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు ఎస్‌బీ మునివెంకటప్ప, మమతమ్మ, రాజేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వృద్ధులకు ప్రత్యేక దర్శనం

బనశంకరి: రాష్ట్రంలోని దేవదాయశాఖ పరిధి ఉన్న ఏ, బీ గ్రేడ్ దేవస్థానాల్లో 65 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్లు క్యూలో నిలబడి దేవుడి దర్శనం చేసుకునే అవసరం లేకుండా నేరుగా వారు ఆలయంలోకి వెళ్లే వ్యవస్థను అమల్లోకి తీసుకువచ్చింది. శనివారం బసవనగుడి బుల్‌టెంపుల్ రోడ్డులోని దొడ్డగణపతి దేవస్థానంలో దేవదాయశాఖ మంత్రి రామలింగా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడారు. 65 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్లు గుర్తింపుకార్డు చూపించి నేరుగా దేవుడి దర్శనం చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఆలయాల్లో వారికి ప్రత్యేక క్యూ వ్యవస్థను ఏర్పాటు చేశామని, శుక్రవారం చాముండి బెట్టకు లక్ష మంది భక్తులు వెళ్లగా అందులో 10 వేల మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారని, వారందరూ ఆధార్‌కార్డు చూపించి దేవుడి దర్శనం చేసుకున్నారని తెలిపారు.



ఆధార్ కార్డు చూపించి దర్శనానికి వెళ్తున్న వృద్ధులు


వృద్ధులకు క్యూ బాధలు తప్పినట్టే

కండక్టర్‌పై మహిళల దాడి

యశవంతపుర: బస్సులో త్వరగా ఎక్కమన్నందుకు కోపగించుకున్న ఇద్దరు మహిళా ప్రయాణికులు కండక్టర్‌పై దాడికి దిగిన ఘటన బెళగావి జిల్లా సవదత్తి యల్లమ్మ గుడ్డలో జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం సవదత్తి యల్లమ్మ గుడ్డ బస్టాప్ వద్ద వేచి ఉన్న ఇద్దరు మహిళలను బస్సు కండక్టర్ త్వరగా బస్సు ఎక్కాలని తొందర పెట్టాడు. ఈ క్రమంలో కండక్టర్‌కు, మహిళా ప్రయాణికుల మధ్య వాగ్వాదం జరిగింది. మాటమాట పెరిగి మహిళలు ఇద్దరు కండక్టర్‌పై చేయి చేసుకున్నారు. ఆయన బట్టలు చించివేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బస్సు త్వరగా ఎక్కాలని కోరినందుకు మహిళలు ఇద్దరు తనపై దాడి చేశారని కండక్టర్ భద్రణ్ణవర తెలిపారు. వారి జతలో ఉన్న ఓ పురుషుడు కూడా తనను దుర్భాషలాడినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

కుందగోళ–హుబ్లీ మార్గంలో మరో ఘటన


కండక్టర్‌తో వాదులాడుతున్న మహిళలు

ఓ వృద్ధురాలిని మహిళా కండక్టర్ చెంపపై కొట్టిన ఘటన కుందగోళ–హుబ్లీ మార్గంలో జరిగింది. కుందుగోళ నుంచి హుబ్లీకి వెళ్తున్న బస్సులో శుక్రవారం ఉదయం శెరెవాడ గ్రామం వద్ద టికెట్ విషయంపై గొడవ జరిగింది. మహిళా కండక్టర్ వృద్ధురాలి చెంపపై కొట్టారు. ఈ వీడియో కూడా ఇప్పుడు వైరల్‌గా మారింది.

ఫాంహౌస్‌లో దోపిడీ

- దంపతులకు గాయాలు

తుమకూరు: తోటలో ఉన్న ఇంటిలో ఉన్న దంపతుల పైన దాడి చేసిన దోపిడీ దొంగలు రూ. 20 వేల నగదు, తాళి చైన్‌తో పాటు మరికొంత బంగారాన్ని దోచుకున్నారు. తుమకూరు జిల్లాలోని తురువెకెరె తాలూకాలోని బాణసంద్ర దగ్గర ఉన్న ఫాంహౌస్‌లో ఈ దోపిడీ జరిగింది. శుక్రవారం రాత్రి ఇందులో నివసించే కృష్ణే గౌడ, ఇంద్రమ్మ అనే దంపతులపైన దాడి చేసిన దొంగలు వారి వద్ద ఉన్న నగదు, మాంగళ్యం చైన్‌తో పాటు ఆమె ఒంటి పైన ఉన్న ఇతర ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. ఈ సందర్భంగా దొంగలు కొట్టడంతో వారు గాయపడ్డారు. ఆస్పత్రిలో చికిత్స పొంది దండినశివర పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వచ్చి పరిశీలించి విచారణ చేపట్టారు.

సెలూన్ నిర్వాహకుడు ఆత్మహత్య

అప్పుల బాధను తట్టుకోలేక సెలూన్ నిర్వాహకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తుమకూరు శివార్లలోని కుందూరు గ్రామానికి చెందిన ప్రకాశ్ (38) మృతుడు. కొన్నేళ్లుగా కుందూరులో సోగడు లేఔట్‌లో సెలూన్ నిర్వహిస్తున్నాడు. అవసరాల కోసం అప్పులు చేసి తీర్చలేక ఆవేదనతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. క్యాత్సంద్ర పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

రాచనగరిలో పనస పండుగ


మేళాలో వివిధ రకాల పనస పండ్లను పరిశీలిస్తున్న సందర్శకులు

- ఘుమ ఘుమలాడే వివిధ రకాల పనస పండ్ల ప్రదర్శన మేళాకు విశేష స్పందన

మైసూరు: మైసూరు నగరంలోని నంజరాజు బహదూరు చౌల్టరీలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన సహజ సీడ్స్, నమ్మ ఫార్మర్ మార్కెట్ సంయుక్తంగా రెండు రోజుల పాటు జరిగే పనస మేళా శనివారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రాజేంద్ర ఎరుపు రంగు పనస పండును కోసి మేళాను ప్రారంభించారు. మొదటి రోజు స్థానికులు పెద్ద ఎత్తున వచ్చి పనస కొనుగోలు చేశారు. మైసూరు మల్లిగె లాంటి ఘుమ ఘుమలాడే పండ్లను స్థానికులు లొట్టలేసుకుని తిన్నారు. ఎరుపు, పసుపు, సంపిగె ఇలా అనేక రకాల జాతులకు చెందిన పనస పండ్లను అందుబాటులో ఉంచారు. ఇక చెన్నరాయ పట్టణానికి చెందిన రైతు రమేశ్ తోటలో పండిన స్వాదిష్టకరమైన పనస జాతికి చెందిన పండును ఇక్కడ ప్రదర్శించారు. కిలో రూ. 200 నుంచి 250 వరకు విక్రయించారు. ఒక్కొక్కరు రెండు మూడు కిలోలు కొనుగోలు చేశారు.



బీబీఎంపీ ఎన్నికలు నిర్వహిస్తాం

- పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం : డీసీఎం

శివాజీనగర: త్వరలో బీబీఎంపీ ఎన్నికలను నిర్వహిస్తామని, పార్టీ కోసం కట్టుబడిన వారికి న్యాయం చేస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలిపారు. శనివారం సదాశివ నగర తన నివాసంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, కోర్టు ఆదేశాలను పాటించాలని, అందరినీ విశ్వాసానికి తీసుకొని ఎన్నికలు జరుపుతామన్నారు. వార్డులు ఎన్ని ఉంటాయనేది ప్రస్తుతానికి చెప్పటానికి సాధ్యపడదు. ప్రజల చేతికి అధికారం ఇవ్వాలనేది తమ ఉద్దేశ్యమన్నారు. కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుందన్నారు. జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలు కూడా జరుపుతామన్నారు.

నాయకుల భేటీ, సమాలోచన:

ఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్‌ను శనివారం సదాశివనగర ఇంటిలో మాజీ ఎంపీ విశ్వనాథన్, ఎమ్మెల్యేలు ఎబీ.పాటిల్, బసనగౌడ దద్దల్, రాష్ట్ర రిటైర్డ్ పోలీస్ అధికారుల క్షేమాభివృద్ధి సంఘం అధ్యక్షుడు, సభ్యులు భేటీ చేసి సమాలోచనలు జరిపారు. నాయకులు డీసీఎంకు అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

టీచర్ బదిలీ నిరసిస్తూ పాఠశాలకు తాళం

బనశంకరి: కార్వారలో ఉపాధ్యాయురాలి బదిలీని ఖండిస్తూ గ్రామస్తులు పాఠశాలకు తాళం వేసి ధర్నాకు దిగిన ఘటన ఉత్తర కన్నడ జిల్లా కుమటా తాలూకా ఉప్పిన పట్టణంలో చోటుచేసుకుంది. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్యారాయ్కర్ బదిలీని ఖండిస్తూ విద్యార్థులు ధర్నాకు దిగారు. ఉప్పిన పట్టణ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సంధ్యారాయ్కర్ 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఆమెను అదనపు ఉపాధ్యాయురాలిగా పరిగణిస్తూ భట్కళ తాలూకాకు బదిలీ చేశారు. ఈ పాఠశాలలో 88 మంది విద్యార్థులు ఉండగా సంధ్యారాయ్కర్ బదిలీ చేస్తే ముగ్గురు ఉపాధ్యాయులు 1 నుంచి 7 తరగతి వరకు పాఠాలు బోధించడం కష్టతరమని, అందరితో ఎంతో మంచిగా ఉండే సంధ్యా టీచర్ బదిలీ తమకు ఎంతో బాధకలిగించిందని అన్నారు. ఆమెను మళ్లీ ఇదే పాఠశాలలో నియమించాలన్నారు.

దొంగ అరెస్ట్

శివమొగ్గ: ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని సోళెబైలు సమీపంలోని ఈద్గాబైలు గ్రామానికి చెందిన తౌసిఫ్ అలియాస్ టైగర్ (24)గా గుర్తించారు. ఇతని వద్ద నుంచి 33 గ్రాముల బంగారు నగలు, మొబైల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వసతి పాఠశాల తనిఖీ

మైసూరు: మైసూరు నగరంలోని గాంధీ నగరలో బీఆర్. అంబేడ్కర్ వసతి పాఠశాలను జిల్లా పంచాయతీ ముఖ్య కార్యదర్శి గాయత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు చిన్నవిగా ఉండటంతో వెంటనే మరో భవనంలోకి మార్చాలని ఉపాధ్యాయులకు సూచించారు.

క్లుప్తంగా

గంధపు చెక్కలు పట్టివేత


పట్టుబడ్డ నిందితుడితో అధికారులు

దొడ్డబళ్లాపురం: గంధపు చెక్కలను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని రామనగర అటవీశాఖ అధికారులు అరెస్టు చేసారు. రామనగర తాలూకా ఇరుళిగరదొడ్డి గ్రామానికి చెందిన హలియూరయ్య (45) అరెస్టయిన వ్యక్తి. నిందితుడు స్వగ్రామం నుంచి బైక్‌పై గంధపు చెక్కలను రెండు మూటల్లో తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.

పావగడ పీఎస్‌లో హోం మంత్రి

తుమకూరు: రాష్ట్ర సరిహద్దులో ఉన్న తుమకూరు జిల్లా పావగడ పోలీస్ స్టేషన్‌ను హోం మంత్రి పరమేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి విజిటర్స్ బుక్‌ను పరిశీలించారు. ఒక ఫిర్యాదుకు సంబంధించి స్వయంగా బాధితుడికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా అని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు. పోలీసుల స్పందన ఎలా ఉందని ఆరా తీశారు.

క్రమశిక్షణ, దేశభక్తి అవసరం


శిక్షణా శిబిరం ప్రారంభిస్తున్న అధ్యక్షురాలు ప్రభానారాయణగౌడ

గౌరిబిదనూరు: భారత సేవాదళం విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు దేశభక్తిని పెంపొందిస్తుందని అధ్యక్షురాలు ప్రభానారాయణగౌడ తెలిపారు. శనివారం ప్రభుత్వ ఫస్ట్‌గ్రేడ్ కళాశాలలో భారత సేవాదళం, జిల్లా, తాలూకా సమితులు ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు భారత సేవాదళాన్ని విద్యార్థులకు పరిచయం చేయడానికి పాటుపడాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి అవసరమన్నారు. కార్యక్రమంలో రమేశ్, హెచ్‌సి నారాయణగౌడ, సుదర్శనరెడ్డి, లక్ష్మీపతి, మృత్యుంజయ, కృష్ణవేణి, శ్రీనివాస్, జిల్లా సంచాలకులు ప్రకాశ్, హెచ్‌కె బాలప్ప, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

క్రిష్ణగిరి: సూళగిరి యూనియన్ మారండపల్లి పంచాయతీలో రూ. 21.45 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ లావణ్య మధు శనివారం భూమిపూజ చేశారు. సూళగిరి సమితి మారండపల్లి పంచాయతీ కట్టిగానపల్లి గ్రామంలో తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని, గ్రామంలో మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకోవాలని నెల రోజుల క్రితం స్థానికులు యూనియన్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆమె ఉన్నతాధికారులతో చర్చించి రూ. రూ. 21.45 లక్షల నిధులను మంజూరు చేయించారు. దీంతో శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షులు మణిమేగలై శివరాజ్, కౌన్సిలర్ భాగ్యవతి రామచంద్రన్, ఉపాధ్యక్షులు శాంతినారాయణన్, గ్రామపెద్ద కేశవన్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో ప్రయాణికులకు నిబంధన

శివాజీనగర: మెట్రో ప్రయాణికులు తమ సెల్‌ఫోన్లలో బహిరంగంగా పాటలు, సంగీతం వినిపించడం ఇకపై నిషిద్ధం. ఇయర్ ఫోన్లు ఉపయోగించవచ్చు. ఈ విషయంపై మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ అంజుమ్ పర్వేజ్ మాట్లాడుతూ... మెట్రో రైళ్లలో ప్రయాణికులు తమ సెల్‌ఫోన్లలో పాటలు పెట్టుకుని ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, దీంతో విద్యార్థులు, ఉద్యోగులకు ఇది ఇబ్బంది కలుగుతోందని అన్నారు. దీంతో నిబంధన విధించామని అన్నారు. అయితే నిబంధన ఉల్లంఘిస్తే ఎంత జరిమానా అనేది అధికారులు తెలియజేయలేదు.

మదిదోచే వీవ్స్ వస్త్ర మేళా



బనశంకరి: వర మహాలక్ష్మీ పండుగ సందర్భంగా వీవ్స్ పేరుతో పట్టుచీరల ప్రదర్శన కొలువైంది. నగరంలో జేపీ నగర ఫస్ట్ ఫేజ్ సింధూర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మేళాలో ఒడిశా సంబల్‌పురి ఇక్కత్‌చీరలు, బిహార్ టస్సర్ చీరలు, అసోం మూగా ఇరి సిల్క్ చీరలు, కర్ణాటక క్రేప్ సిల్క్, అరణి పట్టు చీరలు, ప్రింటెడ్‌శారీస్, కంచి, ధర్మవరం, ఉప్పాడ, గద్వాల్, మంగళగిరి , పోచంపల్లి నూలు, పట్టు చీరలు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ ప్రదర్శన జూలై 2వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు.

రాజకాలువ అభివృద్ధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి


బొమ్మనహళ్లి: వర్షాలు పడిన ప్రతిసారి నగరంలోని బొమ్మనహళ్లి పరిధి బిళ్ళెకహళ్లి వార్డు అనుగ్రహ లేఔట్‌లో వరద నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటంతో అక్కడ రాజకాలువ వెడల్పు చేసే పనులు చేపడుతున్నారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షాలు పడేలోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మత్తు పదార్థాల విక్రేతలు అరెస్ట్

శివమొగ్గ: మత్తు పదార్థాలు విక్రయిస్తున్న ఇద్దరిని శివమొగ్గ గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు బిజాపురలోని తిలక్ నగరకు చెందిన అబ్దుల్ ఖయ్యూం (25), బళ్లారి జిల్లాలోని కొట్టూరు పట్టణానికి చెందిన అర్పిత (23)లను అరెస్ట్ చేశారు. వీరి వద్దనుంచి 450 గ్రాములకు పైగా గంజాయి, ఇతరత్ర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

మృత్యు శకటం

- బైక్‌ను ఢీకొన్న లారీ, బాలిక మృతి
- తండ్రికి తీవ్ర గాయాలు


లక్ష్మీప్రియ (ఫైల్)

బొమ్మనహళ్లి: బైక్‌ను లారీ ఢీకొనడంతో బాలిక మృతి చెందగా తండ్రి తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలైన ఘటన నగరంలోని ఆనేకల్ తాలూకా పాత చందాపురలో ఉన్న అండర్ పాస్ వద్ద చోటు చేసుకుంది. చందాపురకు చెందిన లక్ష్మీప్రియ (7), తండ్రితో కలిసి బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీకొంది. బాలిక అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

శిరాడిలో సొరంగ మార్గం


యశవంతపుర: శిరాడి ఘాట్ మార్గం 3.8 కిలోమీటర్లు పొడవు సొరంగ మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు ప్రజాపన్నులశాఖ మంత్రి సతీశ్ జారకిహొళి తెలిపారు. శనివారం సకలేశపుర తాలూకా శిరాడి ఘాట్‌ను పరిశీలించి అనంతరం విలేకర్లతో మాట్లాడారు. హాసన నుంచి సకలేశపుర బైపాస్ పనులను నవంబర్ ఒకటిలోపు ముగిస్తామన్నారు. 2024 మార్చి వరకు అవకాశం ఇవ్వాలని అధికారులు అడుగుతున్నట్లు మంత్రి వివరించారు.

రెండు రాష్ట్రాల నుంచి బియ్యం

- సీఎం సిద్దరామయ్య

శివాజీనగర: తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు బియ్యం ఇచ్చేందుకు అంగీకరించారని సీఎం సిద్దరామయ్య తెలిపారు. శనివారం బెంగళూరులో సీఎం సిద్దరామయ్య మాట్లాడుతూ...10 కేజీల బియ్యం ఇచ్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని, రాష్ట్రానికి 2 లక్షల 29 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరముంది. తెలంగాణ నుంచి వరి, ఛత్తీస్‌ఘడ్ నుంచి బియ్యం ఇస్తామని చెప్పారని సీఎం తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం కర్ణాటకకు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తామని చెప్పిందన్నారు. సమావేశంలో ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కే.హెచ్.మునియప్ప, చీఫ్ సెక్రటరీ వందితా శర్మా, ఆహార పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

న్యాయ కళాశాల విద్యార్థి ప్రతిభ



బొమ్మనహళ్లి: బెళగావిలో ఉన్న రాజ లఖ్మగౌడ న్యాయ కళాశాలలో శనివారం వివిధ న్యాయ కళాశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన చర్చా వేదిక పోటీలో బెంగళూరు నగరంలోని ఎన్‌జీఆర్ న్యాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థి అనిల్ రెడ్డి మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా అనిల్‌ను న్యాయ నిర్ణేతలు అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.

చిన్నారి అపహరణ కేసులో తండ్రి అరెస్ట్

యశవంతపుర: భార్యపై ఉన్న కోపంతో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి సినీ ఫక్కీలో కొడుకును అపహరించిన తండ్రిని బెంగళూరు కొడిగేహళ్లి పోలీసులు అరెస్ట్ చేశారు. బళ్లారికి చెందిన వ్యాపారవేత్త హరికృష్ణ ఈ నెల 16న కొడిగేహళ్లి పోలీసుస్టేషన్ పరిధిలోని జీకేవీకే వద్ద తన భార్య చేతిలో ఉన్న కొడుకును లాక్కొని ఆటోలో పరారయ్యాడు. వీరికి ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. విభేదాలతో వేర్వేరుగా ఉంటున్నారు. కొడుకు విషయంపై కోర్టుకెక్కారు. తల్లి సంరక్షణలో ఉండాలని కోర్టు ఆదేశించింది. ఈ నెల 16న తల్లి కొడుకును స్కూల్‌కు తీసుకుని వస్తుండగా ఆటోలో వచ్చిన హరికృష్ణ చిన్నారిని అపహరించుకుని పోయాడు. ఫిర్యాదు ఆధారంగా కొడిగేహళ్లి పోలీసులు ఏడు రోజుల పాటు వెతికి పట్టుకున్నారు. హరికృష్ణ బాలుడిని అపహరించి బళ్లారి, కలబురిగి, గోవా తిరిగారు. ఫోన్ నంబర్ ఆధారంగా గోవాలో పట్టుబడ్డారు. అక్కడ నుంచి తండ్రి, కొడుకుని బెంగళూరు పోలీసులు తీసుకొచ్చారు. విచారణ సందర్భంగా 2020లో హరికృష్ణ తలఘట్టపుర వద్ద తండ్రిని హత్య కేసిన కేసులో నిందితుడని పోలీసులు తెలిపారు.


హరికృష్ణ (ఫైల్)

హోసూరు వార్తలు..

జిల్లా అంతటా వైద్య శిబిరాలు


అంచెట్టిలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

హోసూరు, కెలమంగలం: రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాష్ట్రవ్యాప్తంగా మెగా వైద్య శిబిరాలను చేపట్టింది. అందులో భాగంగా క్రిష్ణగిరి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రుల అనుసంధానంతో మెగా వైద్య శిబిరాలు జరిగాయి. తాలూకా కేంద్రం అంచెట్టి ప్రభుత్వ ఉన్నతోన్నత పాఠశాలలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శరయు పాల్గొని ప్రారంభించారు. ప్రజలకు అందించే వైద్య పరీక్షలను పరిశీలించారు. తళి ఎమ్మెల్యే టి. రామచంద్రన్, తళి యూనియన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య శాఖాధికార్లు ఉన్నారు. హోసూరు కామరాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే వై. ప్రకాష్, మేయర్ ఎశ్.ఏ.సత్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. పెద్దసంఖ్యలో ప్రజలు వైద్య పరీక్షలను చేయించుకున్నారు.

వేర్వేరుగా ఇద్దరు ఆత్మహత్య

హోసూరు: హోసూరు, బాగలూరు ప్రాంతాల్లో వేర్వేరుగా ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకొన్నారు. వివరాల మేరకు సేలం జిల్లా వేపిలిపట్టి ప్రాంతానికి చెందిన పళణిస్వామి (58) హోసూరులో నివాసముంటూ టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తూ వచ్చాడు. ఇతనికి తాగుడు అలవాటుండడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలేర్పడుతుండేది. శుక్రవారం రాత్రి గొడవపడి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. బాగలూరు తాళర్‌పేటకు చెందిన నాగరాజ్ కొడుకు సచిన్ (23) బెంగళూరులోని ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ వచ్చాడు. కొన్నిరోజులుగా పనికెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో విరక్తి చెందిన సచిన్ గత రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. స్థానికు చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా శుక్రవారం రాత్రి మరణించాడు.

లారీ ఢీకొని వలస కూలీ మృతి

హోసూరు: నడిచి వెళుతున్న కార్మికునిపై లారీ దూసుకెళ్లిన ఘటనలో తీవ్ర గాయాలేర్పడిన కార్మికుడు ఘటనా స్థలంలోనే మృతి చెందిన ఘటన మత్తిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకొంది. బంగ్లాదేశ్‌కు చెందిన తరుణ్‌దేవ్ శర్మ (28) హోసూరు సమీపంలోని కొత్తగొండపల్లిలో నివాసముంటూ అదే ప్రాంతంలోని ప్రైవేట్ కంపెనీలో కార్మికునిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి నడిచి వెళుతుండగా టిప్పర్ లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలేర్పడిన తరుణ్‌దేవ్‌సింగ్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మత్తిగిరి పోలీసులు శవాన్ని స్వాధీనపరుచుకొని హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ముగ్గురు లంచగొండి అధికారుల అరెస్టు

కెలమంగలం: పరిశ్రమకెళ్లేందుకు లింక్ రోడ్డు ఏర్పాటు చేయాలని, అందుకోసం నిరభ్యంతర సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ. 30 వేలు లంచం పుచ్చుకొన్న ముగ్గురు బీడీవో కార్యాలయ అధికార్లను శుక్రవారం రాత్రి లంచ నిరోధకశాఖ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు.. హోసూరు సమీపంలోని చిన్నయలసగిరి ప్రాంతానికి చెందిన ఉయిస్ రహ్మాన్ ఖాన్ (23) తళి సమీపంలో ప్రైవేట్ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. పరిశ్రమకెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇందుగాకును ఎన్‌ఓసి– క్లియరెన్స్ ధృవపత్రం ఇవ్వాలని కోరుతూ తళి బీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకొన్నాడు. రూ. 30 వేలు లంచం ఇస్తే పని జరిగిపోతుందని ముగ్గురు అధికారులు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వలేక బాధితుడు క్రిష్ణగిరి ఏసీబీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారి సూచన ప్రకారం రసాయనం పూసిన రూ. 30 వేల నోట్లను బీడీవో ఆఫీసులో బీడీవో నాగరత్నంకు రూ. 12 వేలు, డిప్యూటీ తహసీల్దార్ మురళికి రూ. 8 వేలు, సహాయక అధికారి పుట్టణ్ణయ్యకు రూ. 10 వేలు అందజేస్తుండగా అక్కడే దాగి ఉన్న ఏసీబీ పోలీసులు చేశారు. ముగ్గురిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

తల్లిని చంపిన కేసులో జీవితఖైదు

హోసూరు: నివాసముంటున్న ఇంటిని తన పేరు మీద రాసివ్వాలని ఘర్షణపడి తల్లిని హత్య చేసిన కొడుక్కి క్రిష్ణగిరి కోర్టులో జీవితఖైదును విధించారు. వివరాల మేరకు జిల్లా కేంద్రం క్రిష్ణగిరి సమీపంలోని పాపారపట్టి గ్రామానికి చెందిన సెల్వం భార్య భాగ్యలక్ష్మి. ఓ కూతురు, కొడుకున్నారు. కొడుకు సతీష్‌కుమార్ (27) కేరళలోని ఓ బేకరీ దుకాణంలో కార్మికునిగా పనిచేసేవాడు. నివాసముంటున్న ఇంటిని తన పేరుమీద రాయాలని గత 2020 మార్చిలో తల్లిని డిమాండ్ చేయడంతో వారి మధ్య గొడవ జరిగింది. ఆవేశం చెందిన సతీష్‌కుమార్ తల్లి భాగ్యలక్ష్మిని కట్టెతో బాది దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనపై క్రిష్ణగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతూ వచ్చారు. శుక్రవారం సాయంత్రం కేసును విచారణ జరిపిన న్యాయమూర్తి ఉమాదేవి దోషికి యావజ్జీవ జైలు శిక్షతో పాటు రూ. 10 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో తెగిన తల

క్రిష్ణగిరి: సూళగిరి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తల తెగిపోయిన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వివరాలు...ఉద్దనపల్లి సమీపంలోని అగరం గ్రామానికి చెందిన మురుగేషన్ (32) శుక్రవారం సాయంత్రం సూళగిరి సమీపంలోని జోగిరిపాళ్యం అత్తగారింటికి ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందినట్లు స్థానికులు సూళగిరి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తల లేని స్థితిలో శవాన్ని స్వాధీనం చేసుకుని హోసూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల లేని స్థితిలో శవం లభ్యం కావడంతో రోడ్డు ప్రమాదమా లేక హత్యా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.


మురుగేషన్ (ఫైల్‌ఫోటో)

కమనీయం రాజగోపురం


కొత్తగా నిర్మించిన గోపురం

- 28న కుంభాభిషేకోత్సవం

హోసూరు: హోసూరు తేరుపేటలో కొండపై వెలసిన ప్రసిద్ధ శ్రీ మరకతాంబసమేత శ్రీ చంద్రచూడేశ్వరస్వామి ఆలయ రాజగోపుర మహా కుంభాభిషేకోత్సం ఈ నెల 28వ తేదీ ఘనంగా జరుగనుంది. సుమారు 5 కోట్ల ఖర్చుతో 40 అడుగుల వెడల్పు, 112 అడుగుల ఎత్తు, ఏడు అంతస్తులతో నిర్మించిన రాజగోపురం కుంభాభిషేకోత్సవానికి ముస్తాబైంది. 26వ తేదీ నుంచి సాంప్రదాయ బద్ధంగా వేద పండితుల మంత్రోచ్ఛారణతో కార్యక్రమాలు ఆరంభమవుతాయి. 28వ తేదీ హోసూరు, డెంకణికోట, తళి, అంచెట్టి, రాయకోట, సూళగిరి, బాగలూరు, బేరికె ప్రాంతాల నుంచే కాక కర్ణాటక, ఆంధ్ర తదితర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొననున్నారు. మూడు రోజుల పాటు కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.



సెమీఫైనల్ 'షూటౌట్‌'లో ఓడిన తెలుగు టాలన్స్

ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్‌లో తెలుగు టాలన్స్ ఆట సెమీఫైనల్లో ముగిసింది. శనివారం జైపూర్‌లో జరిగిన సెమీస్‌లో తెలుగు టాలన్స్‌పై గోల్డెన్ ఈగల్స్ ఉత్తరప్రదేశ్ జట్టు విజయం సాధించింది. నిర్ణీత 60 నిమిషాల సమయంలో ఇరు జట్లు 35–35 గోల్స్‌తో సమంగా నిలవగా, ఆపై 10 నిమిషాల అదనపు సమయం తర్వాత స్కోరు 40–40తో మళ్లీ సమమైంది. టాలన్స్ తరఫున కైలాశ్ పటేల్ 15 గోల్స్ సాధించగా, యూపీ తరఫున భూషణ్ షిండే 15 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తొలి అర్ధభాగంలో 16–12తో టాలన్స్ ఆధిక్యంలో ఉన్నా... రెండో అర్ధభాగంలో జట్టు పట్టు కోల్పోయింది. అనంతరం 'షూటౌట్‌'లో యూపీ 4–3 తేడాతో తెలుగు టాలన్స్‌ను ఓడించింది. మరో సెమీస్‌లో మహారాష్ట్ర ఐరన్‌మెన్ 38–28తో రాజస్తాన్ పేట్రియాట్స్‌పై విజయం సాధించింది.

'ఏ స్థానంలోనైనా సత్తా చాటుతా'

- చోటు దక్కడం సంతోషంగా ఉంది
- ఇక ధ్యాసంతా ఆటపైనే
- భారత యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్

యశస్వి జైస్వాల్ ఇప్పుడు టీమిండియా క్రికెటర్. కష్టే ఫలితో ఎదిగాడు. 21 ఏళ్ల జైస్వాల్ ఎంపిక ఆశ్చర్యపరిచేది, అనూహ్యమైంది కానే కాదు. ఎందుకంటే కొన్నేళ్లుగా దేశవాళీ క్రికెట్‌లో తన నిలకడైన ఆటతీరు చూపిస్తున్నాడు. ఐపీఎల్‌లో అయితే మెరుపులు మెరిపిస్తున్నాడు. ఈ సీజన్‌లో అయితే దిగ్గజాల ప్రశంసలు కూడా పొందాడు. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు స్టాండ్‌బైగా ఇంగ్లండ్ వెళ్లొచ్చాడు. ఇప్పుడు కరీబియన్ టూర్ కోసం పూర్తిస్థాయి జట్టుకు ఎంపికయ్యాడు.



ముంబై: జైస్వాల్ యూపీ కుర్రాడు. అయితే ముంబైలో ఆటగాడయ్యాడు. ఐపీఎల్‌తో మెరుపు వీరుడిగా అందరికి పరిచయమై తాజాగా టీమిండియా జెర్సీ వేసుకోనున్నాడు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి అత్యంత ధనవంతమైన క్రికెట్ బోర్డు జట్టులో సభ్యుడయ్యాడు. హిట్టర్‌గా పేరుతెచ్చుకున్న 21 ఏళ్ల యశస్వి ఇప్పుడు టెస్టు క్రికెటర్‌గా ఎలాంటి ముద్ర వేస్తాడో చూడాలి. జట్టులో తొలిసారి ఎంపికైన జైస్వాల్ తొలి పిలుపునే గొప్ప మలుపుగా చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఇంకా ఏమన్నాడంటే....

నాన్న భావోద్వేగం... నాకేమో ఆనందం...

ఈ తీపి కబురు తెలియగానే మా నాన్నకు భావోద్వేగంతో కన్నీళ్లు ఆగలేదు. బెంగళూరు జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో ఉన్న నాకేమో శుక్రవారం బిజీబిజీగా గడిచింది. నిజం చెప్పాలంటే ప్రాక్టీస్ కూడా చేయలేదు. టీమిండియాకు సంబంధించిన షూటింగ్‌లో పాల్గొన్నాను. భారత జట్టులోకి ఎంపికవడం చెప్పలేనంత ఆనందాన్నిచ్చింది. నా శక్తిమేర రాణించేందుకు కృషి చేస్తాను. టీమిండియా జెర్సీతో ఎప్పుడెప్పుడు ఆడాలా అన్న ఉత్సుకతతో ఎదురు చూస్తున్నాను.

సన్నాహాలపైనే దృష్టి

నా సన్నాహాలు ఆశించినట్లే సాగుతున్నాయి. సీనియర్ ప్లేయర్ల సలహాలు, సంప్రదింపులతో ఆటతీరుకు మెరుగులు దిద్దుకుంటున్నా. ఇప్పుడైతే పూర్తిగా పని (బ్యాటింగ్) మీదే ధ్యాసంతా! ఎలా ఆడాలో ఎంత ముఖ్యమో ఎలా నడుచుకోవాలనేది అంతే ముఖ్యం. స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, అజింక్య రహానేల ఆటను చూసి ఎంతో నేర్చుకున్నాను. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సూచనలు కూడా నా బ్యాటింగ్‌కు దోహదపడ్డాయి.

ఏ స్థానమైనా సరే

నాకంటూ ఫలానా స్థానమే నప్పుతుందనే ప్రాధన్యతలేవీ లేవు. జట్టు అవసరాలు, జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయం మేరకు ఏ స్థానంలోనైనా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు తెలిసిందల్లా పరుగులు చేయడమే. ఎక్కడ బరిలోకి దిగినా జట్టు కోసం శ్రమిస్తాను. క్రమశిక్షణతో ఎదుగుతాను. ఈ రెండే నా కెరీర్‌కు సోపానాలు.

కోచ్ సంబరం

పదేళ్ల క్రితం 2013లో ఆజాద్ మైదాన్(ముంబై)లో జైస్వాల్ ఆటకు ముగ్ధుడినై అతన్ని శిక్షణ కోసం ఎంపిక చేశాను. అతను పడ్డ కష్టానికి ఐపీఎల్ అందలమెక్కించింది. ఓ దశాబ్దం చెమటోడ్చితే అతనిప్పుడు భారత క్రికెటర్ అయ్యాడు. అది చెప్పుకోవడానికి చాలా సంతోషంగా, ఎంతో సంబరంగా ఉంది. యశస్వి ఎదిగిన తీరు నాకెంతో ముచ్చటగా ఉంది. చాలా గర్వపడుతున్నాను. కరీబియన్‌లో బరిలోకి దిగుతాడనే నమ్మకముంది. ఎప్పట్లాగే రాణిస్తాడనే ఆశాభావం కూడా ఉంది.

– వ్యక్తిగత కోచ్ జ్వాలా సింగ్

'పుజారాను బలిపశువును చేశారు'

- రంజీ ట్రోఫీకి విలువ లేదా
- సునీల్ గావస్కర్ తీవ్ర విమర్శ



ముంబై: వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో సీనియర్ బ్యాటర్ చతేశ్వర్ పుజారాకు స్థానం దక్కకపోవటం పట్ల దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డబ్ల్యూటీసీ ఫైనల్లో అందరూ విఫలమైనా ఒక్క పుజారాపై వేటు వేయడంలో అర్థమేంటని ఆయన వ్యాఖ్యానించారు. అసలు టెస్టు టీమ్ ఎంపికకు ప్రామాణికత ఏమిటని ఆయన ప్రశ్నించారు. 'మన బ్యాటింగ్ వైఫల్యానికి పుజారాను ఎందుకు బలిపశువును చేశారు. అతను సుదీర్ఘ కాలంగా జట్టుకు ఎంతో సేవ చేశాడు. సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు లేరని, అతడిని జట్టునుంచి తప్పించినా ఎవ్వరూ విమర్శలు చేయరనే కదా పుజారాపై వేటు వేశారు. ఇదంతా అర్థం కావడం లేదు. అసలు అతడిని మాత్రమే తీసేసి మిగతావారిని కొనసాగించడంలో ప్రామాణికత ఏమిటి. దీనికి సమాధానం చెప్పేందుకు మన సెలక్షన్ కమిటీ మీడియాతో కూడా మాట్లాడదు కదా. సెలక్టర్లు దీనికి వివరణ ఇవ్వాలి' అని గావస్కర్ అన్నారు. రంజీ ట్రోఫీలో విశేషంగా రాణించినా సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంపిక చేయకపోవడంపై కూడా గావస్కర్ విమర్శలు చేశారు. 'గత మూడు సీజన్లుగా సర్ఫరాజ్ దేశవాళీలో దాదాపు 100 సగటుతో పరుగులు చేస్తున్నాడు. ఎంపిక కావాలంటే అతను ఇంకా ఏం చేయాలి. తుది జట్టులో సంగతి తర్వాతి ముందు జట్టులోనైనా తీసుకోవచ్చు కదా. ఎంపిక చేసి మరీ అతని ప్రదర్శనకు గుర్తింపు ఇచ్చామని చెప్పండి. లేదంటే రంజీ ట్రోఫీ ఆడటం మానేయమనండి. దాని వల్ల లాభం లేదు. ఐపీఎల్‌లో బాగా ఆడితే చాలు టెస్టు క్రికెట్‌కు కూడా అది సరిపోతుంది అని స్పష్టం చేయండి' అని సన్నీ అన్నారు.

సాధనలో పుజారా...

భారత జట్టులో శుక్రవారం చోటు కోల్పోయినా చతేశ్వర్ పుజారా మాత్రం ఎప్పటిలాగే తన ప్రాక్టీస్‌ను కొనసాగిస్తున్నాడు. మైదానంలో తాను బ్యాటింగ్ చేస్తున్న, ట్రెయినింగ్‌లో పాల్గొంటున్న వీడియోను అతను అప్‌లోడ్ చేశాడు. చతేశ్వర్ మానసికంగా చాలా దృఢమైన వ్యక్తి అని, తన పని తాను చేసుకుపోయే తత్వం ఉన్నవాడని అతని తండ్రి అరవింద్... దులీప్ ట్రోఫీ కోసం పుజారా సిద్ధమవుతున్నట్లు వెల్లడించాడు.

వెస్టిండీస్ అనూహ్య పరాజయం

- 35 పరుగులతో జింబాబ్వే విజయం
- వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీ
- సూపర్ సిక్స్‌కు చేరిన ఇరు జట్లు





హరారే: దశాబ్దాల పాటు క్రికెట్‌ను శాసించిన జట్టు... రెండు సార్లు వరల్డ్ చాంపియన్...గత కొంత కాలంగా పేలవ ప్రదర్శనతో నేరుగా వరల్డ్ కప్‌కు అర్హత సాధించకుండా క్వాలిఫయింగ్ టోర్నీ ఆడాల్సిన దుస్థితి...ఇలాంటి చోట కూడా చివరకు వెస్టిండీస్ తమ స్థాయిని ప్రదర్శించలేకపోయింది. నిరాశాజనక ఆటతో అనూహ్య ఓటమిని మూటగట్టుకుంది. వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో భాగంగా గ్రూప్ 'ఎ'లో శనివారం జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే 35 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 49.5 ఓవర్లలో 268 పరుగులకు ఆలౌటైంది. సికందర్ రజా (58 బంతుల్లో 68; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), ర్యాన్ బర్ల్ (57 బంతుల్లో 50;) అర్ధ సెంచరీలు చేయగా... కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (58 బంతుల్లో 47; 7 ఫోర్లు) రాణించాడు. విండీస్ బౌలర్లలో కీమో పాల్ 3 వికెట్లు పడగొట్టగా...అల్జారి జోసెఫ్, అకీల్ హొసీన్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం విండీస్ 44.4 ఓవర్లలో 233 పరుగులకే కుప్పకూలింది. కైల్ మేయర్స్ (72 బంతుల్లో 56; 8 ఫోర్లు, 1 సిక్స్), రోస్టన్ ఛేజ్ (53 బంతుల్లో 44; 3 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. చటారా 3 వికెట్లు తీయగా...ఎన్‌గరవా, ముజరబాని, రజా తలా 2 వికెట్లు పడగొట్టారు. అర్ధ సెంచరీ చేయడంతో పాటు 2 వికెట్లు తీసి 2 క్యాచ్‌లు పట్టిన సికందర్ రజా 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఛేజ్, హోల్డర్ (19) క్రీజ్‌లో ఉండగా...10 ఓవర్లలో 52 పరుగులు చేయాల్సిన స్థితిలో విండీస్ గెలుపు దిశగా సాగుతున్నట్లు అనిపించింది. అయితే 16 పరుగుల వ్యవధిలో ఆ జట్టు చివరి 4 వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. తాజా గెలుపుతో జింబాబ్వే 'సూపర్ సిక్స్'కు అర్హత సాధించింది. ఓడినా విండీస్ కూడా ముందుకు వెళ్లగలిగింది. అయితే ఈ మ్యాచ్‌తో కోల్పోయిన 2 పాయింట్లు ఆ జట్టుకు సూపర్ సిక్స్ దశలో ఇబ్బందిగా మారవచ్చు.

నెదర్లాండ్స్ చేతిలో నేపాల్ చిత్తు

గ్రూప్ 'ఎ'లోని మరో మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 7 వికెట్ల తేడాతో నేపాల్‌పై ఘనవిజయం సాధించింది. ముందుగా నేపాల్ 44.3 ఓవర్లలో 167 పరుగులకే ఆలౌటైంది. రోహిత్ పాడెల్ (37) టాప్ స్కోరర్‌గా నిలవగా, లోగన్ వాన్ బీక్ (4/24) ప్రత్యర్థిని కుప్పకూల్చాడు. అనంతరం నెదర్లాండ్స్ 27.1 ఓవర్లలో 3 వికెట్లకు 168 పరుగులు చేసి లక్ష్యాన్నందుకుంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మ్యాక్స్ ఒ డౌడ్ (75 బంతుల్లో 90; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగగా, బాస్ డి లీడ్ (39 బంతుల్లో 41 నాటౌట్; 6 ఫోర్లు) రాణించాడు. నెదర్లాండ్స్ కూడా టోర్నీ తర్వాతి దశకు అర్హత సాధించింది.

సెమీ ఫైనల్లో భారత్

'శాఫ్' ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్



బెంగళూరు: 'శాఫ్' చాంపియన్‌షిప్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు సెమీ ఫైనల్లోకి ప్రవేశించింది. గ్రూప్ 'ఎ'లో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో సునీల్ ఛెత్రి సేన 2–0 గోల్స్‌తో నేపాల్‌పై ఘన విజయం సాధించింది. శ్రీ కంఠీరవ స్టేడియంలో భారత జోరుకు ఎదురే లేకుండా పోయింది. తొలి అర్ధ భాగంలో నేపాల్ రక్షణ శ్రేణి చురుగ్గా ఉండటంతో గోల్ చేయలేకపోయిన భారత్ ద్వితీయార్ధంలోనే ఆ రెండు గోల్స్ చేసింది. కెప్టెన్ సునీల్ ఛెత్రి 61వ నిమిషంలో తొలి గోల్ సాధించగా, నోరెమ్ మహేశ్ సింగ్ 70వ నిమిషంలో గోల్ చేశాడు. మరోవైపు భారత డిఫెండర్లు నేపాల్ ఫార్వర్డ్‌ను ఎక్కడికక్కడ కట్టడి చేసి వారి దాడుల్ని సమర్థంగా అడ్డుకుంది. భారత ఆటగాళ్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా ఐదు షాట్లు కొడితే... నేపాల్ ఒక షాట్‌కే పరిమితమైంది. మ్యాచ్‌లో ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలోనే ఉంచుకొన్న భారత ఆటగాళ్లు ప్రత్యర్థి ఆటల్ని సాగనివ్వలేదు. తాజా విజయంతో సొంతగడ్డపై భారత్ అజేయమైన రికార్డు 12 మ్యాచ్‌లకు చేరింది. 2019లో సెప్టెంబర్ 5న ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిన భారత్ తర్వాత స్వదేశంలో ఏ జట్టు చేతిలోనూ ఓడిపోలేదు. అంతకుముందు ఇదే గ్రూపులో కువైట్ 2–0తో పాకిస్తాన్‌ను చిత్తు చేయడంతో కువైట్ కూడా సెమీఫైనల్లోకి అడుగుపెట్టింది. 27న కువైట్‌తో జరిగే ఆఖరి లీగ్ మ్యాచ్‌తో గ్రూప్‌లో అగ్ర స్థానంలో నిలిచేది ఎవరో తేలుతుంది. నేపాల్, పాకిస్తాన్‌లు లీగ్ దశలోనే ఇంటిముఖం పట్టాయి.

'మేం అడిగింది సమయమే'

స్టార్ రెజ్లర్ల వివరణ

న్యూఢిల్లీ: ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్‌షిప్ సెలక్షన్స్ విషయంలో ఆరుగురు స్టార్ రెజ్లర్లకు మినహాయింపు ఇవ్వడంపై వస్తున్న విమర్శల నేపథ్యంలో రెజ్లర్లు వివరణ ఇచ్చారు. నిరసన దీక్ష చేసిన రెజ్లర్లకు ట్రయల్స్‌లో ఒక్క బౌట్ విజయంతో అర్హత సాధించే అవకాశం కల్పించారు. దీనిపై జూనియర్ రెజ్లర్లు సహా, లండన్ ఒలింపిక్స్ కాంస్య విజేత యోగేశ్వర్ దత్ కూడా తప్పుబట్టారు. దీంతో సోషల్ మీడియా వేదికగా సాక్షి మాట్లాడుతూ 'ట్రయల్స్ నుంచి మాకు మినహాయింపు, సడలింపు ఇవ్వాలని మేం కోరలేదు. సన్నద్ధతకు సరైన సమయం ఇవ్వాలని మాత్రమే అడిగాం' అని పేర్కొంది. బజరంగ్ పూనియా మాట్లాడుతూ 'ఒక బౌట్ ట్రయల్‌పై ఎవరికైనా సమస్య వుంటే వాళ్లు నేరుగా కేంద్ర క్రీడా శాఖ మంత్రికి అభ్యంతరం చెప్పొచ్చు. అంతేగానీ సోషల్ మీడియాలో విషాన్ని చిమ్మకూడదు' అని యోగేశ్వర్‌ను ఉద్దేశిస్తూ అన్నాడు. సడలింపు కోరుతూ లేఖ రాసినట్లు గానీ, అడిగినట్లుగానీ నిరూపిస్తే రెజ్లింగ్ నుంచి శాశ్వతంగా తప్పుకునేందుకు సిద్ధమని పూనియా చెప్పాడు. లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌కు శిక్ష పడేవరకు తమ పోరాటం ఆగదని వినేశ్ ఫొగాట్ తెలిపింది.

షికార్‌కొచ్చిన షేర్‌ని...



● చిరంజీవి

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'భోళా శంకర్'. చిరంజీవి సరసన తమన్నా, ఆయన చెల్లెలి పాత్రలో కీర్తీ సురేష్ నటిస్తున్నారు. మెహర్ రమేష్ దర్శకత్వంలో అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్మెంట్స్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 11న విడుదల కానుంది. ఈ సినిమా టీజర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ''షికార్‌కొచ్చిన షేర్‌ని బే...', 'ఈ స్టేట్ డివైడ్ అయినా అందరూ నా వాళ్లే... అన్ని ఏరియాలు అప్నా హై... నాకు హద్దుల్లేవ్... సరిహద్దుల్లేవ్... 11 ఆగస్టే దేఖ్‌లేంగే..' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఈ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో మెహర్ రమేష్ మాట్లాడుతూ– ''ప్రేక్షకులను, అభిమానులను అలరించాలని చిరంజీవిగారు అహర్నిశలు కష్టపడుతున్నారు. చిరంజీవిగారికి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ప్రేమతో కష్టపడుతున్నాం. ఆగస్టు 11న మళ్లీ మెగా ఫెస్టివల్ జరుపుకుందాం'' అన్నారు. ''ఈ సినిమా చిరంజీవిగారి కెరీర్‌లో నంబర్ వన్ అవుతుందని నమ్ముతున్నాం'' అన్నారు అనిల్ సుంకర. ఛాయాగ్రాహకుడు డడ్లీ పాల్గొన్నారు.

ఇక షురూ



● మహేశ్‌బాబు

'గుంటూరు కారం' సెట్స్‌లోకి అడుగుపెట్టారు హీరో మహేశ్ బాబు. త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో శ్రీలీల ఓ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇంకో హీరోయిన్ ఎంపిక కావాల్సి ఉంది. కాగా వివిధ కారణాల వల్ల ఏప్రిల్ తర్వాత 'గుంటూరు కారం' సినిమా మరో షెడ్యూల్ చిత్రీకరణ జరగలేదు. శనివారం 'గుంటూరు కారం' తాజా షెడ్యూల్ చిత్రీకరణ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్ శివార్లలో వేసిన ఓ భారీ ఇంటి సెట్‌లో మహేశ్‌బాబు పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ నెలరోజులకు పైగానే సాగుతుందట. ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 13న విడుదల కానుంది.

హిస్టరీ రెడీ

డైనమిక్ ఫ్రీడమ్ ఫైటర్‌గా చరిత్రలో నిలిచిపోయిన బెంగాలీ స్వాతంత్ర్యోద్యమకారుడు జతీంద్రనాథ్ ముఖర్జీ బయోపిక్ 'బాఘా జతీన్', డైనమిక్ లేడీ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఎమర్జెన్సీ ఎందుకు విధించారు? అనే కథాంశంతో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. జతీంద్రనాథ్‌గా దేవ్ అధికారి, ఇందిరా గాంధీగా కంగనా రనౌత్ నటించారు. హిస్టరీ నేపథ్యంలో రూపొంది, రిలీజ్‌కి రెడీ అవుతున్న ఈ రెండు చిత్రాల తాజా అప్‌డేట్స్ ఈ విధంగా...

అందుకే ఆయన పేరులో 'బాఘా' చేరింది

'దౌర్జన్యం ప్రబలినప్పుడు విధ్వంసం ఎంతో దూరంలో ఉండదు. ఈ దురాగతాలను అంతం చేయడానికి మనకు ఒక వీర రక్షకుడు కావాలి. భారతదేశపు పుత్రుడు బాఘా జతీన్ కథను మొదటిసారిగా వెండితెరపై చూపించబోతున్నాం' అంటూ 'భాఘా జతీన్' చిత్రంలో టైటిల్ రోల్ చేస్తున్న బెంగాలీ నటుడు దేవ్ అధికారి తాజా లుక్‌ని విడుదల చేసింది చిత్ర యూనిట్. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్యోద్యమకారుడు బాఘా జతీన్ (జతీంద్రనాథ్ ముఖర్జీ) బయోపిక్‌గా అరుణ్ రాయ్ దర్శకత్వంలో బెంగాలీ, హిందీ భాషల్లో రూపొందిన చిత్రం 'బాఘా జతీన్'. ఈ చిత్రంలో బాఘా జతీన్‌గా నటించి, నిర్మించారు దేవ్ అధికారి. 1879 డిసెంబర్ 7న జన్మించిన జతీంద్రనాథ్ ముఖర్జీ 1915 సెప్టెంబర్ 10న మరణించారు. తుపాకీ కాల్పులకు గురై, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కాగా, జతీంద్రనాథ్‌కి బాఘా జతీన్ అని పేరు రావడానికి కారణం ఆయన ఎలాంటి మారణాయుధాలు లేకుండా ఒట్టి చేతులతో పులిని చంపడం. 'బాఘా' అంటే బెంగాలీలో పులి అని అర్థం. 1906లో పులిని అంతం చేశాక జతీంద్రనాథ్ పేరు 'భాఘా జతీన్'గా మారింది. స్వాతంత్ర్యం కోసం జతీన్ చేసిన వీర పోరాటాలతో పాటు ఇలాంటి పలు విశేషాలతో 'భాఘా జతీన్' తెరకెక్కింది. ''నవరాత్రి శుభ సందర్భంగా దేవ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి అక్టోబర్ 20న 'భాఘా జతీన్' థియేటర్లకు రానుంది'' అంటూ తాజా పోస్టర్‌తో పాటు, చిత్రం విడుదల తేదీని ప్రకటించారు దేవ్ అధికారి.



● దేవ్ అధికారి



● కంగనా రనౌత్

భారత్ అంటే ఇందిరా...!

'దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత నా చేతుల్లో ఉంది. ఎందుకంటే భారత్ అంటే ఇందిరా.. ఇందిరా అంటే భారత్ అనే డైలాగ్స్‌తో 'ఎమర్జెన్సీ' చిత్రం టీజర్ విడుదలైంది. ఇంకా టీజర్‌లో ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం, టీవీ ప్రసారాలు నిలిపివేయడం, ఆందోళనకారులపై దాడి వంటివి చూపించారు. 1975 జూన్ 25 తేదీతో టీజర్ ఆరంభమవుతుంది. 'రక్షకురాలా లేక నియంతా? మన దేశ నేత తన ప్రజలపై యుద్ధం ప్రకటించిన చీకటి రోజులకు సాక్షిగా చరిత్రలో నిలిచిన ఘట్టం ఇది..' అంటూ కంగనా రనౌత్ ఈ టీజర్‌ని షేర్ చేశారు. భారత ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ (1975–1977) ఎందుకు విధించారు? అనే కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందిరా గాంధీగా కంగనా రనౌత్ ఒదిగిపోయినట్లు ఆమె లుక్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రానికి కంగనాయే దర్శకత్వం వహించి, ఓ నిర్మాతగా వ్యవహరించడం విశేషం. ఈ చిత్రాన్ని నవంబర్ 24న విడుదల చేయనున్నట్లు యూనిట్ ప్రకటించింది.

రాజకీయ వ్యూహం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవితంలోని సంఘటనలతో 'వ్యూహం', 'శపథం' చిత్రాలను తెరకెక్కిస్తున్నట్లుగా రామ్‌గోపాల్ వర్మ వెల్లడించిన సంగతి తెలిసిందే. శనివారం 'వ్యూహం' టీజర్‌ను విడుదల చేశారు. ఆర్జీవీ డెన్, రామదూత క్రియేషన్స్ పతాకాలపై దాసరి కిరణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం జరిగిన పరిణామాలు, ఆ సమయంలో వైఎస్సార్ ఫ్యామిలీ ఎదుర్కొన్న సంఘర్షణ, ముఖ్యంగా జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన, ఆయన్ను అణచివేయాలని ప్రత్యర్థి పార్టీలు ఎలా కుట్ర పన్నాయి? అనే అంశాలతో ఈ చిత్రం ఉంటుందన్నట్లు 'వ్యూహం' టీజర్‌లో చూపించారు రామ్‌గోపాల్ వర్మ. అలాగే టీజర్ చివర్లో 'అలా ఆలోచించడానికి చంద్రబాబుని కాదు' అనే డైలాగ్ కూడా ఉంది. 2009 నుంచి 2014 వరకూ వైఎస్ జగన్ జీవితంలో జరిగిన ఘటనలతో 'వ్యూహం' ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమాలో జగన్ పాత్రలో అజ్మల్ నటిస్తున్నారు. ఈ చిత్రం విడుదల తేదీపై త్వరలో ఓ స్పష్టత రానుంది.



● అజ్మల్

ఆరు నెలలు నిద్రపోతే...



● నవమి, ఆనంద వర్ధన్, రోష్ని

'ప్రేమించుకుందాం..రా', 'సూర్యవంశం', 'మనసంతా నువ్వే' వంటి సినిమాల్లో బాలనటుడిగా కనిపించిన ఆనంద్ వర్ధన్ హీరోగా నటించిన తొలి చిత్రానికి 'నిదురించు జహాపన' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. రోష్ని సాహోత, నవమి గయాక్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రసన్న కుమార్ దేవరపల్లి దర్శకత్వంలో జి. వంశీకృష్ణ వర్మ, సామ్ జీ నిర్మించిన ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆనంద్ వర్ధన్ మాట్లాడుతూ– ''సినిమా నా ప్రాణం. మిమ్మల్ని (ప్రేక్షకులు) ఎంటర్‌టైన్ చేయడానికి జీవితాంతం సినిమాల్లోనే ఉంటాను'' అన్నారు. ''ఈ సినిమా కథలో హీరో ఆరు నెలలు కంటిన్యూస్‌గా నిద్రపోతూనే ఉంటాడు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. సముద్రం నేపథ్యంలో సాగే కథ ఇది'' అన్నారు ప్రసన్న కుమార్. నటీమణులు రోష్ని సాహోత, నవమి గయాక్, మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడారు.

ఇన్వెస్టిగేషన్ ఆన్



● సురేష్‌బాబు, శ్రీధర్ స్వరాఘవ్

రుహానీ శర్మ పోలీసాఫీసర్‌గా నటించిన చిత్రం 'హర్'. శ్రీధర్ స్వరాఘవ్ దర్శకత్వంలో రఘు సంకురాత్రి, దీపా సంకురాత్రి నిర్మించారు. సురేష్ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా ఈ సినిమా జూలై 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి. సురేష్‌బాబు ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోలీస్ ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం ఇది. వికాస్ వశిష్ఠ, ప్రదీప్ రుద్ర, జీవన్ కుమార్, అభిగ్న్య, సంజయ్ స్వరూప్, బెనర్జీ, రవివర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: పవన్.

ఎమోషనల్ బ్రీత్

దివంగత ప్రముఖ నటులు ఎన్టీఆర్ మనవడు, నందమూరి జయకృష్ణ పెద్ద కుమారుడు చైతన్య కృష్ణ హీరోగా పరిచయం అవుతున్న సినిమా 'బ్రీత్'. వైదిక హీరోయిన్‌గా నటించారు. వంశీకృష్ణ ఆకెళ్ల దర్శకత్వంలో నందమూరి జయకృష్ణ నిర్మించిన ఈ సినిమా టీజర్ విడుదలైంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చైతన్యకృష్ణ మాట్లాడుతూ– ''నా తొలి చిత్రానికి వంశీకృష్ణ లాంటి దర్శకులతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ సినిమాతో నాకు ఆయన బ్రీత్ ఇచ్చారు'' అన్నారు. ''కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సాగే థ్రిల్లర్ ఫిల్మ్ 'బ్రీత్'' అన్నారు వంశీకృష్ణ. ''నాన్నగారి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశాం. 'బ్రీత్' ఓ ఎమోషనల్ థ్రిల్లర్'' అన్నారు జయకృష్ణ.



● వంశీకృష్ణ, జయకృష్ణ, చైతన్య కృష్ణ

మాఫియా నేపథ్యంలో..



● జెన్నిఫర్, అర్జున్

అర్జున్ అంబటి, జెన్నిఫర్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'పరమపద సోపానం'. నాగ శివ దర్శకత్వంలో గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. పోలీస్ ఇన్వెస్టిగేషన్, మాఫియా అక్రమాలు ప్రధానాంశాలుగా ఈ సినిమా కథనం సాగుతుంది. ఈ చిత్రానికి సహ–నిర్మాత: గుడిమిట్ల ఈశ్వర్.

ప్రేమలో కొత్త కోణం



● మిస్తీ, ఆర్యన్

ఆర్యన్ గౌరా, మిస్తీ చక్రవర్తి జంటగా దివ్య భావన దర్శకత్వంలో సుభాష్ కట్టా, చందన కట్టా నిర్మించిన లవ్‌స్టోరీ ఫిల్మ్ 'ఓ సాథియా'. ఈ సినిమాను జూలై 7న విడుదల చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ ప్రకటించింది. ''ప్రేమకథల్లో కొత్త కోణం తీసుకుని సరికొత్త ప్రేమకథలా ఈ చిత్రాన్ని తీశాం. మా సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్న యూఎఫ్‌వో సంస్థ, తెలుగు రాష్ట్రాల వైస్ ప్రెసిడెంట్ జి. లక్ష్మణ్‌గారికి థ్యాంక్స్'' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: విన్నూ.

పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



SC హిందూ మాదిగ/M.Tech/C.Govt. బ్యాంక్ P.O/యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/60,000/-PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9963410191 [HA-14693]

యాదవ/M.Tech/C.Govt.ఎలక్ట్రికల్ ఇంజినీర్/రైల్వేస్/80,000/-PM/ 5'11" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14693]

రజక/B.Tech/C.Govt.ఇన్స్‌పెక్టర్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/85000/-PM/5'11" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14693]

Divorce/కుల పట్టింపు లేదు/34y/5'11"/Fair/MBBS/MD/Radiology/3L per month/Well Settled వరునికి తగిన వధువు కావలెను. Ph: 8247342040 [HA-14694]

మాల/28/5'9"/B.Tech IIT, MBA IIM/60 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. No brokers. 9493285326 [HA-14694]

వైశ్య/కుల, కట్నం పట్టింపు లేదు/2వ పెళ్లి అయినా OK/37/5'9"/MBA/ 80,000/-PM/ గుడ్ ఫ్యామిలీ గల వరుడికి వధువు కావలెను. 8367619529 [HA-14694]

గౌడ్/కట్నం ప్రసక్తి లేదు/గుడ్ లుకింగ్/28/5'10"/B.Tech, MS/SWE/6 Lakhs PM/కోట్ల ఆస్తి గల వరునికి వధువు కావలెను. 8367619529 [HA-14694]

మాల/కట్నం ప్రసక్తి లేదు/(2వ పెళ్లి అయినా OK)/36/5'8"/డిగ్రీ/50,000/-PM/సొంత ఇల్లు & గుడ్ ఫ్యామిలీ గల వరునికి వధువు కావలెను. 8367619529 [HA-14694]

కాపు/డైరెక్ట్ / 40yrs / లేట్ మ్యారేజ్ /5'8/B.Com/బిజినెస్ చేస్తున్న వెల్ సెటిల్డ్ వరునికి మంచి సంప్రదాయ వధువు కావలెను. Ph: 7032918043 [H-781639]

36 సం॥ల బిజినెస్ చేస్తున్న, ప్రాపర్టీ ఉన్న వరుడికి రెండవ/విడో పిల్లలు ఉన్న వారు అయినా సంప్రదించండి. డౌరీ, కుల ప్రసక్తి లేదు. Ph: 8885582668, 7396730091 [H-781639]

కాపు (CNB)/2nd మ్యారేజ్/35/5'10"/SWE/18L P/A/ Well Settled వరునికి తగిన వధువు కావలెను No Issues. Ph: 8897091964 [H-781237]

కమ్మ/30/5'11"/B.Tech (IIT)/ SWE/ 24L P/A బాగా స్థిరపడిన వరుడికి తగిన వధువు కావలెను No బ్రోకర్స్. Ph: 6301621607 [H-781237]

SC మాల & క్రిస్టియన్: కట్నప్రసక్తి లేదు/M.Tech / IT/ C. Govt డిప్యూటీ మేనేజర్/ SBI/ 10 Lakhs P.A/5'9" ఎత్తు/ 29 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [H-14695]

రజక: కట్నప్రసక్తి లేదు/ B.Tech /C. Govt. Asst. ఇంజనీర్/ R&B Dept/90,000/- PM/ 5'10" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [H-14695]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/Business/Bangalore/B.Tech /Handsome Boy/1990/6'/1000Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / MS/USA / Citizen * No Dowry/1994/5'9"/ 200Cr/ Needs a Beautiful Bride. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/USA Doctor/Very Hand Some Boy/MBBS/ MD (Cardiology) 1995/5'8"/10Cr. *Cont: K.C. Reddy. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/ PG/ DM.*1994/ 5'10"/ 75Cr. *1993/5'10"/50Cr. *1989/5'9"/30 Cr. * 1995/5'10"/400Cr. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/IIT/BITS/ 1994/5'10"/ 35L/yr. *1992/5'9"/25L/yr. *32L/yr/1992/5'7"/USA-1992/400K. *1995/300K/5'7" *1994/5'7"/ 230K. * Cont:K.C.Reddy-Ph: 9849321309

Reddy/Business /B.Tech/1997/ 5'11"/ 100Cr. *1994/5'11"/250Cr. *1995/6'/ 100 Cr. *1995/6'/50Cr * Cont : K.C.Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS / H1/USA/Hand some Boy/1992/5'9"/40Cr/185K/ * 1992/6'/330K/30Cr. Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/H1/ USA/Handsome Boy/1994/5'11"/120K/150Cr. * 1990/5'7"/ 120K/50Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd.Ph: 9849321309/9347807015

Reddy/Sweeden or USA/Very Hand some Boy/1997/ 5'9"/ B.Tech (JNTU Campus) MS(Sweden)/ 5L/ M/60Cr his share/Now Hyd. * Cont:K.C.Reddy-Ph: 9849321309

Reddy/Now in Hyd/B.Tech/MS/ USA/140K/400Cr (Property) Needs India or USA Alliance. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

వరుడు కావలెను

Reddy/Most Beautiful/ BE/MS/ USA/H1/1992/5'5"/200Cr/ *Cont: K.C. Reddy -Mar-Bureau-Hyd Ph: 9849321309/9347807015

Reddy/IIT/ B.Tech/ MS/USA/1996/5'7" *1999/5'6" *1994/5'4" *BITS/1995/5'6" *1997/5'4"/200K *1990/5'8"/160K. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309

Reddy/(Divorcee)/B.Tech/MS/India /Business/Most Beautiful/1985/ 5'5"/ 400Cr *Cont:K.C.Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee/ B.Tech/Interior Designer/Most Beautiful/ 1988/ 5'6"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Most Beautiful/ V.Young/ 2001/ 5'3"/20Cr. *1998/5'4"/25Cr. *2002/ 5'7"/ 20Cr. *1998/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy / MBBS/USMLE Cleared/ 1996/5'2"/20Cr/Needs USA Doc or good Edn person USA. *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech (NIT)/Job Hyd/Most Beautiful/70L/yr/Rich Family/ 1998/ 5'3". *Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd-Ph: 9347807015

Reddy/MBBS/PG/Rich Family/ 1998/ 5'5"/25Cr *1994/5'6"/100Cr *1998/5'7"/ 50Cr *1996/5'6"/60Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/Aus Citizen/Most Beautiful/ Rich Family/1997/5'6". *1998/5'7"/ 30Cr. * Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/M.Tech/Most Beautiful/ SWE/ Hyd/1992/5'7"/20Cr. *1993/5'4"/20Cr. *1998/5'5"/10Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

[D-518]

SC మాల : కట్నప్రసక్తి లేదు/ B.Tech / C. Govt కస్టమ్స్ ఆఫీసర్/ 90,000/- PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [H-14695]

కాపు/డైవర్స్/55y/B.Tech/ Rs. 1 లక్ష pm వరుడికి 40-50 సం॥లు మధ్య వయస్సు గల బాధ్యతలు లేని విడో/డైవర్స్/లేటు మ్యారేజి వధువు కావలెను. డైరెక్ట్ కాల్: 8179708186 [HA-403]

మాధవ్ 53yr, 75K, 50L ప్రాపర్టీ కమ్మ, కిరణ్ 46yr, మాధవ్ నాయుడు Govt. జాబ్ 80K, వెంగళరావు 60yr 40K Any OC/BC వధువులు కావలెను. Ph: 9063855739 [H-780714]

డైరెక్టు కులం పట్టింపులేదు. వాల్మీకి / 32, B.Sc DED గవర్నమెంట్ జాబ్, 12 లక్షలు P/A గల వరుడికి తగిన వధువు కావలెను. Whats App : 93810 93808 [V- 776778]

Reddy, Now Hyd-28/5'10"/B.Tech-MS-USA. *32/5'10"/MBBS Residency USA. *28/5'10"/B.Tech IIT-MS-USA-350K/ Rich. Cont: P.P.Reddy-9391198332. [H-189205]

Reddy, 25/5'4"/M.Com. *22/ 5'4"/B.Com. *26/ 5'4"/B.Tech/ SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189205]

Reddy, 2nd Marriage-42/5'9"/ B.Tech-MS-USA Citizen. *32/5'10"/ B.Tech-MS USA. *32/5'9"/B.Tech-SWE-Hyd. Cont: P.P.Reddy-9391198332. [H-189205]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/32y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్స్/విడో అయినా OK. డైరెక్ట్. Ph: 7989079290 [H-781441]

ఏ బాదరబందీ లేని 40 సం॥ ప్రొఫెషనల్ వరునికి సింగిల్/ విడో/ డైవోర్స్/పిల్లలు ఉన్న లేకున్నా ఉద్యోగం చేస్తున్న వధువు కావలెను. క్యాస్ట్ నోబార్, హైదరాబాద్ మాత్రమే. కాంటాక్ట్ 9885951378. [WB-13685]

★★

నో బ్రోకర్స్ : 43 సం॥ ఆర్థికంగా స్థిరపడి, బిజినెస్ చేస్తున్న, పిల్లలు లేని, BC, డివోర్స్ వరుడికి OC / BC వధువు కావలెను. మీ ఫోటో + బయోడేటా పంపగలరు. డైరెక్ట్ : 9515999969. [A-776735]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 24, 5' 8", Engineer, 40 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, 25, 6' 1", SWE, 150 K, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MSIT (IIIT), MS, 29, 6' 2", Sr. Engineer, 87 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6' 0", Analyst, 300 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MS, 23, 5' 4", USA, 100 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen Doctor, 27, 5' 7", 25 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen BS, 24, 5' 10", Data Analyst, 85 K, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 140 K, 35 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 25, 5'9", 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, 33, 5' 10", SWE, 120 K, USA, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 6' 2", Engineer, 150 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 29, 5' 8", 40 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 27, 5' 4", 10 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5'3", Analyst, 100 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MS, 32, 5'7", Manager, 200 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కాపు, 53 years, 5.10 ఎత్తు, కలర్ పర్సనాలిటీ కలిగిన అబ్బాయి (వరుడు)కి మంచి కుటుంబంలోని అమ్మాయి (వధువు) కావలెను. డైరెక్ట్ ✆ 89858 00554 [B-1193870]

దూదేకుల (చెవి పోగు) B.Tech ఎత్తు 5'9' వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9959215917. [C-785886]

వరుడు కావలెను



No Caste bar, 1, 2వ 1 కోటి నుండి కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-781639]

కుల పట్టింపు లేదు : 2వ పెళ్లి 35Yrs/ Govt ఎంప్లాయ్ 2,50,000/- (PM) బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి: 7386550413 [H-788760]

గౌడ/ B.Tech / Govt.Asst. Exq. ఇంజినీర్/ట్రాన్స్‌కో/60,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph : 9908222406 [HA-14693]

SC హిందూ మాల/50 లక్షల ఆస్తి/ B.Tech/C.Govt.టాక్స్ Asst/ రెవెన్యూ Dept/ 48000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-14693]

రెడ్డి/2nd మ్యారేజ్/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/ వయసు : 30, చదువు: డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK). Ph: 9515673252 [HA-14694]

దూదేకుల (తెలుగు)/(ఆంధ్ర)/27/4'8"/ B.Tech, Software Job, వధువుకు Hydలో జాబ్ చేస్తూ స్థిరపడిన వరుడు కావలెను. (ఆంధ్ర ప్రాధాన్యం) పేరెంట్స్ ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్. డైరెక్ట్. 7386969035 [HA-14694]

కాపు/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 29, చదువు : డిగ్రీ/సాఫ్ట్‌వేర్ అందమైన వధువుకి మంచి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా OK. Ph: 9121300377 [HA-14694]

కమ్మ/కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/పిల్లలు లేరు/గుడ్ లుకింగ్/37Yrs/B.Tech/ SWE/ వెల్ సెటిల్డ్ & గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-14694]

పద్మశాలి/చాలా అందమైన/24Yrs/ B.Tech/SWE/60,000/-PM/కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. US అయినా OK. 8367619529 [HA-14694]

పద్మశాలి /56 /విడో / 5'4" / Govt. టీచర్/70,000/-PM / సొంత ఇల్లు/ బుక్‌షాప్, బిజినెస్ పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 9059514847 [H-781639]

కాపు /CNB / డైవర్స్/ 40 సం॥/ 5'4"/ C.Govt.Job/12L PA/G+1 House వెల్ సెటిల్ వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9390933661 [H-781237]

కమ్మ/25/5'4"/B.Tech MBA/ SWE/ 10L P/A/Well Settled Family వధువుకు వరుడు కావలెను. Ph: 6301621607 [H-781237]

కుల, ఆస్తి ప్రసక్తి లేదు/విడో/47y/ Govt.ఇంజినీర్/Dept of Heritage/ 1.2L PM/Own House/35 ఎ॥ ల్యాండ్స్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9701481403 [H-781237]

రెడ్డి/విడో/48/5'4"/PG/Govt. Emp(VRS)/Family పెన్షన్/60K PM పొలాలు తోటలు/Own House కోట్ల ప్రాపర్టీ/4 L PM ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 9063710965 [HA-10832]

బ్రాహ్మణ/విడో/48/5'4"/PG/Govt.Emp VRS/ 80K PM/సూపర్ మార్కెట్ /3L PM/Own House Rents/కోట్ల ప్రాపర్టీ, ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా OK. Ph: 9160725801 [HA-10832]

బ్రాహ్మణ/27/5'5"/1st మ్యారేజ్/Inter/ Own Business/Father & Mother లేట్ Guardian మేనత్త. (2nd మ్యారేజ్ OK) వరుడు కావలెను. Ph: 7093157478 [HA-10832]

పద్మశాలి/విడో/49y/5'4"/MA B.Ed/ Govt. Teacher VRS/50K PM/గ్రానైట్ బిజినెస్/4 L PM/ Own House/కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. Ph: 8297518729 [HA-10832]

కుల పట్టింపు లేదు /విడో/49y/5'4"/డిగ్రీ/ Govt. Emp (VRS)/50K PM/Own Business, House Rents/3 L PM/కోట్ల ప్రాపర్టీ గల ఒంటరి వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా OK). Ph: 7386919413 [HA-10832]

కాపు : 40 Yr/ కులపట్టింపు లేదు/ ఫెయిర్/ Govt ఎంప్లాయ్ 1 లక్ష (PM). వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం 1st & 2nd లేట్ మ్యారేజ్ OK) సంప్రదించండి: Ph: 9492081545 [H-788760]

2వ పెళ్లి/Govt ఎంప్లాయ్ / 40 years / 3,50,000/- (PM) బాగా స్థిరపడిన బాగా ప్రాపర్టీ కలిగి కుల పట్టింపు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి: Ph: 9505422536 [H-788760]

రెడ్డి : 28 Yr/ కులపట్టింపు లేదు/ ఫెయిర్/ లేట్ మ్యారేజ్/ Govt ఎంప్లాయ్ 50 K (PM). వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్రదించండి: Ph: 8374802603 [H-788760]

రెడ్డి : 53 Yr/ రెండవ పెళ్లి/ విడో/ Govt job/ పిల్లలు లేరు/ సొంత ఇల్లులు/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్) సంప్రదించండి: 7799083500, 7386660643 [H-788760]

రజక / B.Tech/ C.Govt. క్లర్క్ & క్యాషియర్/ SBI/ 45000/- PM/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [H-14695]

SC/ మాదిగ & క్రిస్టియన్ : M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65,000/- PM/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-14695]

BC/ 42/ 5'2"/ డిగ్రీ, వ్యాపారం, 60L, P.A/ HYD లో సొంత ఫ్యాక్టరీ గల స్థిరపడిన అందమైన వధువుకు బాదరబంది లేని వరుడు కావలెను. ఆధార్‌తో సం. Ph: 9573943211, 9346929647 [H-14695]

2వ పెళ్లి/52 Yrs/ Govt. ఎంప్లాయ్ / 95,000/-(PM)/ Own House & 2 Cr. ప్రాపర్టీ గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. అర్జెంట్. Ph: 9121868945 [H-14695]

క్రిస్టియన్ / 2వ పెళ్లి/ కులప్రసక్తి లేదు/ B.Sc, B.Ed/ Govt. టీచర్/ 1 Lakh. PM/ 5'4" ఎత్తు / 46 సం॥ల పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [H-14695]

క్రిస్టియన్ మాల / 24 Yr/ 5'4"/ M.Tech, IIT/ SWE/ అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8919759359 [H-14695]

FC/విడో/60y/ ఎర్రని ఛాయ/ తక్కువ వయస్సు/ సొంత బిజినెస్/ నాలుగు వాటాల ఇల్లు గల వెల్‌సెటిల్డ్ వధువుకు మంచి వ్యక్తిత్వం గల కులపట్టింపులేని వరుడు కావలెను. Ph: 9177883844 [H-788907]

రెడ్డి/విడో/50yrs/5'5"/ V.Fair/ Govt. టీచర్/ సొంత ఇల్లు/ బిజినెస్/ 25 ఎకరాల మాగాణి గల పిల్లలులేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-788907]

ఆస్తి, కుల పట్టింపులేదు/58y/విడో/ 5'4"/ Govt. టీచర్/70,000/-pm / సొంత ఇల్లు/ రెంట్స్/50,000/-pm/ పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. Ph: 8885239030 [H-788907]

BC/విడో/58y/ కుల, ధన ప్రసక్తిలేదు/B.Sc Nursing/ Govt. Staff Nurse/ 1L pm/ సొంత ఇల్లు/ సిటీ దగ్గరలో 3 ఎ॥ ల్యాండ్స్ గల అందమైన ఒంటరి వధువుకు మధ్యతరగతి వరుడు కావలెను. Ph: 6301342958 [H-788907]

నాయుడు/55y/విడో/ ఫ్యామిలీ పెన్షన్/ సొంత ఇల్లు/ ఆంధ్రాలో కొబ్బరి తోటలు/నెలకు మంచి ఆదాయం కలిగిన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9505858232 [H-788907]

బ్రాహ్మణ: 26/5'4"/B.Tech/ *28/5'3"/ B.Sc *30/5'4"/MBA/27/5'3"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను కట్నాలు ఆశించని/ మధ్యతరగతి/ పురోహితులకు ప్రత్యేకం. Ph: 7207634758 [H-14695]

రెడ్డి (కులపట్టింపులేదు)/విడో/36y/ Gold Business/Own Villa, 15 ఎ॥ ల్యాండ్స్/ కోట్ల ప్రాపర్టీ గల వెల్‌సెటిల్డ్ ఏకైక వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9618637613 [H-781322]

రెడ్డి/35yrs/5'4"/ కలర్Fair/ PG, M.Ed/ Govt. Job/ 80K per month, Own Business/ Own House వెల్‌సెటిల్డ్, ఇల్లరికం/ Any Caste అయినా Ok వధువుకు వరుడు కావలెను. Ph: 7995825318 [H-780714]

ఆర్యవైశ్య/23y & 24y & 26y & 28y & 30y & 33y & 35y & 36y & 39y & 40y & 43y & 45y & 47y & 50y & 51y & 53y & 55y & 56y & 58y/ /జి. సుప్రజా గుప్తా "మా సేవ". Ph/ WA: 9291503949 [H-780714]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/42yrs/ MA, English PhD/ Govt. లెక్చరర్/ 2 లక్షలు (pm), పిల్లలులేని తెల్లని అందమైన 30 కోట్ల ఆస్తి గల వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం Ok). సంప్రదించండి: 7396213324 [H-780714]

రెడ్డి/45yrs/5'5"/ కుల పట్టింపులేదు/ఫెయిర్/MA B.Ed/ Govt. ఎంప్లాయ్/ 70K (pm), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok). సంప్రదించండి: 8008474869 [H-780714]

Reddy Br. 26/5'6"/B.Tech (Bits) MS-USA/200Cr. *24/5'5"/B.Tech- MS-USA. 20Cr. *25/5'6"/B.Tech, SWE, 20Cr. Cont: P.P.Reddy-9391198332 [H-189205]

Reddy/30/5'5"/MD (Pediatrics) 15Cr. *24/5'5"/MD (Radiology) 2nd yr. *25/5'5"/MD (Gynic). Cont : P.P.Reddy-9391198332 [H-189205]

Sunni Muslim/30/5'6"/Parents Invite Correspondence for their Beautiful Daughter, Looking for a Well Settled Groom Working in Hyd. 9949344520 [H-792895]

★★

యాదవ 31y 5'4" గవర్నమెంట్ ఉద్యోగినికి (స్టేట్ లేక సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి) తగిన వరుడుగా కావలెను సంప్రదించండి: 7997486067 [T-9510]

మాల క్రిస్టియన్, వయస్సు 29 సం॥లు H.5'6" B.Tech., IIT సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు 1.50 వేలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ కావలెను. నో బ్రోకర్స్. ✆ : 77949 11019 [R-72]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14697]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7702272594/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14697]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 8500688938/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14697]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-781497]

ధ్రువ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-780919]

పెళ్లి-పెళ్లి-పెళ్లి, ఎక్కడ ! ఎప్పుడు!! ఎలా!!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,రిచ్ వారికి ప్రత్యేక శ్రద్ధతో ఫాస్ట్ సెటిల్‌మెంట్.20years, పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1455]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-23 తేది ఉ. 9 గం॥లకు 63వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం॥లకు 18వ పునర్వివాహ పరిచయవేదిక విజయవాడ, KBN కాలేజీలో జరుగును. వివరాలకు ✆ 99895 00130 [B-422]

Only Reddys కళ్యాణం మ్యారేజ్ బ్యూరో, గచ్చిబౌలి ఆంధ్రా, తెలంగాణ, US, UK, AS, Canada సంబంధములు కుదర్చబడును. 9392234044, 9849517613 [G-785783]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-245]

శ్రీనారాయణ మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల సంబంధాలకై సం॥ వరుడు, వధువుల బ్యాక్‌గ్రౌండ్ విచారించి మంచి సంబంధాలు కుదుర్చబడును. గ్యారంటీ మాది. ఫోన్: 9494823796 [HA-14697]

పద్మశాలి వధూవరుల స్వయంవరం (Online) 9th July Free Registration. bhavanimatrimony.com. Hyderabad. Ph: 9704656103, 9533608887 [HA-195]

★★

గాంధర్వ మ్యారేజెస్ : ఆంధ్ర మరియు తెలంగాణ అంతటా అన్ని కులముల మతముల వారికి సంబంధాలు చూడబడును. 8985611100. [C-785857]

వేదికలు



రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-781639]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14697]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14697]

ఐఐఐటీడీఎంను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం

• కేంద్ర సహాయ మంత్రి దేవుసిన్హ్ జేసింగ్‌భాయ్ చౌహాన్



మొక్కను నాటుతున్న కేంద్ర మంత్రి చౌహాన్

కర్నూలు సిటీ: దేశంలో అత్యుత్తమ విద్యాసంస్థగా కర్నూలు ఐఐఐటీడీఎంను తీర్చిదిద్దుతామని కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి దేవుసిన్హ్ జేసింగ్‌భాయ్ చౌహాన్ అన్నారు. స్థానిక జగన్నాథగట్టులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం)ను శనివారం ఆయన సందర్శించారు. ఐఐఐటీడీఎం స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు పూర్తి అయిన పనులు, కొనసాగుతున్న ప్రాజెక్టుల గురించి దేవుసిన్హ్ జేసింగ్‌భాయ్ చౌహాన్‌కు ఐఐఐటీడీఎం డైరెక్టర్ డీవీఎల్ఎన్ సోమయాజులు వివరించారు. రూ.90 కోట్ల విలువైన మానవ రహిత విమాన వ్యవస్థల ప్రాజెక్టు, డ్రోన్‌లకు ఉపయోగిస్తున్న ఎలక్ట్రానిక్స్ ప్రాజెక్టు, సమాచార మంత్రిత్వ శాఖ నుంచి ప్రతిష్టాత్మకమైన మానవవనరుల సామర్థ్యాన్ని పెంపొందించే ప్రాజెక్టును తమ సంస్థ పొందిందని డైరెక్టర్ తెలిపారు. ఇన్‌స్టిట్యూట్‌లో శామ్‌సంగ్ రీసెర్చ్ సెంటర్ ఉందని, డీఎస్‌టీ, సెర్చ్, సీఎస్ఐఆర్, ఇస్రో, డీఆర్‌డీవో నుంచి రూ.5 కోట్ల పరిశోధన ప్రాజెక్టులను పొందినట్లు తెలిపారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి స్పందిస్తూ ఐఐఐటీడీఎం నిర్వహణ బాగుందని, అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని చెప్పారు. క్యాంపస్‌లో ఆయన మొక్కలు నాటారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాక్షస రాతలు + రోత కతలు = రామోజీ

ఫ్యాక్ట్ చెక్

▶ మొదటి పేజీ తరువాయి
శనివారం ప్రచురించింది. ఇలాగైతే.. రామోజీ + చంద్రబాబు = 6లక్షల కోట్లు అనొచ్చు కదా? అలాగే, రామోజీ ఆస్తులు చంద్రబాబువి.. చంద్రబాబు ఆస్తులు రామోజీవి అయిపోతాయా? అసలు ఈనాడు కథనంలో పేర్కొన్నట్లు ఎక్కడా ఆశ్రిత పక్షపాతానికి చోటివ్వలేదని, అన్ని ప్రక్రియల్లో పకడ్బందీగా నిబంధనలను పాటించామని ఇంధన శాఖ, డిస్కంల తరఫున ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) సీఎండీ జె. పద్మాజనార్దనరెడ్డి స్పష్టంచేశారు. ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే ఉద్దేశంతో పదే పదే ఈనాడు ఇలాంటి అసత్య కథనాలు రాస్తోందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం, నెడ్‌క్యాప్, ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల ద్వారా ఆయన వెల్లడించిన వాస్తవాలిలా ఉన్నాయి..

ఆరోపణ: 'షిర్డీ సాయి' చెప్పిందే వేదం. ఏం కావాలన్నా ఆ సంస్థ తెచ్చుకుంటోంది.

వాస్తవం: ఏదైనా సంస్థ పూర్తి అర్హతలతో పారదర్శకంగా నిబంధనల ప్రకారం కాంట్రాక్టులు, ప్రాజెక్టులు పొందితే అది చెప్పిందే వేదంగా నడుస్తోందనడం ఏ విధంగా సబబు? వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు, విడిభాగాల అమరిక, తొమ్మిదేళ్ల నిర్వహణ కాంట్రాక్టును నిబంధనల ప్రకారమే షిర్డీసాయి ఎలక్ట్రికల్స్, దాని అనుబంధ సంస్థ (విక్రాన్ మహారాష్ట్ర) కైవశం చేసుకున్నాయి.

ఆరోపణ: షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ చిన్న సంస్థ. అయినా దానికే అన్ని పనులు..

వాస్తవం: స్థానికంగా ఉన్న షిర్డీసాయి ఎలక్ట్రికల్స్, వెంకటేశ్వర ఎలక్ట్రికల్స్, బీఎస్ఆర్ ట్రాన్స్‌ఫార్మర్స్ అనే మూడు సంస్థలే కాకుండా హైదరాబాద్‌కు చెందిన తోషిబా ఎలక్ట్రికల్స్, ట్రాన్స్‌కామ్, కన్యకాపరమేశ్వరీ, హైపవర్ అని మొత్తం రెండు రాష్ట్రాల్లో ఏడు కంపెనీలు డిస్కంలకు ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేస్తున్నాయి. వీటిలో షిర్డీసాయి ట్రాన్స్‌ఫార్మర్ల రంగంలో ప్రముఖ సంస్థ అనే విషయం కాదనలేని సత్యం.

ఆరోపణ: చిన్న కంపెనీల వైండింగ్ వైరు యజమానులకు పనిలేక హైదరాబాద్‌కు తరలిపోతున్నారు..

వాస్తవం: డిస్కంల సామర్థ్యం పెరగడంతో దొంగతనాలవల్ల కాపర్ ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రాధాన్యం పూర్తిగా తగ్గింది. దీంతో కాపర్ వైండింగ్‌తో పనిలేదు. దీనికి షిర్డీసాయికి, డిస్కంలకు లింకేంటి?

ఆరోపణ: ట్రాన్స్‌ఫార్మర్‌పై రూ.69 వేల నుంచి రూ.75 వేల అదనపు బాదుడు..

వాస్తవం : ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌పై రూ.69 వేల నుంచి రూ.75 వేలు అదనపుభారం అనేది పూర్తిగా అసత్యం. క్షేత్రస్థాయి అవసరాలను బట్టి డిస్కంలు టెండర్ల ద్వారా పారదర్శకంగా ట్రాన్స్‌ఫార్మర్లను కొంటున్నాయి. ఐదేళ్ల నిర్వహణ బాధ్యతలను కూడా సరఫరా సంస్థకే అప్పగిస్తున్నాయి. దక్షిణ హరియాణ బిజిలీ వితరణ్ నిగమ్ లిమిటెడ్ రూ.70,967లు, ఉత్తర హరియాణా బిజిలీ వితరణ్ నిగమ్ లిమిటెడ్ రూ.65,010 ధరతో ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేస్తున్నాయి. ఇదే రకమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఏపీసీపీడీసీఎల్ అన్ని ఖర్చులతో కలిపి రూ.64,300 ధరతో కొనుగోలు చేస్తోంది. అంటే భారం తగ్గినట్లేగానీ పెరిగినట్లు కాదు కదా.

ఆరోపణ: రాష్ట్రంలో 18.58 లక్షల వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్లు అమర్చే కాంట్రాక్టును కనీవినీ ఎరుగని ధరకు షిర్డీసాయికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పెద్ద కథే నడిపినట్లు తెలిసింది..

వాస్తవం: దేశంలో వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు అమర్చే తొలి ప్రాజెక్టు మనదే. అందువల్ల ఎక్కువ ధరలు అనడానికి వీల్లేదు. ఈ టెండర్ల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా సాగింది. ఏ సంస్థ అయినా బిడ్లలో పాల్గొనేలానే నిబంధనలున్నాయి. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ ఎల్–1గా నిలిచి టెండరు దక్కించుకుంది. అనుబంధ పరికరాల అమరిక కాంట్రాక్టును టెండరు, రివర్స్ టెండర్ ద్వారానే 'విక్రాన్' కంపెనీ దక్కించుకుంది. దీనిలో ఎక్కడా దాపరికంలేదు.

ఆరోపణ: ముఖ్యమంత్రి దగ్గరవారికి చెందిన సంస్థ అయినందున షిర్డీసాయి, అనుబంధ సంస్థలకు ఆశ్రిత పక్షపాతంతో కీలక ప్రాజెక్టులు ఇచ్చారు.

వాస్తవం: సంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపులన్నీ పూర్తి చట్టబద్ధంగా, విధివిధానాల ప్రకారమే జరిగాయి. ప్రభుత్వం రూపొందించిన పాలసీ ప్రకారం ప్రైవేటు సంస్థలతో పాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా సర్కారు పలు ప్రాజెక్టులను మంజూరు చేసింది. ఎన్‌హెచ్‌పీసీ, ఎన్‌టీపీసీలు కూడా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న విషయం మర్చిపోయారా?

ఆరోపణ: నెల్లూరు జిల్లా రామాయపట్నం దగ్గర ఇండోసోల్ సంస్థ సౌర విద్యుత్ ప్యానళ్ల తయారీ ప్లాంటు ఏర్పాటుకు 5,147 ఎకరాలను సేకరించేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఇది కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రాజెక్టే అయినా భూమి సమకూర్చడం, రాష్ట్ర పారిశ్రామిక విధానం ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వడం లాంటివి రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది.

వాస్తవం: షిర్డీసాయి చిన్నసంస్థ కాదని, కేంద్ర ప్రభుత్వమే గుర్తించిన పెద్ద సంస్థ అనడానికి ఇది నిదర్శనం. రాష్ట్ర పారిశ్రామిక విధానం ప్రకారమే ప్రభుత్వం భూమి సమకూర్చనుంది. ఇందులో తప్పేంటి?

ఆరోపణ: ఏడాది కాలంలో షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు జగన్ సర్కారు కట్టబెట్టిన కాంట్రాక్టులు, ప్రాజెక్టుల విలువ అక్షరాలా రూ.92 వేల కోట్లు..

వాస్తవం : డిస్కంలు నిర్వహించిన పారదర్శక టెండర్ విధానంలో పాల్గొని షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ కాంట్రాక్టులు దక్కించుకుంటే తప్పెలా అవుతుంది. దీనికీ, జగన్ సర్కారుకు లింకేమిటి?

ఆరోపణ: వైకాపా అధికారంలోకి వచ్చేవరకూ షిర్డీసాయి కేవలం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ సంస్థ మాత్రమే. మరిప్పుడు దీని మాటే వేదం..

వాస్తవం : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో 25 ఏళ్లుగా ఉన్న సంస్థ ఆ అనుభవంతో మరో రంగంలోకి ప్రవేశించకూడదా? అలాగైతే రామోజీ వివిధ రంగాల్లోకి ఎలా వెళ్లారు? అదీ తప్పేగా?

ఆరోపణ: సీఎం జగన్‌కు షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ యజమాని సన్నిహితుడు, ఒకే జిల్లా వాసి కావడం వల్ల విద్యుత్ ప్రాజెక్టుల్లో ఎక్కువ ఆయన సంస్థే కైవసం చేసుకుంటోంది..

వాస్తవం: ఇరవై ఐదేళ్లుగా విశ్వేశ్వరరెడ్డి షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌ను అంచెలంచెలుగా పెంచుకుంటూ వచ్చారు. అర్హతలు, టెండర్ల ద్వారా ప్రాజెక్టులు పొందుతున్నారు. దీనికీ, జగన్‌కు సంబంధం ఏమిటి? వైఎస్సార్ జిల్లా వాసి అయితే టెండర్లలో పాల్గొనకూడదనా ఈనాడు ఉద్దేశ్యం?

ఆరోపణ: కడపలో 49.8 ఎకరాలను కేవలం రూ.42.48 కోట్లకే షిర్డీసాయి సంస్థకు ప్రభుత్వం కట్టబెట్టింది. దీనివిలువ ఇప్పుడు రూ.150 కోట్లు..

వాస్తవం: పరిశ్రమల స్థాపన కోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ద్వారా ప్రభుత్వం భూములు కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే షిర్డీసాయి సంస్థకు భూమిని కేటాయించడం తప్పెలా అవుతుంది? కేటాయించినప్పటితో పోలిస్తే ఇప్పుడు ధర పెరిగి ఉండొచ్చు. పైగా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వాస్తవ ధర కంటే తక్కువ రేటుకే భూములు కేటాయిస్తోంది. ఇందులో ఈ సంస్థ పట్ల చూపిన ప్రత్యేక ప్రేమ ఏమీలేదు.

అంతా పాలసీ ప్రకారమే..

పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం, ఇంధన శాఖ 2020 జూలై 17న 'ఏపీ పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం -2020' పేరిట జీవోఎంఎస్ నంబరు-20ను జారీచేసింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో 33,400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి హైడ్రోపవర్ ప్రాజెక్టుల (పీఎస్‌పీ) ఏర్పాటుకోసం 29 అనువైన ప్రాంతాలను 'నెడ్‌క్యాప్' గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో వీటి ఏర్పాటుకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాలపై నివేదికలు (టెక్నో కమర్షియల్ ఫీజిబులిటీ రిపోర్టులు) తయారుచేసింది. దీని ప్రకారం.. ఆసక్తిగల ప్రైవేటు సంస్థలేవైనా 'నెడ్‌క్యాప్'ను సంప్రదిస్తే పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ఇదే విధానంలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ 3,500 మెగావాట్ల సోలార్ పవర్, 1,500 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు పొందింది. ఇలాగే నెడ్‌క్యాప్ సంస్థకు దరఖాస్తు చేసుకుని మరికొన్ని సంస్థలు కూడా ఇలాంటి ప్రాజెక్టులను మంజూరు చేయించుకున్నాయి. అలాగే, ఏపీ పంప్డ్ స్టోరేజీ పవర్ పాలసీ-2022ని ప్రకటించి అనువైన ప్రదేశాల్లో ప్రైవేట్ సంస్థలకు పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ఈ పాలసీలో భాగంగానే ఇండోసోల్ సోలార్ సంస్థకు వైఎస్సార్ జిల్లాలో పైడిపాలెం వద్ద 2,200 మెగావాట్ల సామర్థ్యం గల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు మంజూరైంది. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు కూడా వైఎస్సార్ జిల్లా సోమశిల వద్ద 2,100 మెగావాట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని యర్రవరం వద్ద 1,200 మెగావాట్ల పీఎస్పీలు మంజూరయ్యాయి.

రాష్ట్రపతి అవార్డు అందుకున్న సంస్థకు ఇస్తే ఈర్ష్య ఎందుకు?

మూడు డిస్కంల పరిధిలో 18.58 లక్షల వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు షిర్డీసాయి సంస్థ టెండర్ల ద్వారా కైవసం చేసుకుంటే ఏదో అన్యాయం జరిగినట్లు 'ఈనాడు' గుండెలు బాదుకుంటోంది. రూ.6,888 కోట్ల కాంట్రాక్టు షిర్డీసాయికే కట్టబెట్టడం వెనుక పెద్దకథ నడిచిందని ఆరోపించింది. షిర్డీసాయి చిన్న సంస్థ అన్నట్లు 'ఈనాడు' పేర్కొంది. అయితే షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ అనేది చిన్న సంస్థ ఏమీకాదు. ఈ సంస్థ 25 ఏళ్లుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తయారుచేస్తూ అత్యధిక అనుభవం, సామర్థ్యం గలదిగా ప్రసిద్ధి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలో ఈ సంస్థ 2022 సంవత్సరానికి ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డు కూడా పొందింది.

– జె. పద్మాజనార్దనరెడ్డి, సీఎండీ, ఏపీసీపీడీసీఎల్.

క్లుప్తంగా...

అధునాతన పద్ధతిలో యువకుడికి బైపాస్ సర్జరీ

- కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స

కర్నూలు(హాస్పిటల్): చిన్న వయసులోనే గుండె జబ్బు వచ్చిన ఓ యువకుడికి పెద్దగా కోత లేకుండా అధునాతన మిడ్‌క్యాబ్ పద్ధతిలో కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యులు బైపాస్ సర్జరీ నిర్వహించారు. ఈ వివరాలను శనివారం కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. 'వెల్దుర్తికి చెందిన ఆటోడ్రైవర్ (26)కు దాదాపు 12 ఏళ్ల నుంచి ధూమపానం, మద్యపానం అలవాటుంది. అతనికి ఆరు నెలల నుంచి ఛాతీలో నొప్పిగా ఉండటంతో పరీక్షలు చేయించుకోగా, గుండె జబ్బుగా వైద్యులు నిర్ధారించారు. యాంజియోగ్రామ్‌లో ఎల్ఈడీ మెయిన్ రక్తనాళం బ్లాక్ అయినట్లు గుర్తించారు. కానీ అది స్టంట్ వేయలేని చోట బ్లాక్ అయ్యింది. బైపాస్ సర్జరీ తప్పనిసరని నిర్ణయించారు. అంత చిన్న వయసులో బైపాస్ సర్జరీ కోసం పెద్దగా కోత కోయడం ఎందుకని భావించి గత మంగళవారం మిడ్‌క్యాబ్ పద్ధతిలో ఆపరేషన్ నిర్వహించాం. లైమా రక్తనాళం తీసి ఎల్ఏడీకి బైపాస్ చేశాం. దీంతో అతను త్వరగా కోలుకున్నాడు. ఇలాంటి ఆపరేషన్లు కార్పొరేట్ ఆస్పత్రుల్లోనే నిర్వహిస్తారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ ఆపరేషన్‌ను ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా నిర్వహించాం' అని డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

తొమ్మిది మంది అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్

- రూ.2 కోట్ల విలువైన 33 ఎర్రచందన దుంగలు, వాహనాలు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, వాహనాలు

తిరుపతి క్రైం: అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల ముఠాకు చెందిన తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఎస్పీ వివరాలు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్‌కు అందిన సమాచారం మేరకు భాకరాపేట తులసీరామ్ బృందంతో కలిసి ఎర్రావారిపాళెం మండలం, యల్లమంద-ఉస్తికాయలపెంట రోడ్‌లోని యల్లమంద క్రాస్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వాహనాన్ని గుర్తించి తనిఖీ చేశారు. రూ.2 కోట్ల విలువచేసే 33 ఎర్రచందనం దుంగలను పోలీసులు గుర్తించారు. 3 ఇన్నోవా కార్లు, హోండా కారు, బొలెరో వాహనంతో పాటు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తమిళనాడుకు చెందిన మధురాజా, గోవిందరాజస్వామి, జై గణేష్, అన్నమలై, కర్ణాటకకు చెందిన రమేష్, కేరళకు చెందిన షరీఫ్ ఉద్దీన్, సబిక్, శ్రీ రాజ్, బాబును అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారు రెండు వేర్వేరు ముఠాలకు చెందినవారని తెలిసింది. కేసు నమోదు చేసి ముద్దాయిలపై పీడీ యాక్ట్ నమోదు చేశారు. వీరందరి పైనా గతంలో కేసులున్నాయని ప్రాథమిక విచారణలో తేలింది.

ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసులో మరో ఐదుగురి అరెస్ట్

- హేమంత్ తల్లిదండ్రులు, రాజేష్ తల్లిదండ్రులు, అక్క అరెస్ట్
- బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బు వీరి అకౌంట్లకు బదిలీ

పీఎం పాలెం(విశాఖ జిల్లా): ఎంపీ భార్య, కుమారుడి కిడ్నాప్ కేసులో పీఎంపాలెం పోలీసులు మరో ఐదుగురిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి స్థానిక సీఐ వై.రామకృష్ణ తెలిపిన వివరాలు... కోలా వెంకట హేమంత్‌కుమార్, ఉలవల రాజేష్, బమ్మిడి రాజేష్ మరో ఐదుగురు ముఠాగా ఏర్పడి ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భార్య జ్యోతి, కుమారుడు శరత్, ఆడిటర్ జి.వెంకటేశ్వరరావులను ఈ నెల 15న కిడ్నాప్ చేశారు. బాధితులను భయభ్రాంతులకు గురిచేసి సుమారు రూ.1.75 కోట్లు వసూలు చేయడంతో పాటు బంగారు నగలు లాక్కొన్నారు. ఈ ఘటనపై అనుమానంతో ఎంపీ నగర పోలీస్ కమిషనర్‌కి ఫోన్‌లో తెలియజేయగా.. పోలీసులు బృందాలుగా ఏర్పడి సినీ ఫక్కీలో కిడ్నాపర్ల ఆటకట్టించారు. కిడ్నాప్‌నకు గురైన ఎంపీ భార్య, కుమారుడు సురక్షితంగా బయటపడ్డారు. ప్రధాన నిందితుడైన కోలా వెంకటహేమంత్ కుమార్, అతడికి సహకరించిన ఉలవల రాజేష్, న్యాయవాది బమ్మిడి రాజేష్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే తాళ్లవలసలో నివసిస్తున్న హేమంత్ తల్లిదండ్రులు కోలా అమ్మాజీ, వెంకటరమణలను, చినగంట్యాడలో నివసిస్తున్న రెండో నిందితుడైన ఉలవల రాజేష్ తల్లిదండ్రులు ఉలవల సత్యవతి, వీరభద్రరావులను, అనకాపల్లిలో నివసిస్తున్న రాజేష్ అక్క స్వాతిని శనివారం అరెస్ట్ చేశారు. బాధితుల నుంచి బలవంతంగా వసూలు చేసిన డబ్బులను ఈ ఐదుగురి బ్యాంకు అకౌంట్లకు బదిలీ అయినట్టు దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. ఆ సొమ్ముతో నిందితులు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసినట్టు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.



ఇలా చేయండి.. నిద్ర పడుతుంది

సర్వేలో భాగంగా నిద్ర లేమి సమస్య నివారణకు పలు సలహాలు, సూచనలు కూడా ఫౌండేషన్ తెలియజేసింది. అవి..

- నిద్రకు ఉపక్రమించే 4 గంటల ముందు నుంచి కాఫీ, టీలు తాగకూడదు. ధూమపానం, మద్యపానం చేయకూడదు. వేడి పాలను తాగాలి
- ఆందోళన, ఒత్తిడి, నిరాశ నిద్రకు పెద్ద అవరోధం. వాటిని అధిగమించడానికి చర్యలు తీసుకోవాలి
- పగటిపూట నిద్ర మానుకోవాలి
- టీవీ, సెల్ ఫోన్ చూడకూడదు
- పడక గదిలో స్లీప్ ఫ్రెండ్లీ వాతావరణం ఉండేలా చూసుకోవాలి

కంటి నిండా నిద్ర కరువు

40 ఏళ్లు పైబడిన వారిని వేధిస్తున్న నిద్ర లేమి

- ఏజ్ వెల్ ఫౌండేషన్ అధ్యయనంలో వెల్లడి
- 5 వేల మందిపై సర్వే
- కనీసం 6 గంటలు నిద్ర పోలేకపోతున్నట్టు 70 శాతం మంది వెల్లడి
- నిద్ర లేమితో బాధపడుతున్న వారిలో పురుషులే అధికం

సాక్షి, అమరావతి: మారిన జీవన విధానాలు, చుట్టుముడుతున్న ఆర్థిక, కుటుంబ సమస్యల నడుమ మధ్య వయస్కులు, వృద్ధుల్లో కంటి నిండా నిద్ర కరవు అవుతోంది. ముఖ్యంగా మధ్య వయస్కులు పగలంతా కష్టం చేసి రాత్రి అయ్యాక కంటి నిండా నిద్రపోవడం ఒక కలగా మారుతోంది. ఏజ్‌వెల్ ఫౌండేషన్ అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. 40 నుంచి 64 ఏళ్లు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులు ఇలా రెండు వర్గాలుగా మే నెలలో దేశవ్యాప్తంగా 5 వేల మంది నుంచి ఫౌండేషన్ వివరాలు సేకరించింది. వీరిలో 40 నుంచి 64 ఏళ్ల వారు 2245 (పురుషులు 1102, మహిళలు 143)మంది, 65 ఏళ్లు పైబడిన వారు 2,755 (పురుషులు 1,336, మహిళలు 1,419) మంది ఉన్నారు.

ఆరు గంటలు కూడా నిద్రపోలేకున్నాం

70 శాతం మంది రోజులో కనీసం ఆరు గంటలు కూడా కంటి నిండా నిద్ర పోలేకపోతున్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది. 24 శాతం మంది మాత్రం 7 నుంచి 8 గంటలు, 6 శాతం మంది 8 గంటలకు పైగా నిద్రపోతున్నట్లు తెలిపారు. మధ్య వయస్కుల్లో 60 శాతం ఆరు గంటలలోపు, 31 శాతం 7 నుంచి 8 గంటలు, 9 శాతం మంది 8 గంటలకుపైగా నిద్రపోతున్నామన్నారు. అదే వృద్ధుల్లో 78 శాతం మంది ఆరు గంటల్లోపు, 19 శాతం మంది 7 నుంచి 8 గంటలు, 3 శాతం మంది 8 గంటలకుపైగా నిద్ర పోతున్నట్టు వెల్లడైంది.

ఆర్థిక ఇబ్బందులు ప్రధాన కారణం

నిద్ర లేమికి ప్రధాన కారణం ఆర్థిక పరమైన అంశాలేనని సర్వేలో వెల్లడైంది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల మధ్య సయోధ్య లేకపోవడం, ఇతర కలహాలు కారణమని పేర్కొంది. యాంత్రిక జీవనం, మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు, మద్యం సేవించడం, ఇతర సమస్యలతో సరైన నిద్ర ఉండటంలేదని కూడా ఫౌండేషన్ తెలిపింది. వయోభారం రీత్యా చుట్టుముట్టిన ఆరోగ్య సమస్యలు, ఒంటరి జీవనం నిద్రలేమికి కారణంగా వృద్ధులు పేర్కొన్నారు.



పురుషులే అధికం

నిద్రలేమితో సతమతం అవుతున్న వారిలో పురుషులే అధికం. పురుషుల్లో 81 శాతం మంది కనీసం ఆరు గంటలు కూడా నిద్రపోలేకపోతున్నామని వెల్లడించారు. అదే మహిళల విషయానికి వస్తే 60 శాతం మంది ఆరు గంటలలోపు నిద్రపోతున్నామని చెప్పారు. మరో 15 శాతం మంది పురుషులు, 32 శాతం మంది మహిళలు 7 నుంచి 8 గంటలు, 4 శాతం పురుషులు, 8 శాతం మహిళలు 8 గంటలకు పైగా నిద్రపోతున్నట్టు తెలిపారు. సర్వేలో పాల్గొన్న మొత్తం వ్యక్తుల్లో 55.08 శాతం మంది ప్రస్తుతం నిద్ర విధానంతో అసంతృప్తిగా ఉన్నామని తెలిపారు.

చిక్కిన చిరుత

- నడక మార్గంలో యథావిధిగా భక్తులకు అనుమతి
- టీటీడీ ఈవో ధర్మారెడ్డి

తిరుమల: అలిపిరి–తిరుమల మార్గంలో బాలుడిపై దాడికి పాల్పడిన చిరుత అటవీ శాఖ ఏర్పాటు చేసిన బోనులో చిక్కింది. శేషాచలం అటవీ ప్రాంతంలోని 7వ మైలు వద్ద రెండు ప్రదేశాల్లో రెండు బోన్లు పెట్టగా.. ఒక దానిలో శుక్రవారం రాత్రి 10.45 గంటలకు చిరుత చిక్కిందని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఆ చిరుతను టీటీడీ ఈవో అటవీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గురువారం రాత్రి అలిపిరి నడక మార్గంలో బాలుడిపై చిరుత దాడి చేసిందని తెలియగానే దానిని పట్టుకోవాలని నిర్ణయించామన్నారు. చిరుత వయసు ఏడాదిన్నర ఉంటుందని, అది పిల్లిని తరుముకుంటూ వచ్చి అవగాహన లేక పిల్లాడిని తీసుకెళ్లినట్టుగా గుర్తించామని అన్నారు.

చిరుతలు మనుషులపై దాడి చేయవు

చిన్న చిరుత కావడం వల్ల వేటపై అవగాహన లేక ఈ ఘటన చోటుచేసుకున్నట్టు అటవీ అధికారులు తెలిపారు. చిరుతలు మనుషులపై దాడి చేయవన్నారు. చిరుతను బంధించేందుకు రెండు ప్రాంతాల్లో బోన్లను ఏర్పాటు చేసి 150 ప్రాంతాల్లో సీసీ కెమెరాలను అమర్చామని తెలిపారు. శుక్రవారం రాత్రి 10.45 గంటలకు బోనులో చిరుత పడినట్టు సమాచారం వచ్చిందన్నారు. పట్టుబడిన చిరుతను 50 కిలోమీటర్ల అవతల అటవీ ప్రాంతంలో వదిలేందుకు చర్యలు తీసుకుంటున్నామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. తల్లి చిరుత కూడా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించామని, దానిని కూడా పట్టుకుంటామని చెప్పారు. శుక్రవారమే తల్లి చిరుత పట్టుబడేదని.. అయితే తగినంత ఆహారం దొరకడంతో అది రాలేదని గుర్తించామన్నారు. త్వరలోనే దాన్ని పట్టుకుని దూరంగా విడిచి పెట్టి భక్తుల్లో ఉన్న భయాందోళనలు తొలగిస్తామన్నారు.

నడక మార్గంలో వచ్చే భక్తులను ఆపబోం

చిరుత దాడి నేపథ్యంలో అలిపిరి–తిరుమల నడక మార్గాన్ని మూసివేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదన్నారు. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గాలి గోపురం నుంచి నరసింహస్వామి ఆలయం వరకు 200 మంది భక్తులకు ఒక సెక్యూరిటీ గార్డు చొప్పున కేటాయింపు ఒక గుంపుగా పంపుతున్నామని తెలిపారు. నడక మార్గంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కొందరు కోరుతున్నారన్నారు. జంతువులు తిరిగే అటవీ ప్రాంతంలో వాటి స్వేచ్ఛకు ఇబ్బంది కలిగించకూడదని, అటవీ శాఖ నిబంధనల మేరకే వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఆయన వెంట టీటీడీ డీఎఫ్‌వో శ్రీనివాస్ ఉన్నారు.

నికర ఇన్వాయిస్ ధరను బట్టే లైఫ్ ట్యాక్స్

- వాహన ఎక్స్‌షోరూం ధర ఆధారంగా నిర్ణయించడానికి వీల్లేదు
- వాహనదారుల నుంచి అధికంగా వసూలు చేసిన మొత్తాన్ని వాపసు ఇవ్వండి
- రవాణా శాఖ అధికారులకు హైకోర్టు ఆదేశం



సాక్షి, అమరావతి: మోటారు కార్ల కొనుగోలు సమయంలో విధించే జీవితకాల పన్ను (లైఫ్ ట్యాక్స్).. వాహన నికర ఇన్వాయిస్ ధర (పన్నులు కలపక ముందు నిర్ణయించిన ధర) ఆధారంగానే ఉండాలని హైకోర్టు తెలిపింది. అంతేకానీ.. వాహన ఎక్స్ షోరూమ్ ధర (పన్నులన్నీ కలిపి నిర్ణయించిన ధర) ఆధారంగా కాదని స్పష్టం చేసింది. ఏపీ మోటారు వాహనాల ట్యాక్సేషన్ చట్టంలోని 6వ షెడ్యూల్ ప్రకారం లైఫ్ ట్యాక్స్‌ను వాహన ధర ఆధారంగానే వసూలు చేయాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఇద్దరు వాహనదారుల నుంచి అధికంగా వసూలు చేసిన లైఫ్ ట్యాక్స్ మొత్తాన్ని నాలుగు వారాల్లో వారికి వాపసు ఇవ్వాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వడ్డిబోయన సుజాత ఇటీవల కీలక తీర్పు వెలువరించారు. తాను కొనుగోలు చేసిన హ్యుందాయ్ వెన్యూ కారుకు వాహన ధర మీద కాకుండా నికర ఇన్వాయిస్ ధర మీద 14 శాతం పన్నును చట్టవిరుద్ధంగా వసూలు చేశారని విజయవాడకు చెందిన తలశిల సౌజన్య 2019లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన నుంచి అదనంగా వసూలు చేసిన రూ.52,168 తిరిగి వాపసు ఇచ్చేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు. అలాగే ఇదే రీతిలో తన నుంచి అదనంగా వసూలు చేసిన రూ.1.16 లక్షలను వాపసు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ విజయవాడకు చెందిన వల్లూరు పవన్ చంద్ 2021లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు వ్యాజ్యాలపై న్యాయమూర్తి జస్టిస్ సుజాత ఇటీవల తుది విచారణ జరిపారు.

వాహన ధరపైనే లైఫ్ ట్యాక్స్..

రవాణా శాఖ తరపు న్యాయవాది కోనపల్లి నర్సిరెడ్డి వాదనలు వినిపిస్తూ.. లైఫ్ ట్యాక్స్‌ను వాహన ధరపైనే నిర్ణయిస్తారన్నారు. వాహన ధర అంటే డీలర్‌కు వాహన కొనుగోలుదారు చెల్లించే మొత్తమని.. ఇందులో జీఎస్టీ, సెస్ వంటివి కలిపి ఉంటాయని తెలిపారు. అందువల్ల పన్నులు కలిపిన మొత్తం మీదనే లైఫ్ ట్యాక్స్ విధించామన్నారు. ఇలా చేయడం ఎంత మాత్రం చట్టవిరుద్ధం కాదన్నారు. అంతేకాకుండా 1994లో రవాణా శాఖ జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం వాహన ధర అంటే అన్ని పన్నులతో కలిపి చెల్లించే మొత్తమన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పిటిషనర్ల తరఫు న్యాయవాది చక్రవర్తి వాదనలతో ఏకీభవించారు. లైఫ్ ట్యాక్స్‌ను వాహన నికర ఇన్వాయిస్ ధర ఆధారంగానే వసూలు చేయాలని తేల్చిచెప్పారు.

ఎక్స్‌షోరూం ధర వాహన ధర కాదు..

పిటిషనర్ల తరఫు న్యాయవాది ఎమ్మార్కే చక్రవర్తి వాదనలు వినిపిస్తూ.. వాహన ధర అంటే వాహనదారు డీలర్‌కు చెల్లించే మొత్తమన్నారు. ఈ ధర ఆధారంగానే డీలర్.. వాహనదారుకు వాహనాన్ని బదలాయిస్తారని తెలిపారు. అంతేతప్ప పన్నులన్నింటితో కలిపి చెల్లించే ఎక్స్ షోరూం ధర ఎంతమాత్రం వాహన ధర కాదన్నారు. హ్యుందాయ్ వెన్యూ ఇన్వాయిస్ ధర రూ.8,60,853 అని తెలిపారు. నిబంధనల ప్రకారం.. రూ.10 లక్షలకన్నా తక్కువ విలువ చేసే వాహనానికి 12 శాతం మాత్రమే లైఫ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీని ప్రకారం రూ.8.60 లక్షలకు 12 శాతం లెక్కన రూ.1,03,302 లైఫ్ ట్యాక్స్ చెల్లిస్తే సరిపోతుందని నివేదించారు. అయితే రిజిస్ట్రేషన్ సమయంలో ఎక్స్‌షోరూం ధరను రూ.11,10,500గా పేర్కొంటూ.. వాహన ధర రూ.10 లక్షలకు మించింది కాబట్టి 14 శాతం పన్ను చెల్లించాలని పిటిషనర్‌తో బలవంతంగా రూ.1,55,470ను లైఫ్ ట్యాక్‌గా కట్టించుకున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. తద్వారా రూ.52168 అదనంగా వసూలు చేశారన్నారు. అలాగే రెండో పిటిషనర్ వల్లూరు పవన్ చంద్‌కు చెందిన బీఎండబ్ల్యూ కారు విషయంలో కూడా ఇలాగే జరిగిందన్నారు. ఇన్వాయిస్ ధరపై కాకుండా ఎక్స్‌షోరూమ్ ధరపై 14 శాతం పన్ను వసూలు చేశారని తెలిపారు. ఇలా పవన్ చంద్ నుంచి రూ.1.16 లక్షలు అదనంగా పన్ను కట్టించుకున్నారని వివరించారు.

వైద్యురాలి ఊపిరితిత్తుల మార్పిడికి సీఎం చేయూత

పేకేరు పీహెచ్‌సీ వైద్యాధికారికి చికిత్స కోసం రూ.30 లక్షల మంజూరు



డాక్టర్ యేసు దేవీకుమారి

సాక్షి, అమలాపురం: అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యాధికారి పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఔదార్యం చూపింది. దెబ్బతిన్న ఊపిరితిత్తులు, అవయవ మార్పిడి కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి రూ.30 లక్షలు మంజూరు చేసింది. ఈ విషయాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోని కె.గంగవరం మండలం పేకేరు పీహెచ్‌సీ వైద్యాధికారిగా కాలే యేసు దేవీకుమారి పదేళ్లుగా పని చేస్తున్నారు. ఆమె రెండో దశలో కోవిడ్ బారినపడి కోలుకున్న తర్వాత అరుదైనవ్యాధి సోకడంతో ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి. దీనికి కొంతకాలం నుంచి ఆమె చికిత్స పొందుతున్నారు. కానీ ఊపిరితిత్తులు 85శాతం దెబ్బతినడంతో నెల రోజుల క్రితం హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చేరారు. శస్త్ర చికిత్సలు చేసినా ఫలితం లేకపోవడంతో ఊపిరితిత్తులు మార్పిడి చేయాలని వైద్యులు చెప్పారు. అదే సమయంలో సీఎం వైఎస్ జగన్ ఈ నెల 7వ తేదీన జిల్లాలోని రాజోలు నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా చొరవతో డాక్టర్ యేసు దేవీకుమారి భర్త, కొత్తపేట మండలం అవిడి పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రవికుమార్... సీఎం జగన్‌ను కలిసి తన భార్యకు వైద్యం కోసం సహాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ కుటుంబానికి తప్పకుండా న్యాయం చేస్తానని సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ప్రాతిపదికన అవయవ మార్పిడి జరిగిన తర్వాత నేరుగా యశోద ఆస్పత్రికి చెల్లించే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.30 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది



తన భార్య వైద్యానికి సాయం చేయాలని సీఎం వైఎస్ జగన్‌ను అభ్యర్థిస్తున్న రవికుమార్ (ఫైల్)

సీఎం సాయం మరువలేం

చాలా సంతోషంగా ఉంది. నా భార్య ప్రాణాలు నిలిపేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సాయం మరువలేం. నా భార్య అనారోగ్య సమస్యను కలెక్టర్ హిమాన్షు శుక్లా దృష్టికి తీసుకువెళ్లాను. డీఎంహెచ్‌వో ద్వారా కలెక్టర్ పూర్తి వివరాలు తెలుసుకున్నారు. సీఎం జగన్ వద్దకు కలెక్టర్ తీసుకువెళ్లి నాతోపాటు ఆయన కూడా సమస్యను వివరించారు. తర్వా త మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ స్వయంగా సీఎం వద్దకు ఫైల్ తీసుకువెళ్లారు. వీరందరి కృషితో నా భార్య ఊపిరితిత్తుల మార్పిడికి ఈ సాయం అందింది.

– డాక్టర్ రవికుమార్, వైద్యాధికారి, అవిడి పీహెచ్‌సీ, కొత్తపేట మండలం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

'మోటార్ల' చోరీ ముఠా అరెస్ట్

రూ.21.60 లక్షల విలువైన మోటార్లు, మూడు కార్లు స్వాధీనం

చల్లపల్లి: వ్యవసాయ పొలాల్లో ఉండే విద్యుత్ మోటార్లను చోరీ చేసి అమ్ముకుంటున్న నలుగురు సభ్యులు గల అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం కృష్ణాజిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ వివరాలు వెల్లడించారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరుకు చెందిన పండలనేని వెంకట శివ గణేష్, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కొండముది గ్రామానికి చెందిన జావాది దేవరాజు, కోసూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన బొంతు అబ్రహం ఎంఎల్‌టీ కోర్సు చేసి విజయవాడలో కొంతకాలంగా ల్యాబ్ టెక్నీషియన్లుగా పని చేస్తున్నారు. వీరు వ్యసనాలకు బానిసలై గుడ్లవల్లేరు మండలం కొత్తవరం గ్రామానికి చెందిన టేకుపూడి ప్రదీప్ అలియాస్ చిట్టూతో కలిసి పొలాల్లో విద్యుత్ మోటార్లను చోరీ చేసి అమ్ముకుంటున్నారు. విజయవాడలో కారు అద్దెకు తీసుకుని నలుగురు కలిసి వివిధ జిల్లాల్లోని పొలాల్లో మోటార్లు చోరీ చేశారు. వీరిపై ఆయా ప్రాంతాల్లో పలు కేసులు నమోదయ్యాయి.

రైతులు అందించిన సమాచారంతో..

చల్లపల్లి పరిధిలోని జాతీయ రహదారి పరిసరాల్లో తెల్లకారులో సంచరిస్తున్న వారు ఈ చోరీలకు పాల్పడుతున్నట్లుగా బాధిత రైతులు సమాచారం అందించారు. డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో చల్లపల్లి మండలం నడకుదురు గ్రామం వద్ద కృష్ణానది కరకట్ట డొంక రోడ్డులో పాడుబడిన ఇంటి వద్ద నలుగురిని గుర్తించి అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి మొత్తం మూడు జిల్లాల్లోని 12 గ్రామాల్లో నమోదై ఉన్న 45 కేసులకు సంబంధించి రూ.21 లక్షల 60వేల విలువ కలిగిన 72 వ్యవసాయ మోటార్లు, చోరీలకు వినియోగించిన మూడు అద్దె కార్లు స్వాధీనం చేసుకున్నారు.

కీచక మారుతండ్రికి రెండు జీవితఖైదులు

- బాలికపై అత్యాచారం, హత్య కేసులో విధించిన నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు
- మృతురాలి కుటుంబానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరఫున రూ. 5 లక్షల పరిహారానికి సూచన

ఖలీల్‌వాడి: కన్నబిడ్డ కానప్పటికీ కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హతమార్చిన ఓ మారుతండ్రికి కోర్టు తగిన శిక్ష విధించింది. ఐదేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో దోషిగా తేలుస్తూ రెండు జీవితఖైదులు విధించింది. ఈ మేరకు నిజామాబాద్ ప్రత్యేక పోక్సో కోర్టు ఇన్‌చార్జి సెషన్స్ జడ్జి సునీత కుంచాల శనివారం సంచలన తీర్పు చెప్పారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామానికి చెందిన దేవకత్తె గోవింద్‌రావు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల కిందట హైదరాబాద్ వచ్చాడు. అక్కడ భర్తను విడిచిపెట్టి ఐదేళ్లు, రెండేళ్ల వయసుగల ఇద్దరు కూతుళ్లతో ఉంటున్న ఓ మహిళ పరిచయం కావడంతో ఆమెతో సన్నిహితంగా ఉండేవాడు. ఆ తర్వాత వారు వివాహం చేసుకొని నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బీ) గ్రామంలో ఓ వ్యవసాయదారుని వద్ద జీతానికి పనిచేస్తున్నారు. అయితే గతేడాది పెద్ద బాలిక కాలికి గాయం కావడంతో గోవింద్‌రావు 2022 అక్టోబర్ 20న అదే గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడు వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాడు. అనంతరం బాలికను నేరుగా ఇంటికి తీసుకురాకుండా మెంట్రాజ్‌పల్లి వెళ్లే దారిలోని వ్యవసాయ పొలంలోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. బాలిక ప్రతిఘటించడంతో తీవ్రంగా గాయపరిచాడు. దీంతో స్పృహ కోల్పోయిన బాలికను ఇంటికి తీసుకొచ్చాడు. ఇంటి నుంచి వెళ్లేటప్పుడు నడుచుకుంటూ వెళ్లిన బాలిక అపస్మారకస్థితిలో ఉండటంతో ఏం జరిగిందో చెప్పాలని బాలిక తల్లి నిలదీసింది. దీంతో గోవింద్‌రావు అసలు విషయం చెప్పడంతో బాలికను తల్లి నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, ఆపై అక్కడి నుంచి హైదరాబాద్ నిలోఫర్‌కు తీసుకెళ్లింది. కానీ అప్పటికే బాలిక మృతి చెందింది. తల్లి ఫిర్యాదు మేరకు నేరవిచారణ చేపట్టిన నిజామాబాద్ ఏసీపీ వెంకటేశ్వర్ ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ముద్దాయి నేరం ఒప్పుకోలు స్వాధీన పంచనామా, సీసీటీవీ ఫుటేజీ, బాలిక పోస్టుమార్టం నివేదిక, ఫొరెన్సిక్ నివేదికలతోపాటు ఇతర సాక్ష్యాలను జతచేసి అభియోగ పత్రాన్ని పోక్సో కోర్టులో సమర్పించారు. ఈ కేసులో న్యాయ విచారణలో 24 మంది సాక్షుల వాంగ్మూలాలు కోర్టు నమోదు చేసింది. వివిధ సెక్షన్ల కింద గోవింద్‌రావుపై నేరం రుజువైనట్లు నిర్ధారిస్తూ అత్యాచారం నేరానికిగాను జీవిత ఖైదు, దాడి చేసి బాధితురాలి మృతికి కారణమైనందున హత్య నేరానికిగాను మరో జీవితఖైదును జడ్జి విధించారు. రెండు శిక్షలను ఏకకాలంలో అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. బాలిక కుటుంబానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ తరఫున రూ. 5 లక్షల పరిహారం అందించాలని సెషన్స్ జడ్జి సునీత తీర్పులో సూచించారు.

గిరిజన గ్రామంలో సచివాలయానికి సొంత భవనం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: నల్లమల అటవీ ప్రాంతంలో మండల కేంద్రానికి 65 కిలోమీటర్లదూరంలో కొండల మధ్య ఉన్న గిరిజన గ్రామం పాలుట్లలోనూ గ్రామ సచివాలయం సేవలందిస్తోంది. ఇక్కడ ఎన్నికలు జరపాలంటే సిబ్బంది హెలికాప్టర్‌లో వెళ్లాల్సిందే. అటువంటి గ్రామంలో తొలుత చిన్న ఇంటిలో సచివాలయం ఏర్పాటు చేశారు. తాజాగా ప్రభుత్వం రూ.40 లక్షలతో సొంత భవనం నిర్మించింది. ఈ భవనాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ ఆర్వోఎఫ్ఆర్ చట్టం తీసుకొచ్చి గిరిజనుల అభ్యున్నతికి పాటుపడ్డారని, భూమి పట్టాలు కూడా ఇచ్చారని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి పట్టాలు కలిగిన గిరిజన రైతులకు బ్యాంకు రుణాలు ఇప్పించారని, రైతు భరోసా వర్తింపజేశారని తెలిపారు. అంతకు ముందు గ్రామంలో వైఎస్సార్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. సీసీ రోడ్డును, సోలార్ వీధి దీపాలను ప్రారంభించారు. ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. గిరిజన మహిళల ఉపాధి కోసం 24 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చెక్కులు పంపిణీ చేశారు. గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.

సీనియర్ స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ విజేత చంద్రకళ

సాక్షి, అమరావతి: రాష్ట్ర సీనియర్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో అంతర్జాతీయ క్రీడాకారిణి, ఎక్సైజ్ కానిస్టేబుల్ ఎస్.చంద్రకళ ఓవరాల్ విభాగంలో బంగారు పతకం సాధించించారు. నెల్లూరులో శుక్రవారం రాత్రి జరిగిన పోటీలో స్క్వాడ్ విభాగంలో 220, బెంచ్‌లో 117.5, డెడ్లిఫ్ట్‌లో 200 కిలోలు బరువును చంద్రకళ ఎత్తారు. మూడు విభాగాల్లో కలిపి 537.50 కిలోల బరువు ఎత్తి సీనియర్ స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్ గెలుచుకున్నారు. ఇదే పోటీల్లో చంద్రకళ భర్త సందీప్ శనివారం బెంచ్ ప్రెస్ 105 కిలోల పురుషుల విభాగంలో 135 కిలోల బరువు ఎత్తి రజత పతకం సొంతం చేసుకున్నారు.



విజేతలు చంద్రకళ, సందీప్

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708. Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act)
RNI No:TNTEL/2008/25943